


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 10 జూలై 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 104 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## సిగాచీ ఘటనలో ఆచూకీ లేని 8మంది

వారు మరణించినట్లుగా ప్రకటించిన అధికారులు

కాలి బూడిదై ఉంటారని వెల్లడి..కుటుంబాలకు సమాచారం



# నమ్మి ఓట్లేస్తే సీమకు నీళ్లు తరలిస్తారా




నీటి వాటాలపైమీరేం చేశారో..మేమేం చేశామో తేలుద్దాం

అసెంబ్లీ కాదంటే..మీ ఫామ్ హౌజ్‌లో చర్చకు మేం రెడీ

నిపుణులను కూడా పిలుద్దాం..వారి సమక్షంలో చర్చిద్దాం

మాజీ సిఎం కెసిఆర్‌కు సిఎం రేవంత్ సవాల్

**హైదరాబాద్,జూలై9:**
తెలంగాణ ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే ..వారిని వంచించేలా కేసీఆర్ నీళ్ళు రాయలసీమకు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ జాతిపిత అని చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు కదా.. తెలంగాణలో ఆయనకట్టు- ఎందుకు తగ్గించారని ప్రశ్నించారు. నల్గొండకు కోతలు... రంగారెడ్డి కి నీళ్ళు ఇవ్వలేదన్నారు.. గోదావరి నీళ్ల రాయలసీమ తీసుకుపోతే తప్పులేదని అన్నారని చెప్పారు. పొద్దున్న క్లబ్.. రాత్రి ఐతే పబ్బుల్లో చర్చ చేయాలని చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.. కేసీఆర్.. మీ సుదీర్ఘ అనుభవం తీసుకుంటామని సీఎం పునరుద్ఘాటించారు.




# జగన్‌తో కలసి తెలంగాణకు మరణశాసనం

ములాఖత్‌లతో కృష్ణా జలాల వాటాకు తిలోదకాలు

జగన్‌తో అంటకాగి ప్రయోజనాలు దెబ్బతీసిన కెసిఆర్

బేసిన్లు లేవు..భేషజాలు లేవంటూ కొంపముంచిన గులాబీ బాస్

ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో సిఎం రేవంత్ వ్యాఖ్యలు


పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతోనే సమస్యలన్న ఉత్తమ్

హైదరాబాద్,జూలై9: గత పదేళ్లలో కెసిఆర్ అనుసరించిన విధానాల వల్ల తెలంగాణకు నీటి వాటాల్లో తీరని నష్టం జరిగిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ నిర్ణయాలు కృష్ణా పరివాహక ప్రాంతాల రైతులకు మరణ శాసనంగా మారాయి. జగన్‌తో అంటకాగడం వల్ల పరయోజనాలు దెబ్బతీసారని అన్నారు. మాజీ సీఎంలు కేసీఆర్, జగన్ అనుబంధం ఎలాంటిదైనా తెలంగాణకు తీరని నష్టం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు మరణశాసనం రాసే అధికారం కేసీఆర్‌కు ఎవరూ ఇవ్వలేదని చెప్పారు. గత ప్రభుత్వం వాదించి ఉంటే హైదరాబాద్‌కు తాగునీరు సాధించేవాళ్లమని అన్నారు. కృష్ణా జలాల అంశంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌కు సీఎం హాజరై మాట్లాడారు. బేసిన్లు లేవు.. భేషజాలు లేవని కేసీఆర్ గతంలో అన్నారు.



# నమీబియా పర్యటనలో మోడీ

## ఆ దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం



న్యూఢిల్లీ,జూలై9:నమీబియా పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని అందుకున్నారు. 'ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్షియా మిరాబిలిస్' పురస్కారాన్ని నమీబియా అధ్యక్షురాలు నెతుంబో నంది-ద్వైత్వా బుధవారం ప్రధాని మోదీకి అందజేశారు. ఈ అవార్డు అందుకున్న తొలి భారతీయ నేత మోడీ కావడం విశేషం. 2014లో అధికారం చేపట్టినప్పటి నుంచి మోదీకి ఇది 27వ అంతర్జాతీయ పురస్కారం. ఐదు దేశాల పర్యటనలో భాగంగా చివరిదైన నమీబియాలో ప్రధాని మోదీ ప్రస్తుతం పర్యటిస్తున్నారు. ప్రధాని హోదాలో ఆ దేశాన్ని సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి. ఇక్కడ పర్యటిస్తున్న మూడో భారత ప్రధాని కూడా ఆయనే. ఈ క్రమంలోనే నమీబియా అధ్యక్షురాలితో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు. ఆరోగ్య సంరక్షణ, ఇంధనం తదితర రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకునేందుకు ఇరుదేశాలు నాలుగు ఒప్పందాలపై సంతకం చేశాయి. ఈ నెల 2 నుంచి ప్రధాని మోదీ ఐదు దేశాల పర్యటన ప్రారంభించిన

# నగరంలో మరో డ్రగ్స్ ముఠా గుట్టురట్టు



# దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల బంద్

## బంద్‌కు పది ట్రేడ్ యూనియన్ల మద్దతు -దాదాపు 25కోట్ల మంది విధులు బహిష్కరించినట్లు సమాచారం

న్యూఢిల్లీ,జూలై9:
కేంద్ర ప్రభుత్వం కార్మికులు, రైతులకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా ట్రేడ్ యూనియన్ సంస్థలు బుధవారం దేశవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చాయి. దేశ వ్యాప్తంగా ఉన్న 10 సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు బంద్‌లో పాల్గొన్నాయి. ట్రేడ్ యూనియన్లకు రైతు సంఘాలు సైతం మద్దతుగా నిలిచాయి. దేశ వ్యాప్తంగా దాదాపు 25 కోట్ల మంది ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల్ని బహిష్కరించినట్లు సమాచారం. ఇక, కేరళలో బంద్ ప్రభావం బాగా కనిపిస్తోంది. ప్రజా రవాణా



# నమ్మి ఓట్లేస్తే సీమకు నీళ్లు తరలిస్తారా

మీరు ఏ రోజు చెప్తే.. ఆ రోజు సభ పెడతామని.. స్పీకర్ అనుమతితో నిపుణులను పిలిచే వెసులు బాటు చేస్తామన్నారు. రాజకీయాల్లో ఎలా ఉన్నా.. నిపుణుల అభిప్రాయాలు కూడా సభ నుంచి ప్రజలకు తెలియాలన్నారు.. కేసీఆర్.. ఎప్పుడు అంటే అప్పుడు సభ పెడతామని పునరుద్ఘాటించారు. 9 ఏళ్లలో మీరు చేసిన నిర్ణయాలు.. ఏడాదిన్నర లో మేము చేసిన ప్రయత్నాలు సభలో చర్చ పెడదామన్నారు. మంచి వాతావరణంలో చర్చ చేద్దామని.. ఎవరి గౌరవానికి భంగం కలగకుండా చూసే బాధ్యత తనదని సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్...మీరు రండి. నిపుణులను పిలుస్తాం. మా డాక్యుమెంట్ సభలో పెడతాం. మీరు సూచన చేయండి.. అవసరం అనుకుంటే మార్చుకుంటాం. కేసీఆర్.. ప్రతిపక్ష నాయకుడు. ఆయన ఆరోగ్యం బాగుండాలి అని నేను కోరుకుంటున్న. ఆయన కొడుకు మాత్రం నేనున్న అంటారు. మీ కుటుంబ సభ్యుల లొల్లి ఉంటే కుల పెద్దల్లో.. ఇంటి పెద్దల్లో కూర్చొని మాట్లాడుకోండి. ఎర్రవల్లి ఫామ్ హౌస్ కి మా మంత్రులను పంపిస్తా. కేసీఆర్ ఆరోగ్యం సహకరించక పోతే కుర్చీలో కూర్చోండి. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో మాక్ అసెంబ్లీ పెడదాం. మంత్రులు వద్దు అంటే... నేనే వస్తా. క్లబ్బులు.. పబ్బులకు మేము దూరం. చదువుకునే రోజుల నుండి మేము దూరం. గంజాయి బ్యాచు లను అణచివేతకు మెమో వ్యవస్థ ఏర్పాటు చేశాం. ఐతే అసెంబ్లీ.. లేదంటే మండలి... కాదు కూడదు అంటే ఎర్రవెల్లి ఫార్మ్ హౌస్ కి వస్తా. కానీ పబ్బులకు రాను. ఎవరు పెరిగిన వాతావరణం... వాళ్ళను అటు- ఆలోచించేలా చేస్తుంది. మేము ఊర్లో పెరిగినం. హరీష్ రావు.. శ్రీధర్ బాబుకి ఫోన్ చేసి బెదిరిస్తున్నారు. ప్రజా భవన్...ప్రజలది. మేము వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడటం లేదు. పాత పది జిల్లాలలో ప్రజలకు వివరించేలా సమావేశాలు పెట్టండి. కడియం శ్రీహరి.. కేకే.. కోదండరాం లాంటి వాళ్ళు చర్చ చేయండి. ఏపీ సీఎం వరద జలాల తీసుకు పోతాం అంటున్నారు. మా నల్గొండ కు..రంగారెడ్డి కి వరద జలాల మేము తీసుకుపోతే మీకు ఏం నష్టం. వరద జలాల లెక్క తేల్చి వాడుకుందాం. మేము వాడుకున్నాకా వరద ఉందా..బురద ఉందా అని తెలుస్తుంది. కాళేశ్వరం కూలింది కాబట్టి మీకు వరద కనిపిస్తుంది. మీకు ఇన్ఫ్లుయెన్స్ ఉంది కదా అని మోడీ దగ్గరికి పోతా అంటే ఎలా? డైరెక్ట్ సుప్రీం కోర్టు కేసులు తీసుకోదు. మేము మా బాధ చెప్పుకుంటున్నాం. ఏది కాదన్నప్పుడు మా వ్యూహం మాకు ఉంటదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# జగన్‌తో కలసి తెలంగాణకు మరణశాసనం

గోదావరి నుంచి 3వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని చెప్పారు. గోదావరి, కృష్ణా, పెన్నా బేసిన్ వరకు నీళ్లు తరలించు కోవచ్చన్నారు. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారు. జగన్‌కు సూచనలతో పాటు టెండర్లు, జీవోలు ఇచ్చేలా సహకరించారు. ఉమ్మడి కోటా నుంచి హైదరాబాద్‌కు తాగునీరు జలాలను వేరు చేయాల్సి ఉంది. మిగిలిన జలాలను పరివాహక ప్రాంతాలకు పంపకాలు చేసి ఉంటే బాగుండేది. తుంగభద్ర, కృష్ణా, బీమా జలాలు తొలుత గద్వాలకు వస్తాయి. తెలంగాణకు వచ్చిన వెంటనే ఒడిసి పట్టుకోవాల్సి ఉంది. వెంటనే పాలమూరు-రంగారెడ్డి, నల్గొండ ఇతర ప్రాంతాలకు తరలించాలి. తెలంగాణ వదిలితేనే ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు వెళ్తాయి. రాష్ట్రానికి వచ్చినప్పుడు వదిలేసి ఏపీ నుంచి తిరిగి వచ్చాక చివరకు తీసుకునేలా చేశారు. రాయలసీమకు వెళ్లిన జలాలను ఏపీ ఒడిసి పట్టుకుంటోంది. జూరాల నుంచే తెచ్చుకుంటే ఏపీ జలాలను కొల్లగొట్టే అవకాశం ఉండేది కాదు. ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి వాటా వస్తే తక్కువ ధరకు విద్యుత్ దక్కేదని రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో కొన్ని ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయం జరిగేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కానీ, గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. ఈ మేరకు రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల అంశంపై ప్రజాప్రతినిధులకు ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెటేషన్ ఇచ్చారు. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. 1976లో బచావత్ ట్రిబ్యునల్ నీటి కేటాయింపులు చేసింది. మూడు రాష్ట్రాలకు 2130 టీఎంసీలు కేటాయించింది. ఉమ్మడి ఏపీ 811, కర్ణాటక 734, మహారాష్ట్రకు 585 టీ-ఎంసీలు కేటాయించింది. బచావత్ ట్రిబ్యునల్ తర్వాత కేంద్రం ఆమోదం లేకుండా ఉమ్మడి ఏపీలో ప్రాజెక్టులు చేపట్టారు. ఎస్ఎల్‌బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు, డిండి, పాలమూరు-రంగారెడ్డి, కోయిల్‌సాగర్, బీమా ప్రాజెక్టులు చేపట్టారు. ఉమ్మడి ఏపీలో 261 టీ-ఎంసీలతో ప్రాజెక్టులు చేపట్టినా పూర్తి చేయలేదు. ఈ ప్రాజెక్టులు గత పదేళ్లలో పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో న్యాయం జరిగేదన్నారు. ఆల్మట్టి ప్రాజెక్టుపై ఉమ్మడి ఏపీ హయాంలో సుప్రీంకోర్టులో కేసు వచ్చింది. తెలంగాణకు 575 టీఎంసీలు ఇవ్వాలని బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించాం. ఏపీకి 236 టీఎంసీలు ఇవ్వాలని -ట్రిబ్యునల్ ముందు తెలంగాణ వాదించింది. గత ప్రభుత్వం ఏపీకి 512, తెలంగాణకు 299 టీ-ఎంసీలు చాలని చెప్పింది. 2016లో అపెక్స్ కౌన్సిల్‌కు 66:34 శాతంపై లిఖితపూర్వకంగా రాసి ఇచ్చారు. 2025 మార్చిలో తెలంగాణకు 71శాతం కృష్ణా జలాలు ఇవ్వాలని లేఖ రాశాం. తెలంగాణ వచ్చిన తర్వాత కృష్ణా జలాల్లో ఎక్కువ అన్యాయం జరిగింది. మల్యాల సామర్థ్యాన్ని 3850 నుంచి 6300 క్యూసెక్కులకు పెంచారు. 2017లో రాయలసీమకు రోజూ 1.09 టీఎంసీలు తీసుకొనే సామర్థ్యాన్ని ఏపీ పెంచుకుందని ఉత్తమ్ అన్నారు. 2020లో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 44వేల నుంచి 92వేల క్యూసెక్కులకు ఏపీ పెంచుకుంది. జగన్ హయాంలో గోదావరి, కృష్ణా జలాలపై ప్రగతి భవన్‌లో చర్చించారు. శ్రీశైలం నుంచి ఏపీకి అక్రమంగా కృష్ణా జలాల తరలింపునకు పునాదులు పడ్డాయి. రాయలసీమ లిఫ్ట్ పూర్తయితే శ్రీశైలం, సాగర్ అవసరాలపై వినాశన ప్రభావం ఉంటు-ంది. నాగార్జునసాగర్ ఆయకట్టు- పూర్తిగా ఎడారిగా మారే ప్రమాదం ఉంది. 2020లో ఏపీకి మేలు చేసేలా కుట్ర పూరిత చర్యలు చేపట్టారు. అపెక్స్ కౌన్సిల్ భేటీ-ని గత ప్రభుత్వం కుట్రపూరితంగా వాయిదా వేసింది. రాయలసీమ లిఫ్ట్ -టె-ండర్లు పూర్తయ్యాక అపెక్స్ కౌన్సిల్ భేటీ-కి హాజరయ్యారు. అపెక్స్ కౌన్సిల్ భేటీ- వాయిదా వేయక ముందే హాజరైతే బాగుండేది. రాయలసీమ టెండర్లపై కేంద్రం స్టే విధించేలా చర్యలు ఉండేవేమో. రాయలసీమ లిఫ్ట్ -టె-ండర్ల ప్రక్రియ పూర్తికి గత ప్రభుత్వం సహకరించింది. 2019కి ముందే పాలమూరు పూర్తి చేసి ఉంటే రాష్ట్రానికి న్యాయం జరిగేదని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

# రాజస్థాన్ చురులో కుప్పకూలిన జెట్

## ఇద్దరు పైలెట్లు దుర్మరణం

జయపుర,జూలై9: రాజస్థాన్ లోని చురు జిల్లాలో భానుడా గ్రామ సమీపంలో భారతవైమానిక దళానికి చెందిన జాగ్వార్ పైలెట్ జెట్ కూలి, ఇద్దరు పైలెట్లు మరణించారు. ఐదు నెలల్లో జాగ్వార్ యుద్ధ విమానాలు కూలిన మూడో సంఘటన ఇది. విమానం పంటపొలాల్లో కూలిపోవడంతో ధ్వంసమైంది. తీవ్రంగా దెబ్బతిన్న స్థితిలో ఇద్దరు పైలెట్ల మృతదేహాలను కనుగొన్నారు. బుధవారం మధ్యాహ్నం 1:32 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. జాగ్వార్ ప్రమాదాన్ని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ధృవీకరించింది. రాజస్థాన్ లోని చురు సమీపంలో సాధారణ శిక్షణ కార్యక్రమంలో భాగంగా వెళ్తున్న ఐఏఎఫ్ జాగ్వార్ శిక్షణ విమానం ప్రమాదవశాత్తూ కుప్పకూలిందని ఇద్దరు పైలట్లు- మరణించారని, పౌర ఆస్తికి ఎలాంటి నష్టం కలుగలేదని ఐఏఎఫ్ ప్రమాదం వల్ల మరణించిన పైలట్ల కుటుంబాలకు అండగా నిలుస్తామని ప్రకటించింది. రాజస్థాన్ లో ఐఏఎఫ్ పలు వైమానిక స్థావరాలను నిర్వహిస్తోంది. జోధ్ పూర్, బికనీర్ లో ప్రధాన స్థావరాలు ఉన్నాయి. పంటపొలాల్లో జాగ్వార్ పైలెట్ జెట్ పెద్ద శబ్దంతో కుప్పకూలడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. వారే పరుగుపరుగున ప్రమాద స్థలానికి వచ్చి మంటలను ఆర్పేయత్నం చేశారు. ఐదు నెలల్లో కుప్పకూలిన ఐదో జాగ్వార్ జెట్ ఇది. మార్చ్ 7న అంబాలాలో టేకాఫ్ అయిన కొద్ది సేపటికే సాంకేతిక సమస్యతో జాగ్వార్ కూలిపోయింది. పైలెట్లు సురక్షితంగా బయటపడ్డారు. ఏప్రిల్ 2న గుజరాత్ లోని జామ్ నగర్ సమీపంలో జాగ్వార్ ట్విన్- సీటర్ -ట్రైనర్ విమానం కూలిపోయింది. ఆ ప్రమాదంలో ఇద్దరు పైలెట్లలో ఒకరు చనిపోగా,మరొకరు ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ ఏడాది ఇప్పటివరకూ ఐఏఎఫ్ ఐదు ప్రమాదాలను చూసింది. మొదట ఫిబ్రవరి 6న గ్వాలియర్ నుంచి బయలుదేరిన మిరజ్ 2000 విమానం మధ్యప్రదేశ్

శివపురి సమీపంలో కూలిపోయింది. ఇద్దరు పైలెట్లు- సురక్షితంగా బయటపడ్డారు. మార్చ్ 7న అంబాలా జాగ్వార్ ప్రమాదం జరిగిన రోజునే, తూర్పు సెక్టార్ లోని బాగ్డోగ్రా ఎయిర్ బేస్ వద్ద ఏఎన్-32 కార్గో విమానం ప్రమాదానికి గురైంది. తరచు విమాన ప్రమాదాల ఆందోళన కలిగిస్తున్నాయి. 2017-2022 మధ్య 20 యుద్ధవిమానాలు కూలిపోయాయని, ఏడు హెలికాప్టర్లు, ఆరు శిక్షణ విమానాలు ఒక రవాణా విమానం కూలిపోయిందని గత డిసెంబర్ లో పార్లమెంటుకు ప్రభుత్వం సమర్పించిన నివేదికలో పేర్కొంది.

# నగరంలో మరో డ్రగ్స్ ముఠా గుట్టురట్టు

## మల్నాడు రెస్టారెంట్ కేంద్రంగా దందా

హైదరాబాద్,జూలై9: భాగ్యనగరంలో ఈగల్ టీమ్ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో మరొక డ్రగ్స్ రాకెట్ గుట్టు రట్టు చేశారు. కొంపల్లిలోని మల్నాడు రెస్టారెంట్ కేంద్రంగా డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు- గుర్తించారు. మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్య నేతృత్వంలో డ్రగ్ సరఫరా జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రముఖ ఆస్పత్రిలోని కార్డియాలజీ డాక్టర్ ప్రసన్నకు కూడా డ్రగ్స్ సరఫరా చేసినట్లు వెల్లడించారు. భీమవరానికి చెందిన డాక్టర్ ప్రసన్న ఇప్పటివరకు 20 సార్లు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. సూర్య ఫ్రెండ్ హర్ష ద్వారా డాక్టర్ ప్రసన్న డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు- విచారణలో తేలింది. 23 మంది వ్యాపారవేత్తలకు సూర్య డ్రగ్స్ సరఫరా చేశాడు. ప్రముఖ పబ్‌లకు వెళ్లి డ్రగ్స్ పార్టీ ఇచ్చినట్లు- గుర్తించారు. పబ్బుల్లో డ్రగ్స్ పార్టీ కోసం యజమానులు ప్రత్యేక ఏర్పాట్లు- చేస్తున్నారు. ప్రిజం పబ్, ఫామ్ పబ్, బర్డ్ బాక్స్ పబ్, బ్లాక్ 22 పబ్, వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్‌లో డ్రగ్స్ దందా నడుస్తున్నట్లు- కనుక్కున్నారు. వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్, బ్రాడ్ వే యజమానులపైన పోలీసులు కేసు నమోదు చేశారు. క్వాక్ రాజాశేఖర, కోరా పబ్ పృథ్వీ వీరమాచినేని, బ్రాడ్ వే ఓనర్ రోహిత్ మాదిశెట్టిలపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. ఈ ముగ్గురు పబ్బు యజమానులతో కలిసి పార్టీలు నిర్వహించినట్లు- మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్య పేర్కొన్నారు. ములుగులోని రిసార్ట్‌లోకి ఫ్రెండ్స్‌ని పిలిచి పార్టీలు ఇచ్చినట్లు- సూర్య తెలిపారు. కొంపల్లిలో డ్రగ్స్ అమ్ముతున్నట్లుగా సమాచారం రావడంతో అధికారులు మూకుమ్మడిగా దాడి చేశారు. ఢిల్లీ నుంచి వచ్చిన మహిళ చెప్పుల మాటున డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. లేడీస్ హై హీల్స్ చెప్పుల లోపల డ్రగ్స్ పెట్టి మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్యకు నైజీరియన్స్ పార్సిల్ చేశారు. ఢిల్లీకి చెందిన నిక్కి, జెర్రీ నైజీరియన్‌లు కలిసి సూర్యకు డ్రగ్స్ పంపించినట్లు ఈగల్ టీం అధికారులు గుర్తించారు. మల్నాడు రెస్టారెంట్స్ యజమాని సూర్య అతని మిత్రుడు హర్షలను అరెస్టు చేసి ఈగల్ టీం అధికారులు విచారణ జరుపుతున్నారు.

# సిగాచీ ఘటనలో ఆచూకీ లేని 8మంది

హైదరాబాద్,జూలై9: సిగాచీ పరిశ్రమ ప్రమాదం విషయంలో ఆచూకీ లేని 8మంది కార్మికులు కూడా మృతి చెందినట్లు అని అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ ఘటనలో 8 మంది ఆచూకీ లభించడం కష్టమేనని నిర్ణయానికి వచ్చారు. రాహుల్, శివాజీ, వెంకటేష్, విజయ్, అఖిలేష్, జస్టిన్, రవి, ఇర్ఫాన్‌లు పూర్తిగా కాలి బూడిదైపోయి ఉంటారని భావిస్తున్నారు. ఆచూకీ లభించని ఆ 8 మంది చనిపోయినట్లుగా అధికారులు ప్రకటించారు. అంత్యక్రియలకు సంబంధించిన కార్యక్రమాలు చేసుకోవాలని వారి కుటుంబ సభ్యులకు సూచించారు. ఆచూకీ తెలిస్తే సమాచారమిస్తామని బాధిత కుటుంబాలకు తెలిపారు. డీఎన్ఏ గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో ఇదివరకు 44 మృతదేహాలు గుర్తించిన విషయం తెలిసిందే.ప్రమాదం జరిగిన రోజు గల్లంతైన 8 మంది కార్మికులు ఇంకా కనిపించకపోవడంతో, ఇక వారి ఆచూకీ లభించడం అసాధ్యమే అని అధికారులు తేల్చేశారు. ఇప్పటివరకు 100కి పైగా శాంపిల్స్‌ను సేకరించి డిఎన్ఏ పరీక్షలు నిర్వహించినా ఒకటికీ కూడా తగిన పోలిక లభించలేదు. ఈ నేపథ్యంలో, బాధిత కార్మికుల కుటుంబ సభ్యులను పరిశ్రమ వద్ద నుంచి ఇళ్లకు వెళ్లిపోవాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మూడునెలల తర్వాత తిరిగి రావాలని సూచించారు. అప్పటివరకు రాష్ట్ర, కేంద్ర హోంశాఖలతో సంప్రదింపులు కొనసాగిస్తామని తెలిపారు. ఇలాంటి సంఘటనలు తిరిగి జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఘటనలో బాధిత కుటు-ంబాలకు న్యాయం జరగాలని తమవారిని కోల్పోయిన ప్రజలు, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



# దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల బంద్

వ్యవస్థ పూర్తిగా ఆగిపోయింది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు, షాపులు మూతపడ్డాయి. కోయికోడ్, మలప్పరం, కన్నూర్, కాసరగడ్‌లలో బంద్ పూర్తి స్థాయిలో జరుగుతోంది. రోడ్లు మొత్తం నిర్మానుషంగా మారాయి. ఒడిశా రాష్ట్రంలో సీఐటీ-యూ శ్రేణులు రోడ్లపై నిరసనలు వ్యక్తం చేశాయి. ప్రభుత్వ ఉద్యోగుల కనీస పెన్షన్ 9 వేల రూపాయలు చేయాలని డిమాండ్ చేశాయి. పశ్చిమ బెంగాల్లో ట్రేడ్ యూనియన్ల నిరసలు ఉద్రిక్తతలకు దారి తీస్తున్నాయి. నిరసనకారులు ఓ చోట రోడ్డుపై దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. మిద్నాపూర్ బస్ట్ స్టేషన్‌ను సైతం ముట్టడించారు. బీహార్‌లో అయితే ఏకంగా రైల్వే ట్రాకులపైకి వచ్చి మరీ ఆందోళనకారులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఆర్జేడీ శ్రేణులు దర్భంగాలో నమో భారత్ రైలును ఆపేశాయి. ఇక, ముంబైలో భారత్ బంద్‌ను దృష్టిలో పెట్టుకుని పలు ప్రైవేట్ రంగ సంస్థలు ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇచ్చాయి. తమిళనాడు, కర్ణాటక, ఏపీ, తెలంగాణలలో ట్రేడ్ యూనియన్ల బంద్ ప్రభావం అంతగా కనిపించటం లేదు.

# నమీబియా పర్యటనలో మోడీ

విషయం తెలిసిందే. ఇప్పటికే ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్ దేశాల్లో పర్యటించారు. ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఆయా దేశాల నేతలతో చర్చలు జరిపారు. బ్రెజిల్‌లోని రియో వేదికగా నిర్వహించిన బ్రిక్స్ సదస్సులో పాల్గొన్నారు. ప్రస్తుత పర్యటనలో అర్జెంటీనా మినహా మిగతా నాలుగు దేశాల అత్యున్నత పురస్కారాలను అందుకోవడం విశేషం.

# గుజరాత్‌లో ఘోరప్రమాదం

## వంతెన కూలి నదిలో పడ్డ వాహనాలు

## 9మంది మృతి..పలువురికి గాయాలు

అహ్మదాబాద్,జూలై9: గుజరాత్‌లో వడోదర జిల్లాలోని మహిసాగర్ నదిపై ఉన్న 45 ఏళ్ల నాటి వంతెన కుప్పకూలడంతో తీవ్ర విషాదం నెలకొంది. ఈ వంతెన కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య తమ్మిదికి చేరినట్లు- అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం వంతెన మధ్యలో ఒక భాగం కూలిపోయింది. వాహనాలు ప్రయాణిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. దీంతో పలు వాహనాలు నదిలో పడిపోయాయి. ఈ సంఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారని పద్రా పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గురైన వాహనాల్లో రెండు ట్రక్కులు, రెండు వ్యాన్లు ఉన్నాయని తెలిపారు. సహాయక బృందాలు ఇప్పటివరకు 10 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చాయని. నదిలో చిక్కుకున్న ఇతర వ్యక్తుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. స్థానిక ఈతగాళ్ళు, పడవలు, మున్సిపల్ కార్పొరేషన్ బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. కఉఎ బృందాలు, ఇతర పరిపాలన, పోలీసు బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఇప్పటివరకు 9 మృతదేహాలను వెలికితీశాము. ఆరుగురు గాయపడ్డారు. వారికి వైద్య చికిత్స అందిస్తున్నారని వడోదర కలెక్టర్ అనిల్ ధమేలియా తెలిపారు.

# యెమెన్ జాతీయుడి హత్య కేసు

## భారతీయ నర్సు నిమిషాకు ఉరిశిక్ష

## క్షమాభిక్ష తిరస్కరించిన అధ్యక్షుడు

## జూలై 16న ఉరిశిక్ష అమలుకు నిర్ణయం

న్యూఢిల్లీ,జూలై9: యెమెన్ జాతీయుడి హత్య కేసులో ఉరిశిక్ష పడిన భారతీయ నర్సు నిమిషా ప్రియకు వచ్చే వారం జూలై 16న ఉరిశిక్ష అమలు చేయనున్నారు. గత సంవత్సరం, కేరళకు చెందిన నిమిషా ప్రియకు యెమెన్ అధ్యక్షుడు మరణశిక్షను ఆమోదించిన విషయం తెలిసిందే. అప్పటి నుండి ఈ విషయాన్ని నిశితంగా పరిశీలిస్తున్నామని, ఆమె కుటుంబ సభ్యులతో క్రమం తప్పకుండా సంప్రదింపులు

జరుపుతున్నామని విదేశాంగ మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. సాధ్యమైన అన్ని సహాయాన్ని అందిస్తున్నామని స్పష్టం చేశారు. ఉరిశిక్ష పడిన ప్రియా క్షమాభిక్షను ఆ దేశ అధ్యక్షుడు రషద్ అల్-అలిమి గతంలో తిరస్కించారు. 2017 నుంచి యెమెన్ జైలులో శిక్ష అనుభవిస్తున్న నిమిష ప్రియాకు హత్య నేరానికి గాను 2018లో అక్కడి సుప్రీంకోర్టు ఉరిశిక్ష విధిస్తూ తీర్పు నిచ్చింది. తలాల్ అబ్దో మహదీ అనే యెమెన్ పౌరుడి నుంచి తన పాస్‌పోర్ట్‌ను తీసుకునే క్రమంలో అతడికి మత్తుమందు ఇంజెక్ట్ చేసిన ప్రియా హత్యచేసినట్టు- పోలీసుల విచారణలో వెల్లడయ్యింది. ఈ కేసులోనే ఆమెను దోషిగా నిర్ధారించిన ట్రయల్ కోర్టు.. ఉరిశిక్ష ఖరారు చేసింది. దీనిపై ఆమె అక్కడ సుప్రీంకోర్టులో అప్పీల్ చేయగా.. కింద కోర్టు తీర్పును సమర్ధించింది. చివరకు క్షమాభిక్ష కోసం యెమెన్ అధ్యక్షుడికి ప్రియా పెట్టుకున్న అభ్యర్థన తిరస్కరణకు గురయ్యింది. కోచిలో పలువురు ఇళ్లలో పనికి వెళ్లే తన తల్లికి సాయంగా ఉండాలని నిర్ణయించుకున్న నిమిష ప్రియ 19 ఏళ్లు కూడా నిండకుండానే 2008లో యెమెన్‌కు వెళ్లింది. యెమెన్‌కు వెళ్లిన మూడేళ్లకి, కోచికి తిరిగి వచ్చిన నిమిష, టామీ థామస్ అనే ఆటో డ్రైవర్‌ను పెళ్లాడింది. పెళ్లయిన తర్వాత థామస్ కూడా నిమిషతో కలిసి యెమెన్ వెళ్లాడు. అక్కడ ఒక ఎలక్ట్రీషియన్‌కు అసిస్టెంట్‌గా పని చేశారు. అయితే 2012లో నిమిషకు ఒక కూతురు పుట్టాక, యెమెన్‌లో బిడ్డను పెంచడం కష్టమవుతుందని, థామస్ పాపతో కలిసి భారత్‌కు తిరిగి వచ్చేశారు. రెండేళ్ల తర్వాత, 2014లో ఒక బిజినెస్ పార్టనర్‌తో నిమిష సొంతంగా ఒక క్లినిక్‌ను ప్రారంభించారు. యెమెన్‌లో ఒక వ్యాపారాన్ని ప్రారంభించాలంటే స్థానికులు కచ్చితంగా భాగస్వామిగా ఉండాలి. నిమిషకు తలాల్ అబ్దో మాహ్ది అనే వ్యక్తి స్థానిక వ్యాపార భాగస్వామిగా ఉన్నారు. నిమిష కూతురి బాప్టిజం కోసం భారత్‌కు వచ్చినప్పుడు, మాహ్ది కూడా ఆమెతో వచ్చారు. నిమిష ఇంటికి వెళ్ళినప్పుడు తన పెళ్లి ఫోటోలను మాహ్ది దొంగిలించారు. తరువాత నిమిషతో తనకి పెళ్లయినట్లు చిత్రీకరించారు. నిమిషను చిత్రహింసలు పెట్టి, క్లినిక్ ఆదాయం మొత్తం అక్రమంగా తీసేసుకునేవారనే ఆరోపణలు మాహ్ది మీద ఉన్నాయి. మాహ్దికు హానికరమైన మోతాదులో మత్తు మందు ఇచ్చి, తన మృతదేహాన్ని ఛిద్రం చేశారన్న ఆరోపణలు ఎదుర్కొని, 2017లో నిమిష జైలుకు వెళ్లింది.

# ఏసిబి వలలో మహిళా అధికారి

## 8 వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత

హైదరాబాద్,జూలై9: రాష్ట్రంలో ఏసీబీ దూకుడు పెంచింది. వేలకు వేలు జీతాలు వస్తోన్న అడ్డదారుల్లో లంచాలు తీసుకుంటున్న అవినీతి అధికారుల భరతం పడుతోంది. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులకు మరో అవినీతి అధికారి చిక్కారు. పని మీద వచ్చిన ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మాదాపూర్ సర్కిల్ డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్‌గా పని చేస్తోన్న సుధా ఓ కంపెనీకు సంబంధించిన జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రాసెస్ చేయడానికి వచ్చిన వ్యక్తిని రూ.8 వేలు లంచం డిమాండ్ చేసింది. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఈ మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు హైదరాబాద్ నాంపల్లిలోని గగన్ విహార్‌లో సదరు వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా సుధాను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం గగన్ విహార్‌లో తనిఖీలు చేశారు. నిందితురాలు సుధాపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇటీవల ఏసీబీకి చిక్కుతున్న వారిలో ఎక్కువగా మహిళా ఆఫీసర్లు ఉండటం గమనార్హం.

# నటులు శ్రీకాంత్, కృష్ణలకు బెయిల్

## షరతలుతో కూడిన బెయిల్ ఇచ్చిన హైకోర్టు

చెన్నై,జూలై9: డ్రగ్స్ కేసులో నటులు శ్రీకాంత్, కృష్ణకు మద్రాస్ హైకోర్ట్ షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. చిత్ర పరిశ్రమలో కలకలం రేపిన డ్రగ్స్ కేసులో నటులు శ్రీకాంత్, కృష్ణకు మద్రాస్ హైకోర్ట్ షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. డ్రగ్స్ సేవించిన ఆరోపణలతో గత జూన్‌లో శ్రీకాంత్, కృష్ణను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిద్దరి వ్యక్తిగత బెయిల్ పిటిషన్లపై బుధవారం మద్రాస్ హైకోర్టులో విచారణ జరిగింది. మరోవైపు, ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు కొనసాగుతోంది. జూన్ 23వ తేదీన శ్రీకాంత్‌ను చెన్నై నగరంలోని డ్రగ్ నెట్‌వర్క్‌లో పాలుపంచుకున్నారనే ఆరోపణలతో నంగనల్లూరు పోలీసులు అరెస్ట్ చేశారు. వారం రోజుల తర్వాత కృష్ణ, ఆయన సహచరుడిని కూడా అదే కేసులో బ్యాంక్ లావాదేవీలు, సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా పోలీసులు అరెస్ట్ చేశారు. మద్రాసు హై కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో నటు-లు శ్రీకాంత్, కృష్ణ విడదల అయ్యారు.

# మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేయాలి

## మారెళ్ళ శ్రీనివాస్



**ఓదెల/ పెద్దపల్లి జులై 09(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని పెద్ద కొమిర
సరోజినీ నాయుడు గ్రామ సమైక్య సంఘం భవనంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా మహిళా సంఘాలకు పలు సూచనలు చేసిన సిసి మారెల్లి శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నిర్వహించే ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల్లో శివ శక్తి సంఘాల మహిళల ను బలోపేతం చేయాలని అదేవిధంగా గ్రామాలలో ఆగిపోయిన మహిళా గ్రూపులను మళ్లీ నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని
వృద్ధులకు సంఘాలు ఏర్పాటు చేసి బలోపేతం చేయాలని అదే విధంగా వికలాంగుల సంఘాలు ఏర్పాటు చేయాలని 18 సంవత్సరాలు నిండిన యువతులకు సంఘంలో చేర్పించాలని అన్నారు అదేవిధంగా. శ్రీనిధి వడ్డిలేని రుణాలు మళ్లీ తీసుకునే విధంగా ప్రోత్సహించాలని మహిళ సాధికారిక అభివృద్ధి కోసం నాలుగు లక్షల పైగా రుణాలు తీసుకునే అవకాశం కల్పించిందని ప్రతి మహిళకు ప్రమాద బీమా ప్రభుత్వం చర్యలు తీసుకుందని మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అన్నారు అదేవిధంగా పెట్రోల్ బంకులు కూడా మహిళలకు ఇస్తున్నారని పేర్కొన్నారు

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఆశయాలతో ప్రభుత్వం స శక్తి సంఘాల మహిళల అభ్యున్నతి కోసం వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాల్ని ప్రవేశపెట్టిందని అన్నారు.
జిల్లాలోని 9 మండలాల్లో స్వశక్తి మహిళ సంఘాల చే తొమ్మిది బస్సులను కొనుగోలు చేసే ఆర్టీసీ కు అద్దె పెట్టడం జరిగిందని, ఇటీవలే మొదటి నెల ప్రతి మండలానికి 70 వేల రూపాయల అద్దె జమ కావడం జరిగిందని అన్నారు.
ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరా మహిళ శక్తి కార్యక్రమాల్లో భాగంగా జూలై 10, 11 తేదీలలో రండమ్మ సంఘంలో చేరుదాం అనే నినాదంతో సంఘంలో లేని వారికి ఆహ్వానించాలని అన్నారు.

జులై 12,13 తేదీలలో తల్లి బిడ్డల ఆరోగ్యం మనందరి బాధ్యత నినాదంతో గ్రామాలలోని గర్భిణీలను, బాలింతలను, దీర్ఘకాలికంగా అనారోగ్యం గురైన మహిళలను గుర్తించి ఎ.ఎన్.సి రిజిస్ట్రేషన్ చేయాలని, మహిళలకు అవసరమైన రక్త పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు . జూలై 14,15 తేదీలలో అమ్మకు అక్షర వందనం కార్యక్రమం కింద గ్రామాల్లో చదువురాని మహిళలను గుర్తించి వారికి అక్షరాభ్యాసం చేపించి ఉల్లాస్ యాప్ లో నమోదు చేయాలని, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా 10వ తరగతి, ఇంటర్ లో అడ్మిషన్ ఇప్పించాలని, 18 సంవత్సరాలలోపు దివ్యాంగ పిల్లల్ని గుర్తించే భవిత కేంద్రాలలో చేర్పించాలని, బడి బయట ఉన్న పిల్లల్ని గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు.

జూలై 16 17 తేదిలలో జీవనోపాదులు– ఆర్థిక కూర్పు కార్యక్రమం క్రింద మహిళలందరికి రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న లోన్ బీమా ప్రమాద బీమా అవగాహన కల్పించి, ప్రతి మహిళ పిఎంజేజేబివై, పీఎంజేబివై లో చేరేలా చూడాలని అన్నారు. గ్రామాలలో ఎవరు మైక్రో ఫైనాన్స్ నుంచి రుణాలు తీసుకోకుండా అవగాహన కల్పించాలని, ప్రస్తుత జీవనోపాధిని పెంపొందించుకొని సుస్థిర ఆదాయం పొందేల ప్రోత్సహించాలని, కుటుంబ ఆదాయ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు కొత్త వ్యాపారాల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు.

జూలై 18న వనలక్ష్మి వ్రతం – ఆటో పాటల పోటీలు కార్యక్రమం కింద మహిళా శక్తి కార్యక్రమం చివరి రోజున వరలక్ష్మి వ్రతం లాగా వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, స్వశక్తి మహిళా సంఘం సభ్యులందరూ తమ కుటుంబ సభ్యులందరి పేర్లతో ఇంటి ఆవరణలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు.
కార్యక్రమంలో సరోజినీ నాయుడు గ్రామైక్య సంఘం సభ్యులు పని మాధవి జక్కుల స్వప్న దెబ్బేట లత సి ఎ పద్మలత అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు శనవేన సరోజన తోపాటు మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు

# కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేస్తూ ఉద్యోగ ఉపాధి భద్రత కార్మిక శాఖను కాపాడాలి

**చొప్పదండి/ కరీంనగర్, జులై 09 (అక్షరం న్యూస్)**

దేశవ్యాప్త కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె లో భాగంగా కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి మండల కేంద్రంలో జయప్రదంగా చేస్తూ పట్టణం లోని ఎన్టీఆర్ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ అనంతరం సభ నిర్వహించారు.

ఇట్టి కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు ముందుకు తీసుకువస్తుందని,అదేవిధంగా దశాబ్ద కాలంలో కార్మికులు పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోట్లు తీసుకురావడం జరిగిందని,ఈ చర్యలు భారత రాజ్యాంగంలో ఆర్టికల్స్ 19,21,24, 29 కి విరుద్ధమైనదని, ఈ కోడ్స్ అమలు జరుగుతే కార్మిక సంఘాలు ఏర్పాటు కష్టతరం అవుతుందని, కార్మికుల సమిష్టి బైరా సారాలు శక్తి నిర్వీర్యం చేయబడుతుంది ఉద్యోగ ఉపాధి భద్రత కోల్పోతారు కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుందని, కావున పోరాడి సాధించుకున్న 29 చట్టాలను యధావిధిగా కొనసాగించాలని,పనిభారం తగ్గించాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని, నాలుగు లేబర్ కోట్లు రద్దు చేయాలని ఈ సమ్మె చేయడం జరుగుతుందని,ఇప్పటికైనా బీజేపీ అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను మార్చుకొని మార్చుకోకపోతే రానున్న రోజులలో



సిఐటియు ఇతర కార్మిక సంఘాలను కూడగట్టుకొని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని దీనికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మారంపల్లి నాగభూషణం, కార్యదర్శి కృష్ణహరి,హమాలి యూనియన్ మండల కార్యదర్శి గంగిపల్లి కుమార్,అధ్యక్షులు శ్రీనివాసు,మున్సిపల్ యూనియన్ వడ్లూరు అంజయ్య,కొత్తూరు లక్ష్మి మరియు నాయకులు మురళి నరసింగం, మల్లేశం,శేఖరు శ్రీనివాస్ తదితరులు 150 మంది పాల్గొన్నారు.

# కేసముద్రంలో ఘనంగా ఎబివిపి వ్యవస్థాపక దినోత్సవం.




**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 9/(అక్షరం న్యూస్ )**

:-కేసముద్రం ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల వద్ద నగర కార్యదర్శి మరియు కేసముద్రం జోనల్ ఇంచార్జ్ నునావత్ గణేష్ ఆధ్వర్యంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 77వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను జరుపుకుంది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగిలి ముఖేష్ మాట్లాడుతూ భారత దేశంలో దేశం కోసం,ధర్మం కోసం పనిచేసే ఏకైక విద్యార్థి సంస్థ ఏదైనా ఉందని భూతద్దం పెట్టి వెతికితే మనకు కనపడే ఏకైక విద్యార్థి సంస్థ అని, ప్రపంచవ్యాప్తంగా విద్యార్థుల అభివృద్ధి కోసం పనిచేస్తున్న ఏకైక విద్యార్థి సంస్థ ఏబీవీపి అని ప్రపంచంలోనే నంబర్ వన్ విద్యార్థి సంస్థ అని, రాజకీయ పార్టీలకు అతీతంగా ఉందని అన్నారు. స్వాతంత్ర్యం తర్వాత దేశంలోని విద్యార్థి సంఘానికి నాయకత్వం వహించాల్సిన అవసరం ఉందని భావించి, 1949లో,జూలై 9న ఏబీవీపీ రాజ్యాంగబద్ధంగా స్థాపించబడిందని ఆయన అన్నారు.విద్యార్థుల అభివృద్ధి, జాతీయ పునర్నిర్మాణం అనేవి ఏబీవీపి యొక్క మూడు పదాలు – జ్ఞానం,వ్యక్తిత్వం మరియు ఐక్యత – లక్ష్యాలు అని ఆయన అన్నారు.ఏబీవీపీ అనేది సూత్రప్రాయమైన సంస్థ అని,ఇది జాతీయవాద సూత్రంపై నడుస్తుందని, జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై రాజీ పడదని దేశవ్యాప్తంగా విద్యా రంగ సమస్యలను పరిష్కరించడానికి అనేక పోరాటాలు నిర్వహించి విజయం సాధించామని ఆయన అన్నారు.ఈ జాతీయ ఉద్యమానికి మెరుగైన దిశానిర్దేశం చేయడానికి విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఏబీవీపీ లో చేరాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి పరిషత్ నాయకులు భూక్యమహేష్, చాణిక్య,అజయ్ వరుణ్,సాయి దత్త వొకేషనల్ కాలేజ్ మరియు ప్రభుత్వ జూనియర్ విద్యార్థినిలు , విద్యార్థులు పాల్గొన్నారు.

## సినిమాటోగ్రఫీ రంగంలో స్వల్ప కాలిక నైపుణ్య కోర్సులు

**న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ కె. వెంకట రాజు**

**ప్రతి కోర్సుకు 35 వేల ఫీజు, కాంబో కోర్సులపై డిస్కౌంట్..**

**12 వారాల పాటు నైపుణ్య శిక్షణ, ప్రతి బ్యాచ్ లో 40 సీట్లు..**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 9 (అక్షరంన్యూస్)**

సినిమాటోగ్రఫీ రంగంలో స్వల్ప కాలిక నైపుణ్య కోర్సులు అందిస్తున్నామని ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని న్యాక్ ( నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ) అసిస్టెంట్ డైరెక్టర్ కె. వెంకట రాజు బుధవారం ఒక ప్రకటనలో కోరారు.రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రివర్యుల ఆదేశాల మేరకు న్యాక్ (నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ) ఆధ్వర్యంలో శశి ప్రీతం అకాడమీ ఆఫ్ సినిమా అండ్ ఎంటర్టైన్మెంట్ (స్పేస్) సౌజన్యంతో 12 వారాల పాటు సినిమాటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్, డబ్బింగ్ అండ్ వాయిస్ ఓవర్ స్కిల్, యాంకరింగ్ అండ్ ఈయంసిఈఈ., డిజిటల్ డిజైన్ అండ్ సోషల్ మీడియా మేనేజ్మెంట్, మ్యూజిక్ ప్రొడక్షన్, ప్రొఫెషనల్ సింగింగ్, ప్రొడక్షన్ మేనేజ్మెంట్, అకౌస్టిక్ డిజైన్ వంటి కోర్సులలో నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని తెలిపారు.
ప్రతి కోర్సుకు 35 వేల రూపాయల ఫీజు ఉంటుందని, కాంబో ఆఫర్ పై డిస్కౌంట్ లభిస్తుందని, హైదరాబాద్ కొండాపూర్ లోని న్యాక్ అకాడమీలో శిక్షణ ఉంటుందని అన్నారు. ఖమ్మం ఐటిఐలో ఈ కోర్సుల పట్ల అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించామని అన్నారు. ఆసక్తి గల వారు ఈ కోర్సు నేర్చుకోవచ్చని తెలిపారు.

ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్టిఫికెట్ జారీ చేస్తుందని, 35 వేల ఫీజు 3 విడతలలో చెల్లించవచ్చని, వీరికి అవసరమైతే న్యాక్ హాస్టల్ లో సబ్సిడీ తో వసతి కల్పించడం జరుగుతుందని, 14 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.
మరిన్ని వివరాలకు o919059310315 నెంబర్ కు సంప్రదించగలరు.



## గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన..మాజీ ఎంపీ నామ

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 9 (అక్షరంన్యూస్)**



ఖమ్మం : బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గురు పౌర్ణమి సందర్భంగా ప్రజలకు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. తల్లిదండ్రుల తర్వాత గురువు స్థానమే అత్యున్నతమని, మనకు బుద్ధి, జ్ఞానం ఇచ్చే వారు గురువులేనని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో గురువు పాత్ర ఎంతో గొప్పదన్నారు. బాల్యంలో మన లక్ష్యాన్ని ఏర్పరచడంలో,
జీవన మార్గాన్ని చూపడంలో గురువు పాత్ర అమోఘమైనదని గుర్తుచేశారు. మంచి పౌరులుగా ఎదిగేందుకు, నైతిక విలువలు అలవాటుకు గురువులు మార్గదర్శకులవుతారని తెలిపారు. విద్యార్థులు తమ గురువుల పట్ల గౌరవంతో ఉండాలని, వారి మార్గదర్శకత్వాన్ని పాటించాలన్నారు. గురుపౌర్ణమి రోజున ప్రతి ఒక్కరూ తమకు జ్ఞానం ఇచ్చిన ఉపాధ్యాయులను స్మరించుకోవాలని, వారికి కృతజ్ఞతలు తెలపాలని అన్నారు. ప్రస్తుత కాలంలో మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు నైతిక బోధన అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. వారిని గౌరవించడమే మన సంస్కృతికి నిదర్శనమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయ సంక్షేమం పట్ల మరింత శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ గురు పౌర్ణమి రోజున మనకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను స్మరించుకోవాలని, వారి ఆశీర్వాదాలతోనే విజయ మార్గంలో ముందుకు సాగాలని నామ ఆకాంక్షించారు.

## ఇందిరమ్మ ఇళ్ల కట్టడాలను వేగవంతం చే యాలి

**ఇందిరమ్మ కమిటీ మెంబర్ అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్**



**కామారెడ్డి జిల్లా/కామారెడ్డి: ఎల్లారెడ్డి/జులై 9/అక్షరంన్యూస్:**

ఇందిరమ్మ ఇండ్ల కట్టడాలను వేగవంతం చేయాలని బిబిపేట మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యుడు అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్ కోరారుప్రభుత్వ సలహాదారు దు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదేశాల మేర కు గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాకేష్ రెడ్డితో కలిసి ఆయన నూతనంగా నిర్మిస్తు న్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదా రులను కలిశారు ప్రతి సోమవారం లబ్ధిదా రులకుబిల్లులుఅందుతాయనికావున ఇం డ్లనిర్మాణాలనుత్వరగాపూర్తిచేసుకోవాల నిసూచించారుఈకార్యక్రమంలోగ్రామ కాం గ్రెస్ నాయకులు రోడ్డ రాజు లక్ష్మణ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఇన్చార్జి సంపత్ కుమార్ కి ఘన సన్మానం..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 9 /వైరా (అక్షరంన్యూస్)**

హైద్రాబాద్ : గాంధీభవన్ లో ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థ గత పదవుల రివ్యూ సమావేశంలో జిల్లా ఇన్చార్జి సంపత్ కుమార్ తో నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు పిసిసి జనరల్ సెక్రటరీ కట్ల రంగారావు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## నల్లగొండ ఇంచార్జ్ సంపత్ కుమార్ నుమర్యాద పూర్వకం గా కలిసిన నల్లగొండ కోఆర్డినేటర్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ కట్ల రంగా రావు,



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 9 /వైరా (అక్షరంన్యూస్)**

గాంధీ భవన్ లో నల్లగొండ కాంగ్రెస్ ఇన్ ఇంచార్జ్ %ఱ% ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ అధ్యక్షతన నల్లగొండ జిల్లా కార్యాచరణ ప్రణాళిక..కాంగ్రెస్ పార్టీ సంస్థగత పునరనిర్మాణ రివ్యూ మీటింగ్ కు ముందు నల్లగొండ ఇంచార్జ్ సంపత్ కుమార్ ని మర్యాద పూర్వకం గా కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపిన నల్లగొండ కోఆర్డినేటర్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ కట్ల రంగా రావు,

## జూలై 11న జాబ్ మేళా నిర్వహణ

**జిల్లా ఉపాధి అధికారిణి మాధవి**

**రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెని ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 9 (అక్షరంన్యూస్)
జిల్లాలోని డిగ్రీ అర్హత గల నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో రిలేషన్షిప్ మేనేజర్ ఉద్యోగాలు కల్పించుటకు జూలై 11న శుక్రవారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపికైన వారికి వేతనం 20 వేల నుండి 50 వేల వరకు ఉంటుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఖాళీగా ఉన్న మొత్తం 25 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రైతు ఆత్మహత్యల నిరోధంలో నిర్లక్ష్యం !

ప్రభుత్వాలు గొప్పగా రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని, పంటపెట్టుబడులు అందిస్తున్నా మని, రుణమాఫీలు చేస్తున్నామని ప్రకటించుకుంటోంది. అలాగే నీటి తీరువా రద్దు, ఉచిత విద్యుత్ సౌకర్యాలుకూడా అందిస్తున్నామని చెబుతోంది. ఎన్నిచేసినా పంటలకు గిట్టుబాటు ధరలు రావడం లేదు. పండిన పంటల కొనుగోళ్లు సకాలంలో సజావుగా సాగడం లేదు. బీమా పథకాలు అందడం లేదు. ఈ సమస్యలపై ప్రభుత్వాలు చర్చించడం లేదు. అందుకే దేశంలో మొత్తం ఆత్మహత్యల్లో 11 శాతం రైతులవే ఉంటున్నాయి. ఆత్మహత్యల రేటులో ప్రతి లక్షమంది జనాభాకు రైతులు 1.4 శాతం మంది ఆత్మహత్య చేసుకుంటున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అభివృద్ధిచెందిన రాష్ట్రాలైన దక్షిణాదిలోనే అత్యధికంగా రైతు ఆత్మహత్యలు ఉన్నాయి. పంటనష్టం,దివాళా, వ్యవసాయ సంబంధ సమస్యలు రైతు ఆత్మహత్యలకు ప్రధాన కారణాలని కేంద్రం విశ్లేషించింది. రైతుల ఆత్మహత్యలపై ప్రబుత్వాలు సీరియస్‌గా ఆలోచించడం లేదు. ఎందుకిలా జరుగుతుందో చర్చించడం లేదు. కూలీ రేట్లు అధికమవ్వడం, వాతావరణ దుష్పరిణామాలు, ధరలు పెరుగుదల వంటివి కూడా కర్షకుల ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. పేద రైతులు ప్రధానంగా అప్పులపై ఆధారపడి వ్యవసాయం చేస్తారు. తక్కువ సమయంలోనే అప్పులు చెల్లించాల్సి ఉండటంతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు.అధిక వడ్డీరేట్లు ఉండటం, మొదటి దఫా అప్పు చెల్లించక పోవడంతో రెండోదఫా నిరాకరించ డం, రైతులకు ఇవ్వాల్సిన రుణాలను ఇతర రంగాలకు మళ్లించడం వంటివి కూడా సమస్యలుగా మారుతు న్నాయి. రైతులకు కొంత మొత్తంలోనే రుణాలిచ్చిన బ్యాంకులు.. రుణమాఫీని కూడా క్రమశిక్షణా రాహిత్యం గా చూపుతున్నాయి. అది ఆర్థిక వ్యవస్థకు మంచిదికాదని ప్రభుత్వాలకే హితవు చెబుతున్నాయి. జీవన వ్యయం రోజురోజుకు పెరిగిపోతుండటంతో దాన్ని అందుకోలేని రైతు ఆత్మహత్యే శరణ్యం అనుకుం టున్నాడు. రైతులకు వచ్చే అరకొర ఆదాయంతో కనీస అవసరాలు తీర్చుకోలేక, ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు లభించక వ్యవసాయ వృత్తిలోనే కూరుకు పోవడంతో రైతు తీవ్ర మానసిక క్షోభతో ఆత్మహత్యకు పాల్పడుతున్నాడని అర్థం చేసుకోవచ్చు. అప్పు అనేది సామాజికంగా రైతును కుంగదీస్తుంది. తనకు వచ్చే ఆదాయంతో అప్పు తీర్చలేకపోతున్నాడు. దీనికి తోడు కుటుంబ ఖర్చులు పెరుగుతున్నాయి. గతంలో మాదిరిగా ఇంటిల్లిపాది వ్యవసాయ పనుల్లో పాలుపంచు కునే పరిస్థితులు ఇప్పుడు లేవు. దీంతో కుటుంబ సభ్యులను సంతృప్తి పరచలేక.. పరువు పోతోందనే ఆవేదనతో..నిస్సహాయ స్థితిలో రైతులు ఆత్మహత్యల కు పాల్పడుతున్నారు. ఆత్మహత్యలు ఆగాలంటే.. పంటలకు గిట్టుబాటు ధరను కల్పించడం చాలా కీలకం. రైతు హక్కులు కూడా మానవ హక్కులే. దానిపై ఒక సమగ్ర విధానాన్ని రూపొందించాలి. వ్యవస్థాగత రుణాలు కల్పించాలి. రైతులకు సరైన శిక్షణ ఇచ్చి లాభాలు పొందేటట్టు చేయాలి. సామాజికం గా పౌరులు, మీడియా, ఇతర స్వచ్ఛంద సంస్థలు రైతు సమస్యలను తీవ్రమైన, ముఖ్యమైన అంశంగా పరిగణించి ఆత్మహత్య నివారణ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. రైతులేని రాజ్యం నిలువదు. రైతుని కాపాడుకుంటేనే దేశం సస్యశ్యామలం అవుతుంది. అందుకే రైతుల ఆత్మహత్యలను నిరోధించి, రైతుకు ముఖ్యమైన స్థానం ఇచ్చి కాపాడాల్సిన అవసరం తక్షణావసరంగా గుర్తించాలి. మనదేశం వ్యవసాయ ఆధారిత దేశం కావడంతో దాదాపు 83 కోట్ల మందికి పైగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. 70 శాతం గ్రామీణ మహిళలు వ్యవసాయం జీవనాధారంగా జీవిస్తున్నారు. 1991లో వచ్చిన సంస్కరణల తర్వాత మూడు లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో లెక్కలు చెబుతున్నాయి. దేశంలో రోజుకు
సగటున 46 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అంటే ప్రతి అరగంటకు ఒక రైతు చనిపోతున్నాడని అర్థం చేసుకోవచ్చు. వ్యవసాయం అసంఘటిత రంగంలో ఉండటంతో పథకాలు



కూడా లబ్ధిదారులకు సరిగా చేరడం లేదు. అందుకే తెలుగు రాష్ట్రాల్లో రైతులకు బాగానే చేయూత లభిస్తున్నా.. ఆశించిన ఫలితాలు రావడం లేదు. తెలంగాణలో, రుణమాఫీ, రైతు భరోసా లాంటి పథకాలున్నాయి. ఏపీలోనూ అన్నదాతకు ఆర్థిక సాయం అందుతోంది. అయినా సరే రైతులు నిలదొక్కుకోలేకపోతున్నారు. వ్యవసాయం లో పేరుకుపోయిన సమస్యలు కర్షకుల్ని కుంగదీస్తున్నాయి. అందుకు కేవలం ఆర్థిక సాయంతో అన్నదాతకు భరోసా ఇవ్వడం కుదరదని చాలామంది నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు. వ్యవసాయ దిగుబడుల విషయంలోనూ మన దేశం చాలా వెనుకబడి ఉంది. హరిత విప్లవం తర్వాత దిగుబడి పెరిగిన మాట నిజమే అయినా.. ఇతర దేశాలతో పోలిస్తే మన దగ్గర ఉత్పాదకత ఇంకా తక్కువ గానే ఉంది. ఇక పంటలు అమ్ముకోవడానికి రైతులు నానా యాతన పడుతున్నారు. మార్కెట్లల్లో తీవ్ర అవినీతి చోటు చేసుకుంటోంది. ప్రభుత్వాలు ఈ అవినీతిని కట్టడి చేయలేక చేతులెత్తేస్తున్నాయి. అందుకే ఏటా మద్దతు ధర ప్రకటిస్తున్న పంటలకు కూడా పూర్తిస్థాయి ఆ ధర దక్కడం లేదు. వ్యవసాయంలో మహిళలు అత్యధిక సంఖ్యలో ఉన్నారు. కాబట్టి వారి సంక్షేమానికి ప్రత్యేక పథకాలు రూపొందించాలి. రుణాలు, రుణ హామీలు, రుణ బదిలీలు, మాఫీలు అన్నింటికి చట్టబద్ధత కల్పించి ప్రభుత్వాలు, బ్యాంకులు జవాబుదారీగా వ్యవహరిం చాలి. ప్రధానంగా వ్యవసానుబంధ రంగాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి. కోళ్లపెంపకం, పశువుల పెంపకం, కూరగాయల సాగను ప్రోత్సహించాలి. వీటికి మార్కెట్ సౌకర్యం కల్పించాలి. రైతు సమస్యల పరిష్కారం లక్ష్యంగా 2004లో ప్రొఫెసర్ ఎంఎస్. స్వామినాథన్ అధ్యక్షతన జాతీయ రైతు కమిషన్ ఏర్పాటు చేశారు. పంటలకు మద్దతు ధరలపై శాస్త్రీయత ఉండాలనే అభిప్రాయం వచ్చింది. అనేక సూచనలు చేసింది. వాటిని ముందుగా అమలు చేయాలి. సుప్రీంకోర్టు రైతు ఆత్మహత్యల అంశాన్ని చాలా ప్రాధాన్యాంశంగా పరిగణించింది. రైతులు చనిపోయాక పరిహారం ఇచ్చి అదే పరిష్కారం అనుకోవడమే తప్పని సూత్రీకరించింది. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని మళ్లీ వాటిని చెల్లించకలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దశాబ్దాల తరబడి రైతులు చనిపోతున్నా ఆత్మహత్యల వెనుక అసలైన సమస్యను పరిష్కరించే చర్యలు లేకపోవడంపై సుప్రీం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. అయితే సంక్షోభాల నివారణకు శాస్త్రీయ దృక్పథం అవసరం. అప్పుడే వ్యవసాయం పురోగమించ గలదు. ఆత్మహత్యలను నిరోధించగలం. ఉత్పత్తిని పెంచగలం. దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన భాగస్వామిని చేయగలం.

# వ్యవసాయంపై కృత్రిమ మేధ ప్రభావం

## స్మార్ట్ వ్యవసాయం వైపు పరుగులు
## సాగులో కొత్త శకానికి ఆవిష్కరణల నాంది

న్యూఢిల్లీ,జూలై9: ప్రపంచవ్యాప్తంగా నేడు ప్రతి రంగాన్నీ కృత్రిమ మేధ ప్రభావితం చేస్తోంది. వ్యవసాయ రంగంలోనూ ఈ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. రాబోయే రోజుల్లో సాగు స్వరూపాన్ని ఏఐ పూర్తిగా మార్చివేసేలా ఆవిష్కరణలు జరుగుతున్నాయి. అనేక దేశాలు యాంత్రీకరణను దాటుకుని స్మార్ట్ వ్యవసాయం వైపు పరుగులు తీస్తున్నాయి. ఇండియాలోనూ అటు వైపు అడుగులు పడుతున్నాయి. కృత్రిమ మేధ, డేటా ఆధారిత పరిష్కారాలు సాగులో కొత్త శకానికి నాంది పలుకుతున్నాయి. 1960ల్లో
వచ్చిన హరిత విప్లవంతో దేశీయంగా ఆహారోత్పత్తి గణనీయంగా పెరిగింది. అదే సమయంలో నీటికొరత, విచ్చలవిడిగా రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం వంటి సవాళ్లను సాగురంగం ఎదుర్కొం టోంది. వీటికితోడు పంటలపై వాతావరణ మార్పుల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఈ సమస్యలను పరిష్కరించడానికి, భవిష్యత్ తరాలకు ఆహారభద్రతను అందించడానికి కృత్రిమ మేధ, బిగ్‌డేటా అనలిటిక్స్ వంటి అత్యాధునిక సాంకేతికతలు ఉపయోగపడతాయి.వ్యవసాయంలో స్థిరత్వం సాధించటానికి ఏఐ ముఖ్య సహాయకారిగా మారుతోంది. డ్రోన్లు, సెన్సర్లు తదితరాల ద్వారా రైతులు నేల ఆరోగ్యం, వాతావరణ పరిస్థితులు, పంట పెరుగుదల, తెగుళ్ల గురించి తెలుసుకోవచ్చు. ఈ సాంకేతికతలు వనరులను సమర్థంగా వినియోగించుకోవడానికి, నీటిపారుదల, పంటల రక్షణకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడానికి తోడ్పడతాయి. ఏఐ ఆధారిత ముందస్తు విశ్లేషణల సాయంతో మార్కెట్ పోకడలను తెలుసుకొని, నష్టాలను తగ్గించుకోవచ్చు. నేల స్వభావం, పంట రకాలు, పర్యావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులను ఏఐ సాంకేతికత సూచిస్తుంది. వాటిద్వారా పర్యావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంతోపాటు- పంటల ఉత్పాదకతను పెంచుకోవచ్చు. ఏఐ ఆధారిత చాట్‌బాట్‌లు, మొబైల్ యాప్‌లతో ఉత్తమ వ్యవసాయ విధానాలను అన్నదాతలకు తెలియజెప్పవచ్చు. సహజవనరుల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణలో ఏఐ, డేటా అనలిటిక్స్ కీలకపాత్ర పోషిస్తాయి. ఉపగ్రహ చిత్రాలు, భౌగోళిక సమాచారాన్ని విశ్లేషించడం ద్వారా అటవీ నిర్మూలన, నేల క్షీణత, నీటి కాలుష్యాన్ని పర్యవేక్షించ వచ్చు. పర్యావరణ వ్యవస్థలను, జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి ఇవి తోడ్పడతాయి.ప్రపంచ జనాభా 2050 నాటికి వెయ్యి కోట్లకు చేరుతుందని అంచనా. పెరిగే జనాభాకు అనుగుణంగా పంట దిగుబడులను సాధించాలి. ఆహార కొరతను అధిగమించడానికి ఉత్పాదకతను పెంచడమే పరిష్కారం. ఈ విషయంలో ప్రపంచంలోని చాలా



దేశాలు అనేక సవాళ్లు ఎదుర్కొంటు-న్నాయి. వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం వల్ల విత్తనాలు విత్తడానికి సరైన సమయాన్ని నిర్ణయించడం రైతులకు సవాలుగా మారింది. కృత్రిమ మేధ సహాయంతో కర్షకులు వాతావరణ పరిస్థితులను విశ్లేషించవచ్చు.?మన దేశంలో వ్యవసాయంలో ఏఐ, డేటా ఆధారిత అనువర్తనాలను విస్తృతంగా ఉపయోగించడానికి ప్రభుత్వ ఏజెన్సీలు, పరిశోధనా సంస్థలు, వ్యవసాయ సంఘాల సమష్టి కృషి అవసరం. ఇండియాలో ఎక్కువమంది చిన్న, సన్నకారు రైతులే. తమకున్న చిన్న కమతాల్లో ఆధునిక పరికరాలను వినియోగించడం వారికి సమస్యగా మారింది. భవిష్యత్తులో సాగు మొత్తం ఏఐ కేంద్రంగానే జరిగే అవకాశం ఉంది. దానికి అనుగుణంగా వ్యవస్థలను సమాయత్తం చేయడం ప్రభుత్వాల కర్తవ్యం.ఇంకా 50 శాతం పైగా ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అందువల్ల ఈ రంగంలో ఎంతగా ప్రోత్సాహం దక్కితే అంతగా పురోగతి లభిస్తుంది. దేశ ఆర్తిక వ్యవస్థకు ఊతంగా ఉంటుంది.

# ఎస్‌ఆర్‌హెచ్, హెచ్‌సీఏ వివాదంలో బిగ్ ట్విస్ట్

## హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్మోమన్రావు అరెస్ట్

హైదరాబాద్,జూలై9: ఎస్‌ఆర్‌హెచ్, హెచ్‌సీఏ వివాదంలో బిగ్ ట్విస్ట్ నెలకొంది. సీఐడీ హెచ్‌సీఏ ప్రెసిడెంట్‌తో పాటు మొత్తం బాడీని అదుపులోకి తీసుకుంది. గత ఐపీఎల్ మ్యాచుల సందర్భంగా ఎస్‌ఆర్‌హెచ్ హెచ్‌సీఏ మధ్య టికెట్ల వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. మ్యాచ్ సందర్భంగా టికెట్స్ కేటాయించలేదని ఆరోపిస్తూ.. కార్పొరేట్ బాక్స్ కు తాళం వేసింది హెచ్‌సీఏ. ఈ ఘటనతో హైదరాబాద్ వదిలి పోతామని ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యం వెల్లడించింది. ఈ ఘటనపై విజిలెన్స్ ఎంక్వయిరీకి ప్రభుత్వం ఆదేశించింది. హెచ్‌సీఏ ప్రెసిడెంట్, ఎస్‌ఆర్‌హెచ్ ఫ్రాంచైజీపై ఒత్తిడి తీసుకొని వచ్చినట్లు- విజిలెన్స్ అధికారులు నిర్ధారించారు. టికెట్ల కోసం ఎస్‌ఆర్‌హెచ్ యజమాన్యాన్ని ఇబ్బందులకు గురిచేసినట్లు- నిర్ధారణ అయ్యింది. ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యం 10 శాతం టికెట్లను హెచ్‌సీఏకు ఫ్రీగా ఇస్తోంది. మరో 10 శాతం టికెట్లు- కావాలని యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చినట్టు- విజిలెన్స్ నివేదికలో బట్టబయలైంది. ఫ్రీగా 10శాతం టికెట్లు- ఇచ్చే ప్రసక్తి లేదని ఎస్‌ఆర్‌హెచ్ తేల్చి చెప్పింది. ఓపెన్ మార్కెట్లో కొనుగోలు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని జగన్మోహన్ రావు డిమాండ్ చేశారు. హెచ్‌సీఏ ద్వారా రిక్వెస్ట్ పెడితే టికెట్లు- ఇచ్చేందుకు ఎస్‌ఆర్‌హెచ్ ఒప్పుకుంది. తనకు వ్యక్తిగతంగా 10శాతంటికెట్లు- కావాలని జగన్మోహన్ డిమాండ్ చేశారు. ఇలా 30 శాతం టిక్కెట్లు- కావాలంటూ సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను జగన్మోహన్ రావు బెదిరించినట్లు- తేలింది. వ్యక్తిగతంగా టికెట్లు- ఇచ్చే ప్రసక్తి లేదని ఎస్‌ఆర్‌హెచ్ తేల్చి చెప్పింది. టికెట్లు- ఇవ్వకపోవడంతో మ్యాచ్‌ల సందర్భంగా ఇబ్బందులకు గురిచేశారు. లక్నో మ్యాచ్ సందర్భంగా వీఐపీ గ్యాలరీలకు తాళాలు వేశారు. యాజమాన్యాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి




చేసినట్లు- విజిలెన్స్ నివేదికలో నిర్ధారణ అయ్యింది. దీంతో హెచ్‌సీఏపై చర్యలకు విజిలెన్స్ సిఫారసు చేసింది.

## అవయవ దాతకు ఘనంగా సంస్మరణ సభ



**ఓదెల/ పెద్దపల్లి జూలై 09(అక్షరం న్యూస్)**
ఓదెల మండలంలోని గుంపుల గ్రామానికి చెందిన అవయవ దాత తుమ్మ రామకృష్ణ సంస్మరణ సభను అవయవ దాత సహృవంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సదా ఆశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మ చారి పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ ఉప్పుల సంపత్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు సదా ఆశ ఫౌండేషన్ జ్ఞాపికను అందజేశారు ఈ సందర్భంగా భీష్మచారి మాట్లాడుతూ మానవ శరీరం ఎంతో విలువైన దాని విలువకు తెలియక ఖననం చేస్తున్నామని చనిపోయిన వ్యక్తి నేత్రాలు గాని అవయవ దానాలు చేయటం వల్ల ఎంతోమంది ప్రాణాలు నిలబెట్టవచ్చు అని అన్నారు ప్రతి ఒక్కరు శరీర అవయవ దానాలకు నేత్రదానాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు
.ఈ కార్యక్రమంలో గుంపుల మాజీ సర్పంచ్ సంపత్ భార్య రాజనిర్మల కూతురు ప్రవళిక, కుమారుడు ప్రణయ్ ఓదెల మండల అధ్యక్షులు డా.వేణు ప్రధాన కార్యదర్శి క్యాతం.మల్లేశం మేర్గు.సారంగం పాల్గొన్నారు

## చిన్నారి నిత్యశ్రీ కి సమ్మి గౌడ్ చిలువేరు ఆశీర్వాదం,పట్టు వస్త్రాల బహుకరణ.



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 9/అక్షరం న్యూస్ :-**
కేసముద్రం మండలం రంగాపురం గ్రామానికి చెందిన కందునూరి కవిత-మహేష్ గౌడ్ దంపతుల కుమార్తె నిత్యశ్రీ గౌడ్ నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారి నిత్యశ్రీ కి నూతన పట్టు వస్త్రాలు బహుకరించి, చిన్నారి తల్లిదండ్రులకు నూతన వస్త్రాలు అందజేసి చిన్నారి ని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సంతోషంతో చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారికి మెండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నిత్యశ్రీ ని ఆశీర్వదించారు సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్.ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి అశోక్,రవి కళ్యాణ్,వెంకట్ గౌడ్, హర్యానాయక్,కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

## కల్తీకల్లు బాధితులకు మంత్రిజూపల్లి పరామర్శ

కల్లు తాయారీదారులను వదలమని హెచ్చరిక

హైదరాబాద్,జూలై9: నగరంలో కల్తీ కల్లు వ్యవహారంపై మంత్రి జూపల్లి కృష్ణారావు సీరియస్ అయ్యారు. అమాయకుల ప్రాణాలు తీస్తున్న కల్తీకల్లును అరికడతామని అన్నారు. నగరంలో కలుషితమైన కల్లు తాగి 19 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కాగా బాధితుల్లో ముగ్గురు చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ నేపథ్యంలో చికిత్స పొందుతున్న కల్లు బాధితులని మంత్రి జూపల్లి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించిందన్నారు. మెరుగైన చికిత్స కోసం బాధితులను నిమ్స్‌కు తరలించి వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న 15 మంది పరిస్థితి నిలకడగా ఉందన్నారు. ఘటనకు కారణమైన కల్లు కాంపౌండ్‌లు సీజ్ చేశామని, కల్లు కాంపౌండ్ నిర్వాహకులను అరెస్టు చేశామని వెల్లడించారు. ఎట్టి పరిస్థితుల్లో దీనికి కారణమైన వారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. కల్లు శాంపిల్‌ను కెమికల్ టెస్ట్ కోసం ల్యాబ్‌కి పంపినట్లు తెలిపారు. ఎక్సైజ్ శాఖ పరంగా అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కూకట్‌పల్లి ప్రాంతంలో 19 మంది గత ఆదివారం కల్లు తాగారు. అయితే, మరుసటి రోజు ఉదయం నుంచి వారిలో ఒక్కొక్కరిగా అస్వస్థతకు గురయ్యారు. తీవ్రమైన వాంతులు, విరేచనాలతో ఇబ్బంది పడ్డారు. దీంతో వారి కుటుంబ సభ్యులు హుటాహుటిన బాధితులను ఆసుపత్రికి తరలించారు. నిమ్స్ లో 15 మంది చికిత్స పొందుతుండగా, గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారు. అంతేకాకుండా మరో వ్యక్తి ఇంట్లోనే మృతి చెందారు. మృతులు తులసిరామ్ (47), బొజ్జయ్య (55), నారాయణమ్మ (65)గా గుర్తించారు. మృతులంతా హెచ్ఎంటీ- హిల్స్ సాయిచరణ్‌కాలనీకి చెందినవారిగా అధికారులు తెలిపారు.

## ఫలించిన సిఎం రేవంత్ అభ్యర్ధన

**తోణం యూరియా సరఫరాకు నడ్డా ఆదేశం**

న్యూఢిల్లీ,జూలై9: యూరియా కోటా పెంచాలని ఇటీవల దిల్లీ పర్యటనలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తిపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఎరువుల కొరత లేకుండా రాష్ట్రానికి సహకరిస్తామని తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర అవసరాల మేరకు ఎరువులను సరఫరా చేయాలని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా ఆదేశాలు జారీ చేశారు. యూరియాను సాగేతరాలకు మళ్లించకుండా చూడాలన్నారు. అన్ని జిల్లాలకు యూరియా పంపిణీ చేసేలా చూడాలని సూచించారు. అలాగే, రాష్ట్రంలో యూరియా వినియోగం పెరగడంపైనా నడ్డా ఆందోళన వ్యక్తం చేశారు. 2024-25లో యాసంగిలో యూరియా అమ్మకాలు 21శాతం పెరిగాయన్న ఆయన.. సేంద్రియ సాగు ప్రోత్సాహానికి కేంద్రం సహకారం అందిస్తుందన్నారు. ప్రణామ్ పథకం ద్వారా రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు ఉంటాయని చెప్పారు. రైతులను ఈ దిశగా చైతన్యం చేయాలన్నారు. సేంద్రియ ఎరువుల ద్వారా సాగు విస్తీర్ణం పెరగాల్సి ఉందన్నారు. రసాయన ఎరువుల వాడకం తగ్గాల్సిన అవసరం ఉందన్నారు. అతిగాయూరియా వాడకం కూడా అనర్థాలకు దారితీయగలదన్నారు.



# దేశవ్యాప్త సమ్మె సందర్భంగా ఎన్టిపిసి ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

దేశవ్యాప్తంగా కార్మిక వర్గం 10 జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తుల అమ్మకానికి ఏర్పాటుచేసిన నేషనల్ ఎస్సెట్ మానిటైజేషన్ పైప్లైన్ను రద్దు చేయాలని, కాంట్రాక్టీకరణకు వ్యతిరేకంగా, పిఎస్యులలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా ఐఎన్టియుసి అనుబంధ ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్ మరియు సిఐటియు అనుబంధ ఎన్టీపీసీ యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఎన్టిపిసి ఉద్యోగులకు నల్ల బ్యాడ్జీలు ధరింపజేసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్, అధ్యక్షులు వేముల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి రాజేశ్వర్, ఎన్టిపిసి యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యనిర్వక అధ్యక్షులుఈదునూరి భూమయ్య, ప్రధాన కార్యదర్శి ఈ రాజేశ్వర్, ఆర్ కుమార్ జి బిక్షపతి గార్లతో పాటు ఐఎన్టియుసి సిఐటియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి రామగుండంలో సమ్మె సక్సెస్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని, 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఎన్టిపిసి కాంట్రాక్టు కార్మిక సంఘాల యునైటెడ్ ఫోరం నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా ఈరోజు ఎన్టిపిసి కాంట్రాక్టు కార్మిక సంఘాల యునైటెడ్ ఫోరం ఆధ్వర్యంలో ఎన్టిపిసి ప్లాంట్ గేట్ 2 వద్ద కాంట్రాక్టు కార్మికులు మొదటి షిఫ్ట్ ఉదయం 5 గంటల నుండి 11 గంటల వరకు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలియజేస్తూ, సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టదాయకమైన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా దేశంలోని అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని, కనీస పెన్షన్ అమలు డిమాండ్ చేశారు.అలాగే స్థానిక యాజమాన్యం అగ్రిమెంట్ లోని అంశాలు ప్రమోషన్ పాలసీ, మెడికల్ టెస్టను ఈఎస్ఐ హాస్పిటల్ ద్వారా ఆమోదించడం, పిఎఫ్, పెన్షన్ లో కార్మికునికి ఏమైనా ఇబ్బందులు ఉంటే సరిచేసి 58 సంవత్సరాలకు పెన్షన్ వచ్చే విధంగా యాజమాన్యం కృషి చేయాలని, తదితర సమస్యలు యాజమాన్యం మరియు అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సమక్షంలో మాట్లాడడం జరిగిందని, వారు సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు.యునైటెడ్ ఫోరం నాయకుల ఐఎన్టియుసి భూమల్ల చందర్, సిఐటియు నాంసాని శంకర్, ఐఎఫ్టియు చిలుక శంకర్, బిఆర్టియు ఈ భూమయ్య, జిఏఎన్సిడబ్ల్యూయు ఆర్ రాజ మల్లయ్య, నాయకులు గిట్ల లక్ష్మారెడ్డి, ఎండి జమీల్, బుచ్చన్న, దండ రాఘవరెడ్డి, ఏకే రాజకుమార్, టి సత్యనారాయణ, కాదాసీ మల్లేష్, మహేందర్, సమ్మిరెడ్డి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపయోగములోకి వచ్చిన వాటర్ ప్లాంట్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



గత కొంత కాలంగా నిరుపయోగంగా ఉన్న ఎన్. టి .పి సి ప్రభావిత ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఆర్ ఓ ప్లాంట్లను రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మరమ్మత్తు చేసి ఉపయోగంలోకి తీసుకువస్తున్నారు. ప్రభావిత ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం పి కె. రామయ్య కాలనీ , నర్రాశాలపల్లి, సత్య సాయి సేవా సమితి వద్ద గతంలో ఎన్ టి పి సి సంస్థ ఆర్ ఓ ప్లాంట్లు ఏర్పాటు చేసింది. అయితే గత కొంత కాలంగా అవి నిరుపయోగంగా ఉన్నాయి. స్థానికుల అభ్యర్థన మేరకు వాటిని మరమ్మత్తు చేసి ఉపయోగంలోకి తీసుకురావడానికి ఎన్ టి పి సి సంస్థ రామగుండం నగర పాలక సంస్థకు రూ. 5.50 లక్షలు మంజూరు చేసింది. దీంతో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) %డ% కమీషనర్ అరుణ శ్రీ ఆదేశాల మేరకు రామగుండం నగర పాలక సంస్థ అధికారులు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టారు. బుధవారం పి కె రామయ్య కాలనీ లోని ఆర్ ఓ ప్లాంటు మరమ్మత్తు పూర్తి చేసుకొని ఉపయోగంలోకి వచ్చింది. త్వరలోనే నర్రశాలపల్లి, సత్యసాయి సేవా సమితి ఆర్ ఓ ప్లాంట్లు కూడా ఉపయోగంలోకి తీసుకువస్తామని నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామన్, డి ఇ ఇ ఖాజా జమీల్ అహ్మద్ తెలిపారు.

## లమల్కాపూర్ లో అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ సందర్శించిన డిప్యూటీ కమిషనర్




**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం మల్కాపూర్ లోని యనిమాల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి సందర్శించారు. కుక్కలకు వాక్సినేషన్ , స్టెరిలైజేషన్ కొనసాగించడానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఆ తరువాత అడ్డగుంటపల్లి వ్యాపారస్థులకు ట్రేడ్ లైసెన్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్లు కిరణ్, నాగ భూషణం ,కుమార స్వామి ,మెప్మా సి ఓ శమంతకమణి తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడలో మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు ఘనంగా

**మహబూబాబాద్ జిల్లా / కొత్తగూడ/ (అక్షరం న్యూస్ )**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మన ప్రియతమ నాయకురాలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన్యంపు డవి తల్లి ముద్దుబిడ్డ ఆదివాసుల ఆడబిడ్డ మన అందరి అక్క సీతక్క.. జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భారీ కేకలు కట్ చేసి సీతక్క కు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య మాట్లాడుతూ మన అక్క ఆనాడు ఉద్యమంలో ఉన్న నిన్న ప్రతిపక్షంలో ఉన్ననేడు అధికారంలో ఉన్న బడుగు బలహీన అణగారిన వర్గాల ప్రజలకు సంక్షేమ కోసమే పరితపించి పనిచేస్తున్న నాయకురాలు కరోనా మహమ్మారి వైరస్ ప్రపంచ దేశాల్లో ప్రాణాలు తీస్తుంటే ఒక ములుగు నియోజకవర్గంలో ఆనాటి ఎమ్మెల్యే సీతక్క ప్రాణాల సైతం లెక్కచేయకుండా ప్రజలకు నిత్యవసర వస్తువులు సరుకులు మెడిసిన్ కిట్లు పంపిణీ చేశారు...

ప్రజలకు ధైర్యంగా ఉండమని భరోసా ఇచ్చారు అక్క అని పిలుస్తే చాలు ఆప్యాయంగా మాట్లాడుతుంది అండగా ఉంటుంది భగవంతుని అనుగ్రహం తో నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని వారి సేవలు ప్రజలకు ఆశీసులతో ఉండాలని మనసారా కోరుకుంటూ సమ్మక్క సారక్క మన అక్క సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల



నాయకులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి.

సుంకరబోయిన మొగలి కొత్తగూడ బ్లాక్ అద్యక్షులు లావణ్య వెంకన్న జిల్లా నాయకులు బానోత్ విజయ రూప్సింగ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిపులుసం పుష్పలత శ్రీనివాస్ (మాజీ) జెడ్పిటిసికాడబోయిన జంపయ్య (మాజీ) వైస్ ఎంపీపీఇర్ఫ రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బొల్లు రమేష్ నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్. హలవత్ సాలుకే సురేష్ ఎక్స్ ఎంపిటిసి కొత్తగూడ. బుర్కా పుష్పలత నరేందర్ మాజీ ఎంపిటిసి కొత్తగూడ 2 వెలుదండి వేణు కొత్తగూడ టౌన్ ఉపాధ్యక్షులు బోడ ఈరియా నాయక్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బోయినేని ప్రశాంత్ రెడ్డి యూత్ మండల అధ్యక్షులు.నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ నా యకులువల్లపు రంజిత్ జిల్లా ఓబీసీ నాయకులుకాయితోజు ఉపేంద్ర చారి బ్లాక్ ప్రధాన కార్యదర్శి చొప్పరి కుమార్ అనిల్ సాయి బీరెల్లి సతీష్ మెకానిక్ కృష్ణ సారంగపాణి వెంకన్న దేవర శ్యాంసుందర్సిరిగిరి సురేష్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## యూరియా కోసం రైతుల బారులు

### కోమట్లగూడెం ఆ(గోస్ వద్ద చెప్పులు వరుస







**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జూలై 9(అక్షరం న్యూస్)**

గంగారం మండలం లోని వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు మళ్లీ యూరియా కష్టాలుమొదలయ్యాయి కాంగ్రెస్ ప్రభుత్వం అరకొరగా యూరియా సరఫరా చేస్తుండగా రైతులకు సరిపోవడం లేదు దీంతో ఆ(గోస్ లకు యూరియా వచ్చిందన్న వార్త తెలియగానే రైతులు ఒక్క సారిగా ఎగబడుతున్నారు మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం లోని కోమట్లగూడెం ఆ(గోస్ కి యూరియా బస్తాలు రావడంతో బుధవారం రైతులు పెద్ద ఎత్తున చేరుకున్నారు కొందరు క్యూ లైన్ లో నిలబడలేక చేప్పుల వరుస క్రమంలో పెట్టారు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విరివిరిగా లభించిన యూరియా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల సరిపడా రావడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు

# కోమట్లగూడెం బస్సు సెంటర్లోమంత్రి సీతక్క జన్మదిన వేడుకలు ఘనంగా

**మహబూబాబాద్ జిల్లా / గంగారం/ (అక్షరం న్యూస్ )**

మహబూబాబాద్ జిల్లా గంగారం మండల కోమట్లగూడెం బస్సు సెంటర్ వద్ద మన ప్రియతమ నాయకురాలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన్యంపు అడవి తల్లి ముద్దుబిడ్డ ఆదివాసుల ఆడబిడ్డ మన అందరి అక్క సీతక్క.. జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భారీ కేకలు కట్ చేసి సీతక్క కు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూమన అక్క ఆనాడు ఉద్యమంలో ఉన్న నిన్న ప్రతిపక్షంలో ఉన్న

నేడు అధికారంలో ఉన్న బడుగు బలహీన అణగారిన వర్గాల ప్రజలకు సంక్షేమ కోసమే పరితపించి పనిచేస్తున్న నాయకురాలు కరోనా మహమ్మారి వైరస్ ప్రపంచ దేశాల్లో ప్రాణాలు తీస్తుంటే ఒక ములుగు నియోజకవర్గంలో ఆనాటి ఎమ్మెల్యే సీతక్క ప్రాణాల సైతం లెక్కచేయకుండా ప్రజలకు నిత్యవసర వస్తువులు సరుకులు మెడిసిన్ కిట్లు పంపిణీ చేశారు... ప్రజలకు ధైర్యంగా ఉండమని భరోసా ఇచ్చారు అక్క అని పిలుస్తే చాలు ఆప్యాయంగా మాట్లాడుతుంది అండగా ఉంటుంది భగవంతుని అనుగ్రహం తో నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని వారి సేవలు



ప్రజలకు ఆశీసులతో ఉండాలని మనసారా కోరుకుంటూ సమ్మక్క సారక్క మన అక్క సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఈసం రమ మాజీ జడ్పిటీసి మాజీ వైస్ చైర్మన్ ముడిగ వీరభద్ర మండల ప్రధాన కార్యదర్శి రాదారపు కోమురయ్య మండల యూత్ అధ్యక్షుడు ముడిగ విజయ్ కుమార్ మండల మహిళా అధ్యక్షురాలు ఈసం నర్సక్క జైకిసాన్ మండల అధ్యక్షులు మాజీ ఉప సర్పంచ్ ధనసరి సారయ్య అక్కపెల్లి సమ్మయ్య జనగం కృష్ణ స్వామి దుర్గం మహేష్ నర్సయ్య ముత్తయ్య పాయిరి వెంకన్న గోగ్గెల బ(దయ్య జున్ను అశోక్ ఈసం అశోక్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలి.

### కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్లబండి శశిధర్.




**హుస్నాబాద్/సిద్దిపేట జులై 09(అక్షరం న్యూస్)**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి,ప్రజలపై భారాలు మోపుతూ కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్లబండి శశిధర్ అన్నారు.దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా హుస్నాబాద్ పట్టణంలో సీఐటీయూ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శనను అంబేద్కర్ చౌరస్తా నుండి మల్లె చెట్టు చౌరస్తా మీదగా బస్టాండ్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నుదేశించి శశిధర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక కోడ్లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాల రాస్తుందని కనీస వేతనాల అమలు కాకుండా పని గంటలు పెంచిన కార్మికుల శ్రమలను దోచుకునేందుకు వీలుగా పెట్టుబడుదారులకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక కోడలను తీసుకువచ్చే కార్మిక వర్గాకి నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తుందని ఆగ్రహం చేశారు. ఈ కార్మిక కోడ్ లను రాష్ట్రాలలో వాళ్ల వీలుకనుగుణంగా అమలు చేసుకునే విధంగా అవకాశం కల్పించాలని దాంట్లో భాగంగానే రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పని 8 నుండి 10 గంటలకు పెంచుతూ జీవోను జారీ చేసిందని అన్నారు.కార్మికుల శ్రమనుద్దోచుకునే కార్మికకోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రైవేటీకరణ విధానాలను ఉపసంహరించుకోవాలని, సంఘటిత కార్మికులకు 26 వేల కనీస వేతనాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలలో వాటాల విక్రయం విదేశీ ప్రత్యక్ష పెట్టబడులను వెంటనే ఆపాలని ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని కోరారు. మున్సిపల్,ఆశ అంగన్వాడి, గ్రామపంచాయతీ కార్మికులు సేమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కాంట్రాక్టర్ ఉద్యోగులు కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి కనీస మద్దతు ధర కనిపించాలని వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలను ఉసంహరించుకోవాలని, ఉపాధి హామీ చట్టాన్ని కూలీలకు దూరం చేసే విధానాలను ఉసంవరించుకొని కూలీలకు రెండు వందల రోజులు పని కల్పించాలని,రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమ్మెలో మున్సిపల్ కార్మికులు, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ కార్మికులు,తదితర రంగాల కార్మికులు పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో ప్రజా సంఘాల నాయకులు గూగులోతు శివరాజ్, బి ఎస్ పి పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పచ్చిమట్ల రవీందర్, నాయకులు రాజు,విక్రమ్, సతీష్, రవీందర్, నాయకులు శ్రీకాంత్, సాయిలు, నాగేందర్, రాజయ్య, కొమురయ్య, సంపత్, వెన్నెల,విమల, స్వప్న, స్వరూప, లత, రేణుక, ప్రశాంత,కార్మికులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ నూతన ఎస్ఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన పి. లక్ష్మారెడ్డి



**హుస్నాబాద్/సిద్దిపేట జులై 09(అక్షరం న్యూస్)** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా పి. లక్ష్మారెడ్డి బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధను మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ , లక్ష్మారెడ్డి ని అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని కోరారు. గంజాయి ,డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయడంతోపాటు నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. మరియు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# సింగరేణిలో సమ్మె సైరన్ మ్రోగింది..

## - విధులు బహిష్కరించిన సింగరేణి కార్మికులు.



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్** కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మిక సంఘాలు చేపట్టిన దేశవ్యాప్త సమ్మె సింగరేణిలో విజయవంతం అయ్యింది. సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ, ఐక్యవేదిక ఇచ్చిన పిలుపు మేరకు బుదవారం కార్మికులు విధులకు దూరంగా ఉన్నారు. కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ఉదయం నుండే అన్ని గనులపై తిరిగారు. కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు కార్మికవర్గం కన్నెర్ర జేసిందని, ఒక్క బొగ్గు పెళ్ళకూడా బయటకు రాకుండా కార్మికవర్గం స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. మోడీ ప్రభుత్వానికి ఈ సమ్మెతో కార్మికవర్గం ఒక హెచ్చరిక జారీ చేశారని, మోడీ ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే కార్మికవర్గం నిరవదిక సమ్మెకు కూడా వెనుకాడబోరని హెచ్చరించారు. సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ, ఐక్యవేదిక ఇచ్చిన పిలుపుకు కార్మికవర్గం స్పందించి అన్ని గనుల్లో, ఓసిపి ల నుండి ఒక్క బొగ్గు పెళ్ళకూడా బయటకు రాకుండా సమ్మెలో పాల్గొన్న కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. ఖబడ్దార్ మోడీ నాలుగు లేబర్ కోడ్ లను వాపస్ తీసుకొని, 44 చట్టాలను యధావిధిగా అమలుచేయాలని లేదంటే కార్మికవర్గం నీవెంట పడుతుందని హెచ్చరిక జారీ చేశారని అన్నారు. ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయడాన్ని విరమించుకోవాలని, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం 26 వేలుగా ప్రకటించి, అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య తో పాటు జేఏసీ సంఘాల నాయకులు తుమ్మల రాజారెడ్డి, మిర్యాల రాజిరెడ్డి, ధర్మపురి, కట్ట విశ్వనాథం లు పాల్గొని సమ్మె ను జయప్రదం చేసిన కార్మిక వర్గానికి విప్లవ జేజేలు తెలిపారు.



## కార్మికులు సార్వత్రిక సమ్మె విజయవంతం



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరంన్యూస్) జూలై 09:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా బుధవారం జరిగిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె మండలంలో విజయవంతంగా ముగిసింది. మండల కేంద్రంలో సిపిఎం, సిపిఐ,సిఐటియు ఆధ్వర్యంలో హమాలీ సంఘం, ఆటో యూనియన్ తదితర సంఘాలకు చెందిన కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్య క్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పొదల నాగరాజు, సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, సిఐటియు జిల్లా శాయకుడు బైరగోని బాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి. కాసాని పుల్లయ్య, కర్రె రవి, అడ్డూరి శ్రీ నివాస్. సాయిప్రసాద్, దేవేందర్, మల్లేష్, వెంకన్న, డానియేలు, ఉమ్మగాని రాజేష్, హజ్మత్, రేణుక, యాదలక్ష్మి, య సూసప్ భాస్కర్, సుమన్, ఎల్లయ్య, దయాకర్, మహేందర్, మల్లేషం, మురళి, వెంకటేశ్వరు తదితరులు పాల్గొన్నారు

## కార్మికులను బానిసలుగా మార్చుతున్న కేంద్ర ప్రభుత్వం..



### వైరా పట్టణంలో కదం తొక్కిన కార్మిక లోకం.. కార్మిక, కర్షక ఐక్యతతో ఉద్యమాలు కొనసాగిస్తాం. అఖిలపక్ష ప్రజా సంఘాల నాయకులు

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 9 /వైరా (అక్షరంన్యూస్)**

దేశవ్యాప్తంగా జరిగిన సమ్మెలో భాగంగా సిఐటియూ, టియుసిఐ, ఐఎన్.టియుసి ఎఐటియుసి కార్మిక సంఘాలు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా, డివైఎఫ్ఐ తదితర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వైరా నియోజకవర్గ కేంద్రంలో స్థానిక బస్టాండ్ నుండి ఖమ్మం రోడ్డు ఎంపీడీవో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైరా రింగ్ రోడ్ సెంటర్లో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కార్మికులు ప్రాణ త్యాగం చేసి బ్రిటిష్ కాలం నుండి నేటి వరకు సాధించుకున్న హక్కులు, చట్టాలు, 8 గంటల పని దినాన్ని రద్దు చేస్తూ కార్మికులకు ఎటువంటి స్వతంత్రత లేని నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్మికులను బానిసలుగా చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకిస్తూ కార్మిక రంగం కదం తొక్కిందని అన్నారు. ఒక సంవత్సర కాలం పాటు రైతు ఉద్యమం మరో స్వతంత్ర ఉద్యమంగా సాగిందని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతుల గిట్టుబాటు ధరలకు చట్టబద్ధ కల్పిస్తానని, రైతాంగ సమస్యలు పరిష్కరిస్తానని రాతపూర్వకంగా హామీ ఇచ్చి మరలా అధికారంలోకి వచ్చిన మోడీ తను ఇచ్చిన హామీలను ఇంతవరకు అమలు చేయలేదన్నారు. కార్మిక హక్కులు సాధించేంత వరకు రైతాంగ సమస్యలు పరిష్కారం కొసం దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక ఐక్యతతో ఉద్యమాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ, సిఐటియూ, బిఆర్ఎస్ వర్కర్స్ యూనియన్, ఐయన్.టియుసి, ఏఐటీయూసీ, రైతు కూలీ సంఘం, పిఒఎల్, తెలంగాణ రైతు సంఘం, ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం, డివైఎఫ్ఐ, ఆటో వర్కర్స్ యూనియన్, ఆశా వర్కర్స్ యూనియన్, మధ్యాహ్నం బొజనం వర్కర్స్ యూనియన్, రిక్షా వర్కర్స్ యూనియన్, టిడిపి పార్టీ నాయకులు ఆవుల అశోక్, యలదండి బాబు, సుంకర సుధాకర్, అనుమోలు రామారావు, మద్దెల రవి, వీరబాబు, బొల్లేపల్లి శ్రీనివాసరావు, గారపాటి అశోక్, మిట్టపల్లి రాఘవరావు, యామాల గోపాలరావు, ఖాసిం, కొల్లా లక్ష్మీనారాయణ, తోట నాగేశ్వరావు, మల్లేంపాటి రామారావు, బాణాల శ్రీనివాసరావు, మచ్చా మణి, తోట కృష్ణవేణి, కంసాని మల్లికాంబ, బాణాలు వెంకట్రావమ్మ, తూము సుధాకర్, షేక్ నాగుల్ పాషా, బాజోజి రమణ,కొంగర సుధాకర్, కామినేని రవి, యనమద్ది రామకృష్ణ, చిత్తారు మురళి, ఎస్.కె. నాగుల్ మీరా, రేణుక, బత్తుల ప్రమీల, నూకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గబ్బెట- కోమటిగూడెం రోడ్డు మంజూరు చేయాలి



**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్)జూలై 09:** మండలంలోని గబ్బెట గ్రామం నుండి కోమటిగూడెం వరకు రోడ్డు మంజూరు చేయ గబ్బే ట రైతులు ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కోరారు. హన్మకొండలోని ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో గబ్బే ట గ్రామానికి చెందిన రైతులు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యకుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యేను కలిశారు. గ్రామంలోని సుమారు వంద కుటుంబాలకు చెందిన వ్యవసాయ భూములు కోమటగూడెం వెళ్లే దారిలోనే ఉన్నాయని, వర్షాలు పడితే వ్యవసాయ భూముల వద్దకు వెళ్లాడానికి నానా ఇబ్బంద లు పడుతున్నామని, గబ్బెట నుండి కోమటీగూడెం వరకు రోడ్డు మంజూరు చేయాలని రైతులు ఎమ్మెల్యేను కోరగా, ఆయన సానుకూలంగా స్పందించి రోడ్డు మంజూరు చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్. జిట్లబోయిన్ రాజు, గూడెల్లి సురేష్ వద్దకొండ శివప్రసాద్, సమ్మయ్య రమేష్, ముక్కెర రాజు శ్రీసు, వెంకటాచలం నర్సింహా రావు, కుమార్, రాజశేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా మండల ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు...



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 9 /వైరా ( అక్షరంన్యూస్)**

వైరా మండలం ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ అధ్యక్షతన వెంకట సుబ్బారావు కోటేశ్వరి ప్రధమ కుమారుడు కొణతాలపల్లి వెంకట దినేష్ పుట్టినరోజు సందర్భంగా కొంకిమళ్ళ భాస్కరరావు పుట్టినరోజు సందర్భంగా వారి కొంకి మల్ల సైదేశ్వరి సహకారంతో దాతల సహకారంతో....బుస్సా రాంబాబు కుటుంబానికి 24000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు కొణతాలపల్లి వెంకట సుబ్బారావు కుమారుడు దినేష్ పుట్టినరోజు సందర్భంగా యూనిఫామ్స్ అందజేశారు. నరహరి తేజస్విని కుటుంబానికి కుట్టు మిషను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వైరా వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ల కృష్ణమూర్తి , కొప్పురావూరి వెంకటేశ్వరరావు , నూకల శ్రీనివాసరావు , నూకల ప్రసాద్ రావు , మిట్టపల్లి సత్యం బాబు , గజ్జల కృష్ణమూర్తి, కొదుమూరి రవి, రంగా సింహాద్రి, పెనుగొండ రామారావు, కాటేపల్లి రామకృష్ణ, రంగా జనార్ధన్, కొత్తూరి రమణ, మిట్టపల్లి నాగేశ్వరరావు, మిట్టపల్లి శివ, రాయల జగదీష్, గజ్జల నాగేశ్వరరావు, నాళ్ల గంగాధర్, గ్రంధి విశ్వేశ్వరరావు, భువనగిరి సతీష్, వజనేపల్లి చక్రవర్తి, రాయల ప్రసాద్, నగేష్, కొల్లా రాంబాబు, యంద్రపూడి శివశంకర్, కొప్పురావూరి శబరి నాథ్,సుజిత్, నంబూరి ప్రసాద్, మిట్టపల్లి విజయ్ కుమార్, మురళీకృష్ణ, రమణ, సందీప్, శివకృష్ణ, కిషోర్, ఉదయ్ తేజ, కాజా సైదారావు, వజనేపల్లి రవి, బోనాల సాయి నిఖిల్, కొప్పురావూరి రఘువీర్, కాజా కృష్ణమూర్తి,రాజేష్, గజ్జల భాస్కర్, మిట్టపల్లి నరసింహారావు, డోకుపర్తి మోహన్ కృష్ణ,గోండేలా శరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజిపి నవీద్ పర్వేజ్‌కు ఘన సన్మానం





**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూలై 9/ అక్షరం న్యూస్:**

ఎల్లారెడ్డిమున్సిఫ్ కోర్టుఏజీపి (అసి స్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్) గా నియమితు లై సోమవారం బాధ్యతలు చేపట్టిన మొహ మ్మద్ నవీద్ పర్వేజ్ కు ఎల్లారెడ్డి ముస్లిం వె ల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు షేక్ గ యాజుద్దీన్ బుధవారంఆయన నివాసంలో మొహమ్మద్ నవీద్ పర్వీజ్ కు శాలువా క ప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారుఅనంతరం ఆయ న మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలు గా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని అందరికీ అందుబాటులో ఉంటూ న్యాయ సేవలను అందిస్తూ2023బి24 లో బార్ అసోసియేష న్ అధ్యక్షుడిగా ఉన్నత పదవులను చేపట్టి నేడుఏజీపీగా నియమితులైన సందర్భంగా ఆయన తన సంతోషాన్ని వ్యక్తం చేశారుఈ సందర్భంగా ఆయన ఎంపీ సురేష్ కుమార్ షట్కార్ స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రా వు కుప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలోముస్లిం వెల్ఫేర్ కమిటీ ఉపా ధ్యక్షుడు సయ్యద్ మీర్ జనరల్ సెక్రటరీ అ జిజుర్రహ్మాన్ జాయింట్ సెక్రెటరీ అహ్మద్ ట్రె జరర్ అహ్మద్ మహమూద్ అబ్దుల్ ఖదీర్ ముహమ్మద్ హస్నుద్దీన్ మహబూబ్ ఈసా సాదక్ మక్సూద్ అంజద్ మజీద్ వాజీద్ తదితరులు పాల్గొన్నారు

## భద్రాచలం ఈవోపై దాడిని ఖండించిన విశ్వబ్రాహ్మణ సంఘం...



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 9( అక్షరంన్యూస్)**

భద్రాచలం రామయ్య టెంపుల్ ఈవో లాలకోట రమాదేవి పై జరిగిన దాడి ఏ హేయమైన చర్యని విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంగళం శ్రీనివాసరావు, ఖమ్మం నగర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గౌరోజు వసంత్ బాబు తీవ్రంగా ఖండించారు. బుధవారం ఖమ్మం నగర కార్యాలయంలో జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో వారు మాట్లాడుతూ భద్రాచలం రామయ్య టెంపుల్ లో విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ చెందినటువంటి ఈవో లాలకోట రమాదేవి భద్రాద్రి రామయ్య భూములను కబ్జాలు జరిగితే పరిశీలించడానికి వెళ్లిన ఆమెపై ఆంధ్రప్రదేశ్ బోర్డర్ లో ఉన్నటువంటి వ్యక్తులు కబ్జాదారులు దాడి చేయడం దారుణం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగికి రక్షణ లేనప్పుడు సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఈ దాడిని ఖండిస్తూ మరొకసారి ఇట్లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎవరైతే దాడి చేశారో వారిపై చట్టరీత్యాకఠినంగా శిక్షించాలని దేవదాయ శాఖ మంత్రినీ, రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంగం ముఖ్య నాయకులు విశ్వనాథుల పాపాచారి, అద్దంకి నాగేశ్వరరావు, దేశరాజు వెంకటేశ్వర్లు, నందిగామ వీర బ్రహ్మచారి, విజయగిరి సదనందచారి, వెగళం వెంకటేశ్వర్లు, నాగార్జున బ్రహ్మం, చింతూరు వైకుంతచారి, మండ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వైశ్యులను ఎల్లవేళలా ఆదుకుంటాం..

### వైరా మండల ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు...





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 9/ వైరా (అక్షరంన్యూస్)**

వైరా మండలం ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ అధ్యక్షతన కొణతాలపల్లి వెంకట సుబ్బారావు కోటేశ్వరి ప్రధమ కుమారుడు కొణతాలపల్లి వెంకట దినేష్ పుట్టినరోజు సందర్భంగా కొంకిమళ్ళ భాస్కరరావు పుట్టినరోజు సందర్భంగా వారి కొంకి మల్ల సైదేశ్వరి సహకారంతో మరియు దాతల సహకారంతో బుస్సా రాంబాబు కుటుంబానికి 24000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. స్కూల్విద్యార్థినీ విద్యార్థులకు కొణతాలపల్లి వెంకట సుబ్బారావు కుమారుడు దినేష్పుట్టిన రోజు సందర్భంగా యూనిఫామ్స్ అందజేశారు. నరహరి తేజస్విని కుటుంబానికి కుట్టు మిషను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వైరా వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ల కృష్ణమూర్తి హరిహర సుత అయ్యప్ప క్షేత్రం చైర్మన్ కొప్పు రావూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నిరుపేద వైశ్యులను ఆదుకుంటామని వారి కుటుంబ అవసరాల కోసం దాతల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అదేవిధంగా ప్రతి వైశ్య సభ్యుడు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని సేవలందించాలని మన సంపాదించిన దాంట్లో కొంతైనా సేవాకార్యక్రమాలకు కేటాయించాలని సూచించారు. ఒకరికొకరు సహాయపడినప్పుడే మానవసార్థకత లభిస్తుందని తద్వారా మానసిక సంతృప్తి కలుగుతుందని వనమా విశ్వేశ్వరరావు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి కొప్పురావూరి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి హరసుత అయ్యప్ప క్షేత్రం చైర్మన్ కొప్పురావూరి వెంకటేశ్వరరావు ఆర్యవైశ్య కళ్యాణమండపం ప్రధాన కార్యదర్శి నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాద్ రావు కోదండ రామాలయం మాజీ చైర్మన్ మిట్టపల్లి సత్యం బాబు గజ్జల కృష్ణమూర్తి, కొడుమూరి రవి, రంగా సింహాద్రి, పెనుగొండ రామారావు, కాటేపల్లి రామకృష్ణ, రంగా జనార్ధన్, కొత్తూరి రమణ, మిట్టపల్లి నాగేశ్వరరావు, మిట్టపల్లి శివ, రాయల జగదీష్, గజ్జల నాగేశ్వరరావు, నాళ్ల గంగాధర్, గ్రంధి విశ్వేశ్వరరావు, భువనగిరి సతీష్ రాయల ప్రసాదరావు నగేష్ కొల్లా రాంబాబు శివశంకర్ కొప్పురావు శబరి నాథ్ కాజా సైదారావు తెల్లాకుల సందీప్ మిట్టపల్లి విజయ్ గజ్జల భాస్కర్ మిట్టపల్లి నరసింహారావు డోకుపర్తి మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రేగా కు మాతృవియోగం ... మాజీ ఎంపీ నామ సంతాపం..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 9 (అక్షరంన్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ మాజీ విప్ రేగా కాంతారావు మాతృమూర్తి నర్సమ్మ బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆమె మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. రేగా మాతృమూర్తి మృతి విషయం తెలిసి దిగ్భ్రాంతి చెందానన్నారు. రేగా కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. నర్సమ్మ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ రేగా కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**- టిఆర్పిపిటిటియు యూనియన్ జిల్లా అధ్యక్షులు షేక్ మీరా సాహెబ్ (పాషా)**




**కరీంనగర్, తిమ్మాపూర్ జులై 09 అక్షరం న్యూస్**

కరీంనగర్ జిల్లాకేంద్రంలోని గీతాభవన్ చౌరస్తా వద్ద మోటర్ వెహికల్ అక్ట్ 2019ను రద్దు చేయాలని కోరుతూ టిఆర్పిపిటియు ఆధ్వర్యంలో బుధవారం క్యాబ్ డ్రైవర్ లు నిరసను చేపట్టి ర్యాలీ నిర్వహించారు. టిఆర్పిపిటిటియు యూనియన్ జిల్లా అధ్యక్షులు షేక్ మీరా సాహెబ్ ( పాషా ) మాట్లాడుతూ..... వేలాది మంది కార్మికుల బలిదానాలతో సాధించుకున్న 29 లేబర్ కోడ్ చట్టాలను కాలరాసి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేసి పాత లేబర్ చట్టాలను పునరుద్దరించాలని కోరారు. 2019 మోటార్ వెహికల్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకుని, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ పథకాలను కేటాయించి డ్రైవర్ లను గిగ్ కార్మికులతో కలపకుండా ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించి జిఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. క్యాబ్ డ్రైవర్లకు పార్కింగ్ స్థలాలు కేటాయించి పెంచిన క్వార్టర్ టాక్స్ లు, గ్రీన్ టాక్స్ లు, ఇన్సూరెన్స్ ఛార్జ్ లు తగ్గించాలనే ప్రదాన డిమాండ్లతో సమ్మెను చేపట్టామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటించే వరకు ఉద్యమాన్ని దశలవారీగా ఉదృతం చేసి కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ట్రెజరర్ కార్తీక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి భార్గవ గోపాల్, నాయకులు మామిడిపెల్లి రమేష్, తాటి చర్ల రవి, జెల్లా గోవర్ధన్ మానకొండూర్ మండల అధ్యక్షులు పవన్, సభ్యులు వరుకొలు రవి, కోడూరి శ్రీధర్, శ్రీరామ్ సంపత్, శ్రవణ్, మోహన్ క్యాబ్ డ్రైవర్ లు పాల్గొన్నారు.

## కార్మికులను కట్టు బానిసలు చేసే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి...

**రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్**

**టి యు సి ఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు..**

**జిల్లా కమిటీ సభ్యులు మద్దోజ్ శ్రావణ్ కుమార్**





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 9 /తల్లాడ (అక్షరంన్యూస్)**

కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు కనుగుణంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడలు రద్దు చేయాలని కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బిజెపి ప్రభుత్వం మొండి వైఖరి నశించాలని తదితర డిమాండ్స్ తో కార్మిక సంఘాల ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం తల్లాడ పట్టణంలో మహా కార్మిక ప్రదర్శన నిర్వహించిన అనంతరం బస్టాండ్ దగ్గర సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు అధ్యక్షతన జరిగిన సభలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ టి యు సి ఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు మద్దోజ్ శ్రావణ్ కుమార్ . మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కనీస వేతనాలు నెల 26,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అదే విధంగా మోడీ ప్రభుత్వం నేషనల్ ఫ్లోర్ మినిమం వేసును రోజుకు 178 రూపాలుగా నిర్ణయించి కార్మిక ద్రోహానికి పాల్పడింది ఈ లేబర్ కోళ్లలో కనీస వేతన నిర్ధారణ బోనస్ ఫార్ములా ఓవర్ టైం అలవెన్స్ ఇన్స్టిట్యూట్ వంటివి నీరుగార్చబడ్డాయి, కట్టు బానిసలుగా తయారు చేసేటటువంటి నాలుగు లేబర్ కోడ్స్ లు రద్దు చేయాలని, కనీస పెన్షన్ 9000 రూపాయలు అమలు చేయాలని సామాజిక భద్రత కోడు అమలు వల్ల ఉద్యోగులు పొందే ఈపీఎఫ్ కంట్రిబ్యూషన్ 12 నుండి 10 శాతానికి తగ్గిపోతుంది ఈ కోడు అమలయితే భవిష్యత్తులో ఈపీఎఫ్ సౌకర్యం తొలగించడమే కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేసే గ్రామపంచాయతీ వర్కర్స్, స్కీం వర్కర్స్ అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం లేబర్ డిపార్ట్మెంట్ స్వయంగా నిర్వహిస్తున్న నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్టులో పని చేస్తున్న టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందికి ఈపీఎఫ్ ఈఎస్ఐలు ఈ కోడ్ అనుమతించకపోవడం చాలా అన్యాయం యాజమాన్యాల ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ప్రయోజనాల కోసమే ఈఎస్ఐ ను బలహీనపరుస్తున్నాయి ఇలాంటి కోడును వెంటనే రద్దు చేయాలని, రైతు రుణాలు మాఫీ చేసి కనీస పంటల మద్దతు ధర చట్టాన్ని అమలు చేయాలని, తదితర సమస్యల పరిష్కారానికి కార్మిక వర్గం పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా సిపిఐ మండల కార్యదర్శి ఓర్సు రమేష్ నాయకులు నల్లమోతు మోహన్ రావు పులి కృష్ణయ్య కళ్యాణ వెంకటేశ్వర్లు సత్తెనపల్లి నరేష్ ఆదూరి జీవరత్నం చల్లా నాగేశ్వరరావు పులి వెంకట నరసయ్య (సిపిఎం) సిహెచ్ నరేష్ సిహెచ్ రాఘవ వెంకటేశ్వర్లు డి రమణ రాఘవ పిచ్చయ్య నాగేశ్వరరావు వెంకటేష్ (టి యు సి ఐ) నల్లమోతు నరసరావు లక్ష్మి పద్మ ఎంకమ్మ (సిపిఐ) ఆశ వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు తాళరాణి గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు సంఘసాని హరి వేలాద్రిహమాలీ సంఘం నాయకులు గుడిపల్లి కృష్ణయ్య ప్రసాద్ రామారావు నారాయణ తదితరులు పాల్గొన్నారు

# యువతకు స్వయం ఉపాధి...

**ఆరోగ్య మిత్ర డిజిటల్ కోఆర్డినేటర్ ఉద్యోగ అవకాశాలు వినియోగించుకోవాలి...**

**టీం గరుడ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఆరోగ్య మిత్ర డిజిటల్ హెల్త్ కోఆర్డినేటర్ ఉపాధి అవకాశాలు ..**

**పోస్టర్ను ఆవిష్కరించిన.. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్**

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 9 /వైరా (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిరుద్యోగ యువ కు ఐదు వేల మందికి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించి యువతను వారి వృత్తి లో స్థిరపడి వారిని ఉన్నత స్థాయికి చేర్చాలనే లక్ష్యంలో భాగంగా టీం గరుడ స్వచంధ సంస్థ సహకారంతో ఆరోగ్యమిత్ర డిజిటల్ హెల్త్ కోఆర్డినేటర్ ఉపాధి అవకాశాలు 150 మందికి వైరా నియోజకవర్గంలో యువతకు ఉద్యోగ అవకాశాలు అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఈ అవకాశాల ద్వారా నిరుద్యోగ యువతను కేవలం ఉద్యోగార్థులుగా కాకుండా స్వయం ఉపాధి కలిగిన ఆరోగ్య రంగంలో ఉన్నతదిశలో అభివృద్ధి చెందే ఎంటర్ప్రెన్యూలుగా మార్చే లక్ష్యం వినియోగించుకోవాలని తెలిపారు. సంస్థ నిర్వాహకులు డాక్టర్ బి నరేష్ మేనేజర్ నరసింహారావు మాట్లాడుతూ..స్థానికంగా గ్రామంలోనే పని చేసే స్వయం ఉపాధి అవకాశాలు..పూర్తి శిక్షణ, సాంకేతిక మద్దతుతో కూడిన సురక్షిత ఆరోగ్య వ్యాపారంసొంత శ్రమతో ఆదాయం కలిగించే స్థిరమైన ఉపాధి. ఆరోగ్య రంగంలో సేవ చేస్తూనే ఆర్థికంగా ఎదగవచ్చని తెలిపారు కావలసిన విద్యార్హతలు

ఫార్మసీ, పారామెడికల్, నర్సింగ్ లేదా ఏదైనా డిగ్రీ.సమ భావన సంఘ సభ్యులు లేదా వారి కుటుంబ సభ్యులకు ప్రాధాన్యం ఇవ్వబడును18 -50 సంవత్సరాలు. నియోజక వర్గం నివాసం కలిగిన వారు. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ యూనిట్ కాస్ట్ : 50000 రూపాయలు.ఆరోగ్య సేవలు డిజిటల్ హెల్త్ సెంటర్ ద్వారా అందిస్తూ నెలకు 20000 నుండి 30000వేల వరకు పొందే అవకాశం. ఉందని తెలిపారు అర్హత కలిగిన వారికి రుణ సదుపాయం అందిస్తామని తెలిపారు దరఖాస్తులు వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ 15 జూలై వరకు నమోదు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులకు 7799111547, 7799111548ఈ గొప్ప అవకాశాన్ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆశయంతో ఆరోగ్యమిత్ర సంస్థ అందిస్తున్నది. మండలంలోని, గ్రామంలోని యువతను ప్రోత్సహించి, వారు ఈ దిశగా అడుగులు వేయాలనేలా చేయగలరని కోరారు మీ ప్రోత్సాహం వల్ల ఒక యువతే కాదు, ఒక కుటుంబం, ఒక సమాజం అభివృద్ధి చెందుతుంది.స్వయం ఉపాధి ద్వారా యువతను యువ్శక్తిగా తీర్చిదిద్దడంలో మీరు భాగస్వాములు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజర్ నరసింహారావు వైరా ఎస్సై పి రామారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరంపల్లి రామారావు వైరా పట్టణ అధ్యక్షుడు ఏదునూరు సీతారాములు పాలేటి నరసింహారావు కోసూరి శ్రీనివాసరావు రాజశేఖర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి యువజన నాయకులు కృషి చేయాలి

**నియోజకవర్గకాంగ్రెస్ పార్టీయువజన అధ్య క్షుడు: సర్దార్ నాయక్**




**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూలై 9/అక్షరం న్యూస్:**

యూత్ కాంగ్రెస్ నాయకులు సమ న్వయంతో పనిచేసి రాబోయే స్థానిక సంస్థ లు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు సర్దార్ నాయక్ అన్నా రుబుధవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యువజన కాంగ్రెస్ నియో జకవర్గ అధ్యక్షుడు సర్దార్ నాయక్ అధ్యక్ష తన ఎల్లారెడ్డి నియోజకవర్గ యువజన స మావేశం నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కామారెడ్డి జిల్లా ఇంచార్జి సాయిబాబా కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి భర త్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎ న్నికలను దృష్టిలో పెట్టుకుని యువజన నాయకులు కలిసికట్టుగా గ్రామాల్లో కాంగ్రె స్ పార్టీని మరింత బలోపేతం చేయాలన్నా రు ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే బాధ్యత యువజన నాయకుల పై ఉందన్నారుస్థానిక ఎమ్మెల్యే మదన్ మో హన్ రావు చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు అర్థ రహిత ఆరోపణలను చేస్తున్నారని వాటిని తిప్పికొట్టే బాధ్యత యువజన కాంగ్రెస్ బు జస్కందాల పైన వేసుకుని పని చేయాలని కోరారురాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రాజీవ్ యువ వికాస పథకాన్ని ఇందిరమ్మ ఇండ్లు ఉచిత కరెంట్ ప్రజలకు రేషన్ ద్వా రా అందుతున్న సన్న బియ్యం మహిళల కు ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక ప్రభుత్వ పథకాలు అమలు చేసి పేద ప్రజ లకు అండగా నిలుస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇం చార్జ్ అబ్బు అజీమ్ జిల్లా ప్రధాన కార్యద ర్శిలు అన్వేష్ రావు యోగేష్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గులాం హుస్సేన్ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ గౌడ్ వివిధ మండలాల అధ్యక్షులు అఖిల్ గణేష్ రామ కృష్ణ గౌడ్ బైరం శ్యాంబాబు శ్రీరామ్ గౌడ్ ఎ ల్లారెడ్డి పట్టణ అధ్యక్షుడు మంచం సిద్దు త దితరులు పాల్గొన్నారు

## 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకరణ నిలిపివేయాలి అని వినతి పత్రం



**ఓదెల/ పెద్దపల్లి జూలై 09(అక్షరం న్యూస్)**

సిఐటియు ఓదెల మండల కమిటీ ఆధ్వర్యంలో ఓదెల తహశీల్దార్ కి ఏతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జిల్లెల్ల ప్రశాంత్ మాట్లాడుతూకేంద్ర లో బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని 29 కార్మిక చట్టాలను పునర్దురించాలని, కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించడానికి, కార్మికులకు నష్టం చేసి, పెట్టుబడిదారులకు, యాజమాన్యాలకు లాభం చేసే 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలనిప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలిపి వేయాలని అన్నారు అదేవిధంగా, కార్మికులందరికి కనీస వేతనం నెలకు 26 వేలు నిర్ణయించి ఇవ్వాలని తదితర డిమాండ్స్ కేంద్ర, రాష్ట్ర కార్మిక, ఉద్యోగ సంఘాలు దేశవ్యాప్త సమ్మె పిలుపునిచ్చాయి అందులో భాగంగా బుధవారం మన మండలంలోని వివిధ రంగాల కార్మికులం సమ్మెలో పాల్గొని మండల తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని కార్మిక డిమాండ్లు సమస్యలు ప్రభుత్వానికి నివేదించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. డిమాండ్లు: 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి, 29 పాత కార్మిక చట్టాలను పునఃపరిశీలించాలి. 2. కనీస వేతనం నెలకు 26 వేలుగా నిర్ణయించి ఇవ్వాలి. 3. రాష్ట్ర ప్రభుత్వం 8 నుండి 10 గం?ల పనిగంటలు పెంచుతూ జారీ చేసిన 282 జి.ఓ. ను రద్దు చేయాలి. 4.గ్రామపంచాయితీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి. మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలి 5.ఆశ కార్యకర్తలకు ఫిక్స్ వేతనం ఇవ్వాలి, పని భారం తగ్గించాలి. 6.అంగన్వాడి టీచర్లను, ఆయాలను కార్మికుల చట్టాల పరిధిలో తేవాలి. 7. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి. 8. సింగరేణి, ఎన్టీపీసీ, ఎల్ఐసి, రైల్వే, బ్యాంకులు తదితర ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి. డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆకుల నరేష్ మండల ప్రధాన కార్యదర్శి నాగయ్య సదానందం సారయ్య జకిల్ సరితా స్వరూప తిరుపతి మొగిలి తోపాటు వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు ఆశా వర్కర్లు ఇతర కార్మికులు పాల్గొన్నారు



# పనీర్ గోల్కొండ







ప్యాన్‌లో పనీర్ క్యూబ్స్ వేసి అందులోకి పచ్చిమిర్చి పేస్ట్, అల్లం-వెల్లుల్లి పేస్ట్, నిమ్మరసం, గరం మసాలా పౌడర్, కొత్తిమీర, పెరుగు, ఉప్పు కలిపి మారినేట్ చేసుకోవాలి.

పనీర్ గోల్కొండ

కావాలసిన పదార్థాలు: పనీర్- 500 గ్రాములు(2 ఇంచ్ క్యూబ్స్‌గా కట్ చేసుకోవాలి), పచ్చిమిర్చి పేస్ట్- 1 టీస్పూన్(సుమారు ఆరేడు పచ్చిమిర్చి తీసుకుంటే సరి), అల్లం, వెల్లుల్లి పేస్ట్- 1 టీస్పూన్, నిమ్మరసం- 1 టీస్పూన్, గరం మసాలా పౌడర్- 1 టీస్పూన్, పెరుగు- అరకప్పు, తాజా కొత్తిమీర ఆకులు- అరకప్పు, ఉప్పు- రుచికి తగినంత, క్రీమ్- గార్నిషకోసం, వెన్న- గార్నిషింగ్‌కి సరిపడ

తయారీ విధానం: ప్యాన్‌లో పనీర్ క్యూబ్స్ వేసి అందులోకి పచ్చిమిర్చి పేస్ట్, అల్లం-వెల్లుల్లి పేస్ట్, నిమ్మరసం, గరం మసాలా పౌడర్, కొత్తిమీర, పెరుగు, ఉప్పు కలిపి మారినేట్ చేసుకోవాలి. మిశ్రమం అంతా పట్టేంత వరకూ ఉంచి వీటిని స్కీవర్స్‌కి గుచ్చాలి. వీటిని మట్టి ఓవెన్ మీద కుక్ చేయాలి. ఆ తర్వాత పన్నీర్ ముక్కలను వెన్న తర్వాత క్రీమ్‌తో బ్రష్ చేయాలి. చపాతిలోకి తినొచ్చు. లేదా స్నాక్‌లా పనీర్ ముక్కలను లాగించేయచ్చు.

# సుప్పులు - చక్కిలాలు



శ్రీకాకుళం ప్రాంతంలో చక్కిలాల్ని సుప్పులు అంటారని బూదరాజు రాధాకృష్ణ రాశారు. బహుశా చుట్టులు అనే అర్థంలో ఈ సుప్పులు ఏర్పడి ఉండొచ్చు.చక్కిలాలు, జంతికలు జంటకవుల్లాంటివి."తనకుగల్గు పెక్కు తప్పులు నుండగా/ ఓగు నేర మెంచు నొరులగాంచి /చక్కిలంబు గాంచి జంతిక నగినట్లు" అని వేమన పద్యం ప్రసిద్ధమే! చక్కిలానికి వంపులున్నాయని జంతిక నవ్విందిట. ఒక ప్రాంతం మాండలికాన్ని ఇంకో ప్రాంతం వారు హేళన చేయటం లాంటిదే ఇది. తమ మాండలికాల్ని రచయితలు సందర్భానుసారం ప్రయోగిస్తుంటే, ఇతర ప్రాంతీయులకూ అవి తెలుస్తాయి. తద్వారా భాషా గౌరవం పెరుగుతుంది.%"చక్కిల మనఁగను శష్కులి విలసిల్లు" - చక్కిలం అంటే, పిండి మెలిపెట్టి చేసే భక్ష్య విశేషం అని, దీన్ని సంస్కృతంలో శష్కులి అంటారని, సారెసత్తులు, జంతికలు, మణుగుబూలు ఒకటే నని అచ్చతెలుగు కోశం పేర్కొంది. ఈ శష్కులినే 'చక్కిలాల గిద్ద'లనే యంత్రంలో పెట్టి వత్తితే అవి జంతికలు. 'యంత్రిక' ప్రాకృత భాషలో 'జంతి ఆ' తెలుగు లో జంతిక అయ్యిందన్నారు పండితులు.శ్రీనాథుడు హరవిలాసంలో "...కుడుములు లడ్డువంబులు చక్కిలాలు మోరుండలు ఖండంబు చలిమిడీ మండపప్పు" అంటూ చక్కిలాల్ని ప్రస్తావించాడు. గుండ్రంగా చేత్తో మెలితిప్పి చుడతారు కాబట్టి చక్రాలు - చక్కిలాలు సక్కిలాలు సకినాలుగా ఇవి తెలుగునాట ప్రసిద్ధి పొందాయి. సకినాల తయారీకి తెలంగాణాలో ప్రత్యేకత ఉంది. బియ్యప్పిండి, నువ్వులు, వాము, ఉప్పు కలిపి ముద్దగా చేస్తారు. కొద్దిగా పిండిని చేతుల్లోకి తీసుకొని నేర్పుగా గుండ్రంగా చుడతారు. "అరిశలు గాజాగాయలు చంద్రకాంతలూ - జంతిక చుట్టులు - జవుటులప్పాలూ - జిల్లెడగాయలూ - వల్లంకి మడుపులూ - కల కండ బూరెలూ - కజ్జముంద్రాళ్లూ" అంటూ 1910లో శ్రీ త్యాడ పూషవాడ్వీరవ భూవల్లభ కవి 'వెంకటేశ్వర పద ప్రార్థన' గ్రంథంలో స్వామికి పెట్టే నైవేద్యాలు అనేకం ప్రస్తావిం చాడు. ఇందులో జంతిక చుట్టులతో పాటు 'వల్లంకి మడుపు'ల్ని ప్రస్తావించాడు. చేత్తో వంకీలుగా చుట్టి తయారు చేసే సకినాలే ఇవి కావచ్చు. సకినాలు చుట్టే కళలో నేర్పరులకు తెలంగాణా సమాజంలో గౌరవం ఉంది.జంతికలు వత్తే గిద్దల్ని కారాచాచ, కారాల చిట్టి, కారాసు, పూసగొట్టం, మడుగు బూల గిద్దె, మునుగుబుల్లు చిట్లు, మురుకు అచ్చు, లంక శేగుల పీట, వాంపొళ్లు, సేవుపీట, సొండిగల అచ్చు, సొలిగ ఇలా పిలుస్తారు. ఈ పేర్లను బట్టి చక్కిలాలను కారంచుట్లు, కారప్పూస, మడుగుబూలు, మునుగుబూలు, లంకశేగులు, వాంపొళ్లు, సొండిగలు, సేవెలు, సోలిగలు ఇలా పిలుస్తారని అర్థం అవుతోంది. ఈ తెలుగు పేర్లన్నీ అదృశ్యం అయ్యాయంటే, ఆ మేరకు భాష మరణించిందని అర్థం.చక్కిలాలు లేదా జంతికల ముక్కల్ని కారాలు, కారాసులు, మురుకులు అంటారు. తెలుగులో 'మురు' అంటే తునక. ఈ మురుకులకు బెల్లం పాకం పట్టిస్తే మనో హరాలు అనీ, ముద్దగా చేస్తే పూసమిఠాయి అనీ, లడ్డూ కడితే పూసలడ్డూ అనీ పిలుస్తారు. "మెఱసి యట్టుగ మీఁది చక్కిలాలు వెఱఁజి కైకొనె వీఁడె కదె / కఱమి కఱమి మనలు గంపల నురుగులు యెఱిఁగి దొంగెలెయీతఁడె కదవె" అనీ, "చక్కిలాలు నురుగులు జలజల రాలగాను / వుక్కుమీరి కొట్టి గృష్ణుడుట్లెల్లాను" అనీ అన్నమయ్య చక్కిలాల్ని ప్రస్తావించాడు. అన్నమయ్య కుమారుడు పెదతిరుమలయ్య "సతుల పెద్ద కొప్పులు చక్కిలాల గంప"లన్నాడు. చక్కిలాలు, సకినాలు, సుప్పులు మూడు ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తూ, మన హస్తకళా నైపుణ్యానికి చిహ్నంగా ఉంటే, జంతికలు యాంత్రిక కళానైపుణ్యానికి చిహ్నంగా మొత్తం తెలుగు జాతికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి.

# గుడ్లు ఆరోగ్యమే కాదు.. రుచికరం కూడా.. గుడ్లతో యూనిక్ రెసిపీస్..



కొందరు గుడ్లను తినేందుకు ఇష్టపడరు. కేలరీలకు భయపడుతుంటారు. ఒక గుడ్డులో 78 కేలరీలు.. అంటే సుమారు 6 గ్రాముల ప్రోటీన్ ఉంటాయి. ఇది కండర బలంగా తయారు కావడానకి ఉపయోగపడుతుంటాయి.తక్కువ సమయంలో తయారు చేయగల కొన్ని సూపర్ ఈజీ గుడ్డు వంటకాలు ఎలా చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం..క్లాసిక్ గిలకొట్టిన గుడ్లు: క్లాసిక్ గిలకొట్టిన గుడ్డు చేయడానికి, మీకు 1 పెద్ద గుడ్డు, 1/2 గుడ్డు తెలుపు, 1 స్పూన్ అదనపు పచ్చి ఆలివ్ నూనె, 4 వెల్లుల్లి లవంగాలు, 2 పచ్చి మిరపకాయలు, ఉప్పు, మిరియాలు అవసరం. పాన్ వేడి చేసి, నూనె వేసి, అందులో కొన్ని వెల్లుల్లి , పచ్చి మిరపకాయలు వేసి.. గుడ్డు పగలగొట్టి, గుడ్డులోని తెల్లసొనతోపాటు ఉప్పు, మిరియాలు జోడించండి. దీన్ని బాగా ఉడికించి ఆనందించండి. ఈ వంటకం 170 కేలరీలను కలిగి ఉంటుంది.గిలకొట్టిన గుడ్లు: ఈ గుడ్డు వంటకాన్ని సులభంగా తయారు చేయవచ్చు, కేవలం ఒక ఉడికించిన గుడ్డు తీసుకోండి. ఒక గిన్నెలో పచ్చసొనను వేరు చేసి, తరిగిన క్యాప్సికమ్, పచ్చిమిర్చి, ఉల్లిపాయ, వెల్లుల్లి పొడి, ఉప్పు, రెడ్ క్యాప్సికమ్ జోడించండి. క్రీమీ టచ్ ఇవ్వడానికి, 1 టేబుల్ స్పూన్ తక్కువ ఫ్యాట్ ఫ్రెష్ క్రీమ్ జోడించండి, బాగా కొట్టండి. గుడ్డులోని తెల్లసొనను పూరించండి, పచ్చి కొత్తిమీర , రెడ్ క్యాప్సికమ్ వేసి ఆస్వాదించండి.టమోటా గుడ్లు: ఈ శీఘ్ర వంటకం చేయడానికి, ఒక పాన్ తీసుకొని దానిపై తక్కువ కొవ్వు ఉన్న వెన్నని పూయండి, తరిగిన టమోటాలు వేసి, ఫ్లిప్ చేసి 2 నిమిషాలు అధిక మంట మీద ఉడికించాలి. టమోటాలు ఉడికిన తర్వాత, కొట్టిన గుడ్డును టమోటాలు , కూరగాయలపై పోయాలి, ఉప్పు, మిరియాలు చల్లుకోండి. ఒక మూతతో కప్పి, ఒక నిమిషం ఉడికించి, మీకు ఇష్టమైన పానీయంతో ఆస్వాదించండి. మీరు దానిని కొన్ని పనీర్ ముక్కలతో కూడా టాప్ చేయవచ్చు. ఎగ్ వైట్స్ చాట్: 3 గుడ్డు తెల్లసొన, 1/2 కప్పు ఉడికించిన చిక్‌పీస్, కొన్ని ఉల్లిపాయలు, కొన్ని టమోటాలు, 1 టేబుల్ స్పూన్ తడిసిన పెరుగు.. 1 టేబుల్ స్పూన్ గ్రీన్ చట్నీతో ఒక సాధారణ దేశీ చాట్ సిద్ధం చేయండి. గుడ్డులోని తెల్లసొన, కూరగాయలు, చిక్‌పీస్‌ని వేసుకోండి. పెరుగు, గ్రీన్ చట్నీ జోడించండి. కొత్తిమీర తరుగుతో అలంకరించి సర్వ్ చేసి ఆనందించండి.





# వంకాయ కొత్తిమీర కారం కూర

వంకాయలు లేతవి- ఎనిమిది, కొత్తిమీర- ఓ కట్ట, పచ్చిమిర్చి- 8, పసుపు- చిటికెడు, నూనె, ఉప్పు- తగినంత.

వంకాయ కొత్తిమీర కారం కూర

కావలసిన పదార్థాలు: వంకాయలు లేతవి- ఎనిమిది, కొత్తిమీర- ఓ కట్ట, పచ్చిమిర్చి- 8, పసుపు- చిటికెడు, నూనె, ఉప్పు- తగినంత.

**తయారుచేసే విధానం:** వంకాయల్ని గుత్తులుగా కట్ చేసి ఉప్పు వేసిన నీళ్లలో వెయ్యాలి. కొత్తిమీర, ఉప్పు, పచ్చిమిర్చి కలిపి మెత్తగా నూరుకోవాలి. వంకాయగుత్తుల్లో ఈ కొత్తిమీర కారం నిండుగా కూరి పక్కన పెట్టుకోవాలి. ఓ పాన్‌లో నూనెవేసి కాగాక ఒక్కో వంకాయని వేసి సన్నని సెగమీద మగ్గనివ్వాలి. ఈ కూర చల్లారితే చాలా రుచిగా ఉంటుంది.

# నెయ్యిలో వేయించి తింటే రోగాలు మాయం..

నెయ్యిలో వేయించిన మెంతికూరను పాలలో కలిపి తీసుకుంటే పోషకాహారం పెరుగుతుంది. దీన్ని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు నయమవుతాయి. అవేంటో తెలుసుకుందాం..పాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ప్రతి ఒక్కరూ రోజుకు ఒక గ్లాసు పాలు తాగితే ఆరోగ్యంగా ఉంటారు. పాలను ఎక్కువగా ఉదయం తీసుకుంటారు. అల్పాహారంతో పాటు పాలు తాగడం వల్ల రోజంతా మీ శరీరానికి శక్తి లభిస్తుంది. అయితే, ఈ పాలలో నెయ్యిలో వేయించిన మెంతికూర కలిపి తీసుకుంటే పోషకాహారం మరింత పెరుగుతుంది. దీన్ని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు నయమవుతాయి.మెంతికూరను నెయ్యిలో వేయించి పాలతో కలిపి తీసుకుంటే మలబద్ధకం తొలగిపోతుంది. అంతేకాకుండా ఇది వాపును తగ్గించడంతోపాటు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మెంతికూరను నెయ్యి, పాలలో వేయించి ఖాళీ కడుపుతో తింటే బరువు తగ్గుతారు. ఉదయాన్నే వీటిని తీసుకోవడం వల్ల గంటల తరబడి పొట్ట నిండుగా ఉంటుంది కాబట్టి రోజంతా మీ ఆకలిని అదుపులో ఉంచుతుంది.మెంతికూరలో కరిగే ఫైబర్ ఉంటుంది. ఇది బ్లడ్ షుగర్ ని నియంత్రిస్తుంది. ఈ కాంబినేషన్ డయాబెటిక్ పేషెంట్లకు చాలా మేలు చేస్తుంది. మెంతికూర వల్ల చర్మం దృఢంగా ఉండి జుట్టు పెరుగుదలకు తోడ్పడుతుంది. పాలు, మెంతికూరల కలయిక చర్మానికి పోషణనిచ్చి పొడిబారకుండా చేస్తుంది.మెంతులు కూడా యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. నెయ్యిలో వేయించిన పెసరపప్పును పాలతో కలిపి తీసుకుంటే కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి. మెంతులు ప్రోటీన్, ఫైబర్, విటమిన్ %దీ%6 వంటి పోషకాలను కలిగి ఉంటాయి. ఇవి తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఈ మిశ్రమాన్ని తాగడం వల్ల చర్మం, జుట్టుకు అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయి.

# హైదరాబాదీ చికెన్ గ్రేవీ



కావలసిన పదార్థాలు: చికెన్ - 1.25 కేజీలు, నిమ్మరసం - ఒక టేబుల్ స్పూను, ఉప్పు - రుచికి, కారం - 1.5 టేబుల్ స్పూన్లు, పసుపు - ఒక టీ స్పూను, అల్లం వెల్లుల్లి పేస్టు - 2 టేబుల్ స్పూన్లు, పెరుగు - ఒక కప్పు, నూనె - పావు కప్పు, సాజీరా - అరటీ స్పూను, యాలకులు - 4, లవంగాలు - 5, దాల్చిన చెక్క - రెండంగుళాలు, నూనెలో వేగించిన ఉల్లితరుగు - అరకప్పు, మిరియాల పొడి - ఒక టీ స్పూను, కొత్తిమీర - గుప్పెడు, పచ్చిమిర్చి -

హైదరాబాదీ చికెన్ గ్రేవీ

కావలసిన పదార్థాలు: చికెన్ - 1.25 కేజీలు, నిమ్మరసం - ఒక టేబుల్ స్పూను, ఉప్పు - రుచికి, కారం - 1.5 టేబుల్ స్పూన్లు, పసుపు - ఒక టీ స్పూను, అల్లం వెల్లుల్లి పేస్టు - 2 టేబుల్ స్పూన్లు, పెరుగు - ఒక కప్పు, నూనె - పావు కప్పు, సాజీరా - అరటీ స్పూను, యాలకులు - 4, లవంగాలు - 5, దాల్చిన చెక్క - రెండంగుళాలు, నూనెలో వేగించిన ఉల్లితరుగు - అరకప్పు, మిరియాల పొడి - ఒక టీ స్పూను, కొత్తిమీర - గుప్పెడు, పచ్చిమిర్చి -తయారుచేసే విధానం: శుభ్రం చేసిన చికెన్‌లో నిమ్మరసం, ఉప్పు, కారం, పసుపు, అల్లం వెల్లుల్లి, పెరుగు (పుల్లగా ఉండరాదు) వేసి బాగా కలిపి కనీసం రెండు గంటలు పక్కనుంచాలి. తర్వాత కడాయిలో నూనె వేసి సాజీరా, యాలకులు, లవంగాలు, చెక్క వేగించి చికెన్ కలిపి రెండు నిమిషాల తర్వాత అరకప్పు నీరు పోసి మూతపెట్టి మీడియం మంటపై చికెన్ 80 శాతం ఉడికించాలి. తర్వాత ఉల్లితరుగు కలిపి మరో 10 నిమిషాలు ఉంచాలి. ఇప్పుడు మిరియాల పొడి, కొత్తిమీర, పచ్చిమిర్చి చీలికలు వేసి గ్రేవీ పూర్తిగా చిక్కబడిన తర్వాత దించి సర్వ్ చేయాలి. అటు బగారా రైస్, ఇటు చపాతీల్లోకి కూడా ఈ గ్రేవీ చాలా బాగుంటుంది.

## తహసీల్దార్ ఆఫీస్ మూల వద్ద ప్రమాద సూచిక బోర్డు లేకుండానే సెంట్రల్ లైటింగ్ రోడ్డు వెడల్పు

**దగ్గర దాకా వస్తే గాని ఏర్పడని రోడ్డు వెడల్పు, గుంత**



చొప్పదండి /కరీంనగర్, జులై 09 (అక్షరం న్యూస్)

చొప్పదండి మండలంలో ప్రధాన రహదారి పై తహసీల్దార్ ఆఫీస్ మూల వద్ద ప్రమాద సూచికలు లేకుండానే సెంట్రల్ లైటింగ్ పనులలో భాగంగా రోడ్డు వెడల్పు కార్యక్రమంని చేస్తున్నారు

ప్రమాద సూచిక, బోర్డు, బోర్డు తో పాటు చుట్టూ ఎటువంటి రిబ్బన్ లేకుండా రహదారి పక్కన గుంత, రోడ్డు వెడల్పు చేయటం, గుంత తవ్వటం వలన వాహనాలు అక్కడికి వచ్చే వరకు ఏర్పడక పోవటం వలన ప్రమాదాలు జరిగే అవకాశం వుంది.అలాగే ఇక్కడ నుండే తహసీల్దార్ ఆఫీస్ కి, పోలీసు స్టేషన్ కి, ఎంపీడీఓ ఆఫీస్ కి, హాస్పిటల్ కి నిత్యం వందలాది మంది ప్రజలు, అలాగే అధికారులు ఇక్కడి నుండే వెళ్తుంటారు.

కావున ఇక్కడ రోడ్డు వెడల్పు జరిగే ప్రదేశం లో, పైవు ని మరమ్మత్తు చేసే ప్రదేశం లో హెచ్చరిక బోర్డుని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు

## ఐకేపీ మహిళా శక్తి మండల ప్రత్యేక సమావేశం



చొప్పదండి/ కరీంనగర్,జులై 09 (అక్షరం న్యూస్)

చొప్పదండి మండలం లో ఇందిర మహిళా శక్తి సంబరాలలో భాగంగా ప్రత్యేక మండల సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో గత సంవత్సరం ప్రగతి,ఈ సంవత్సరం ప్రణాళికలు గురించి చర్చించారు. ఈ సమావేశానికి ఎడీఆర్డీవో రవి కుమార్, డీపీఎం వేణుగోపాల్ , ఏపీఎం నర్మద, ఏపీఎం రాజేష్, సీసీలు, స్టాఫ్, ఎమ్ఎస్ ఓబీ ఈశీఎస్ హాజరు అయినారు.

## ఐకేపీ కార్యాలయంలో మహిళా శక్తి సంబరాలు



చొప్పదండి/ కరీంనగర్, జులై 09 (అక్షరం న్యూస్)

ఇందిర మహిళా శక్తి సంబరాలు లో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు మండల సమాఖ్యలో లో మండల సమాఖ్య అధ్యక్షురాలు.సౌమ్య,ఏపీఎం నర్మద సన్మానం చేయడం చేశారు.మండలం లో కుర్మపల్లి గ్రామం లో అత్యధికంగా వరిధాన్యం కొనుగోలు చేసినందుకు కమిటీ సభ్యులు అయిన అపర్ణ ని సన్మానం చేశారు.మండలం లో అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా రెవెల్లి గ్రామం లో పాఠశాల లో 5లక్షల ద్వారా పాఠశాల కమిటి మెంబర్ అయిన సునన్యను పాఠశాలలో అభివృధి కార్యక్రమాలు చేయడం జరిగిందని సన్మానం చేశారు.స్కూల్ యూనిఫామ్ లో స్టిచింగ్ లో అత్యధికంగా యూనిఫామ్ కుట్టించనందుకు గాను భూపాలపట్నం లావణ్య కు సన్మానం చేశారు.

## బిల్డర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి..

- ఏకగ్రీవంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు..
- మంత్రి పొంగులేటి ఆశీస్సులు, దయాకర్ రెడ్డి సహకారంతో పదవి వరించిందని వెల్లడి..





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 9 (అక్షరంన్యూస్)

ఖమ్మం : ఖమ్మం బిల్డర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి యూత్ (పీఎస్ఆర్ యూత్) నాయకుడు తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి (రాజా) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండురోజుల క్రితం జరిగిన కమిటీ సమావేశంలో నూతన అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ఉపాధ్యక్షులు, ఇతర కార్యవర్గ సభ్యుల ఎంపిక ప్రక్రియ జరిగింది. ఈ సందర్భంగా పొంగులేటి అనంగు అనుచరుడు తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డిని ఉపాధ్యక్షుడిగా కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. తాను దైవంగా భావించే మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి (శీనన్న) ఆశీస్సులు, క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సహకరంతోనే ఈ పదవి తనను వరించినట్లు రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సహకరించిన కమిటీ సభ్యులకు ధన్యవాదలు తెలిపారు.

# హక్కుల కోసం పోరాడి సాధించింది కమ్యూనిస్టులే..






- **వందేళ్ల పోరాట చరితను నేటి తరాలకు అందిద్దాం...**
- **వైరా మండల మహాసభలో దండి సురేష్**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 9 (అక్షరంన్యూస్)

ఖమ్మం : హక్కుల కోసం పోరాడి సాధించింది కమ్యూనిస్టులేనని కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. అధికారం లేకపోయినా ప్రజల పక్షాన నికరంగా పోరాడి సమస్యల పరిష్కారానికి కృషి చేసేది కమ్యూనిస్టులేనన్నారు. వైరా మండల సిపిఐ 17వ మహాసభ బుధవారం -మిట్టపల్లి రాఘవరావు, అమరనేని పరశురాం లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా వైరాలో జరిగింది. సభకు ముఖ్య అతిథిగా -హాజరైన సురేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం స్వాతంత్ర్యం అనంతరం ప్రజల కోసం పోరాడిన చరిత్ర సిపిఐ సొంతమన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే ఆంగ్లేయులపై తిరుగుబాటు చేసి సంపూర్ణ స్వాతంత్ర్యానికి కమ్యూనిస్టులు పిలుపునిచ్చారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో భూమి, భూక్తి, విముక్తి కోసం మహోత్తర తెలంగాణ సాయుధ పోరాటాన్ని నిర్వహించిందని ఈ పోరాటంలో నాలుగు వేల మంది అమరులు బలయ్యారని ఆయన తెలిపారు. గతంలో బ్యాంకుల జాతీయకరణ, భూ పంపిణీ లాంటి వాటిని సాధించామని ఇటీవల కాలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం. పింఛన్ల పెంపుదల సాధించడం జరిగిందన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే కార్మికులకు, కర్షకులకు హక్కులు సాధించబడ్డాయన్నారు. వందేళ్ల పోరాట క్రమంలో చారిత్రిక పోరాటాలకు నాయకత్వం వహించిన కమ్యూనిస్టు పార్టీకి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా గణనీయమైన బలం కలిగి అటు బిజెపి మతతత్వానికి ఇటు బూర్జువా పార్టీల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం సాగిస్తుందని సురేష్ తెలిపారు. బిజెపి పాలనలో ఆర్థిక పరిస్థితులు దిగజారి సంపద ఒక శాతం మంది వద్ద పోగుపడుతుందని ఆయన తెలిపారు. ఆర్థిక అంతరాలు పెరగడం, భవిష్యత్తులో అశాంతికి దారి తీస్తుందని సురేష్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీతో సిపిఐది ఎన్నికల అవగాహన మాత్రమేనని ప్రజలకు అమలు చేయాల్సిన




సంక్షేమ పథకాల కోసం జరిగే పోరాటంలో రాజీ లేదని ఆయన స్పష్టం చేశారు. సిపిఐ జిల్లా మహాసభలు 19, 20 తేదీల్లో మధిరలో జరగనున్నాయని 600 -మంది ప్రతినిధులు మహాసభలకు హాజరుకానున్నారని సురేష్ తెలిపారు. శత సంవత్సర ఉత్సవ ముగింపు సభ డిసెంబర్ 26న ఖమ్మంలో జరగనుందని ఈ సందర్భంగా ఐదు లక్షల మందితో ప్రదర్శన నిర్వహించనున్నామన్నారు. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, మండల కార్యదర్శి యామాల గోపాలరావు, నాయకులు గారపాటి అశోక్, కొండా రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవిడ్ రాజు తదితరులు సిపిఐలో చేరారు.

### -మండల కార్యదర్శిగా యామాల గోపాలరావు:

సిపిఐ వైరా మండల కార్యదర్శిగా యామాల గోపాలరావు మరోమారు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ వైరా మండలంలో పార్టీ విస్తృతి కోసం పని చేయనున్నామన్నారు. పార్టీ కార్యాచరణను అమలు చేస్తామని గోపాలరావు తెలిపారు. మండల సహాయ కార్యదర్శిగా వెంకట నర్సింహారావు (ముతా కొండ) ఎన్నికయ్యారు.

### అమరుల ఆశయ సాధనకు పునరంకితమవుదాం : బాగం

ప్రజల హక్కులు, స్వేచ్ఛ, సంక్షేమం కోసం పోరాడిన అమరుల ఆశయ సాధనకు పునరంకితమవుదామని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. త్యాగాల బాటలో నడిచి పేదల పక్షాన పని చేసిన ఐలూరి శ్రీనివాసరెడ్డి ధన్యుడు అన్నారు. వైరాలోని మధిర రోడ్డులో ఐలూరి శ్రీనివాసరెడ్డి స్మారక స్తూపాన్ని పునర్ నిర్మించగా బుధవారం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ ఐలూరి శ్రీనివాసరెడ్డి కమ్యూనిస్టు పార్టీలో కరుడుగట్టిన కార్యకర్తలా పని చేశారని యువజన ఉద్యమంలో కూడా మధిర డివిజన్ నాయకునిగా పని చేశారన్నారు. 30 సంవత్సరాల క్రితం విద్యుత్ షాక్ తో మరణించిన శ్రీనివాసరెడ్డి నేటికి ప్రజల మదిలో ఉన్నారన్నారు. ఆయన కుటుంబ సభ్యులు పార్టీకి అంకితమై పని చేయడం అభినందనీయమని ముఖ్యంగా శ్రీనివాసరెడ్డి తనయుడు రాకేష్ రెడ్డి తీరు అభినందనీయమన్నారు. పాలక వర్గాలు ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్నాయని ఆయన తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటమే అమరులకు మనమిచ్చే ఘన నివాళి అని హేమంతరావు తెలిపారు. స్తూప ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, మండల కార్యదర్శి యామాల గోపాలరావు, మిట్టపల్లి రాఘవరావు, ముతా కొండ, గారపాటి అశోక్, యాకూబ్ అలీ, అమరనేని పరశురాములు, రాజేష్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మనిషి లేకపోయినా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ తమ కుటుంబానికి అండగా ఉంటుంది మేనేజర్ సత్యనారాయణ




మర్పల్లి / వికారాబాద్ జులై 09(అక్షరం న్యూస్)

మృతి చెందిన కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ జీవిత బీమా చెక్కు అందజేత డివిజనల్ మేనేజర్ సత్యనారాయణ స్థానిక వివరాలలోకి వెళితే

వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం కోటి మారపల్లి గ్రామానికి చెందిన చాకలి రాజు నవంబర్ 10 .2024 రోజున ఏఐపి పాలసీ 22 వేల ఒక రూపాయి ప్రీమియం కట్టి పాలసీ తీసుకున్నాడు దురదృష్టవశాత్తు 25 .3.2025 రోజున ప్రమాదవశాస్తూ యాక్సిడెంట్ తో మృతి చెందాడు నామిని అయినా రాజు భార్య పద్మకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా 11 లక్షల 78,088 గల రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు మొదటి విడతగా 6,50, 088 రూపాయలు అకౌంట్లో జమ చేశారు ఇక భార్య పద్మకు ప్రతినెల 3000 రూపాయల చొప్పున 15 సంవత్సరాలు పెన్షన్ రూపంలో అందించేందుకు పెన్షన్ పత్రాన్ని నామినీకి అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివిజన్ మేనేజర్ సత్యనారాయణ హాజరై తన చేతుల మీదుగా చెక్కును కుటుంబ సభ్యులకు అందించారు ఈ సందర్భంగా డివిజన్ మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ అనేది ప్రతి మనిషికి అవసరమని మనం కట్టిన బీమా మనం లేకపోయినా మన రూపంలో మన కుటుంబాలను ఆదుకుంటుందని అందుకోసమే ప్రతి ఒక్కరూ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చేసుకోవాలని ఇన్సూరెన్స్ అనేది ఒక బాధ్యత అని దాన్ని వేరే కోణంలో చూడవద్దని ఎప్పుడు ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందో ఎవరికి తెలియదు అందు కోసమే ప్రతి మనిషికి ఇన్సూరెన్స్ అవసరమని కేవలం కుటుంబ భద్రత కోసం మే సేవింగ్ మాత్రమే అనుకోవాలి తప్ప ఏదో ప్రమాదం జరుగుతుందని అనుకోకూడదని సేవింగ్ తో పాటు కుటుంబానికి భద్రత కలుగుతుందని అన్నారు ప్రతి మనిషికి ఇన్సూరెన్స్ చేసి తమ కుటుంబాలకు భద్రత కల్పించడమే శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లక్ష్యం అని అన్నారు ఈ కార్యక్రమంలోఎం. కృష్ణారెడ్డి, డి కృష్ణారెడ్డి, పి అంజిరెడ్డి, ఎస్. రంగారెడ్డి డెవలప్మెంట్ ఆఫీసర్ భరత్ తోపాటు బిడియం బి.వినయ్ కుమార్ రెడ్డి శివకుమార్ బిడియం రామ్ చందర్ యూనిట్ మేనేజర్ కె.మమత బి డి ఈ పి. భరత్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ సిహెచ్ భరత్ అఖిల్ కావలి నర్సింలు అనంత్ రెడ్డి కుమార్ పోచయ్య నరేష్ రాజేందర్ రెడ్డి. పవిత్ర. జైపాల్ రెడ్డి పరశురాం రాజు రజిత మరియు సేల్స్ ఆఫీసర్స్ రాజయ్య లక్ష్మి ఉదయ్ కిరణ్ బాబు శ్రీకాంత్ మహేందర్ నరేందర్ నవీన్ కుమార్ శ్రీనివాస్ నర్సింలు శ్వేత నవీన్ కుమార్ మహబూబ్ అలీ శ్రీనివాస్ మల్లేష్ సుధార తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్డి పట్టాను గవర్నర్ చేతుల మీదుగా అందుకున్న జీలకుంట వాసి

ఓదెల/పెద్దపల్లి జులై 09(అక్షరం న్యూస్) కాకతీయ యూనివర్సిటీలో పిహెచ్డి అర్థశాస్త్రంలో పట్టా పొంది గవర్నర్ చేతుల మీదుగా పట్టా అందుకున్న స్వప్న రాణి .

స్థానిక వివరాల్లోకెళ్తే ఓదెల మండలంలోని జీలకుంట గ్రామానికి చెందిన ఎగిరి సరోజన కొండయ్య దంపతుల ఏకైక కుమార్తె స్వప్న రాణి కాకతీయ యూనివర్సిటీలో పిహెచ్డి అర్థశాస్త్రంలో పట్టా పొందింది ఈ సందర్భంగా



23వ కేయూ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ చేతుల మీదుగా పట్టా అందుకున్నారు అనంతరం స్వప్న రాణి మాట్లాడుతూ తన భర్త డాక్టర్ సాహసి శ్రీనివాసుల. ప్రోత్సాహంతో డిగ్రీ పీజీ పిహెచ్డి చేశానని హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మండలంలోని జీలకుంట గ్రామానికి చెందిన నాయకులు కుటుంబ సభ్యులు స్వప్న రాణి కి శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేయాలి



సిసి మల్లయ్య

ఓదెల/ పెద్దపల్లి జులై 09(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని గూడెం గ్రామ సమైక్య సంఘం భవనంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా మహిళా సంఘాలకు పలు సూచనలు చేసిన సిసి మల్లయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నిర్వహించే ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల్లో శివ శక్తి సంఘాల మహిళల ను బలోపేతం చేయాలని అదేవిధంగా గ్రామాలలో ఆగిపోయిన మహిళా గ్రూపులను మళ్లీ నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని వృద్ధులకు సంఘాలు ఏర్పాటు చేసి బలోపేతం చేయాలని అదే విధంగా వికలాంగుల సంఘాలు ఏర్పాటు చేయాలని 18 సంవత్సరాలు నిండిన యువతులకు సంఘంలో చేర్పించాలని అన్నారు అదేవిధంగా. శ్రీనిధి వడ్డిలేని రుణాలు మళ్లీ తీసుకునే విధంగా ప్రోత్సహించాలని మహిళ సాధికారిక అభివృద్ధి కోసం నాలుగు లక్షల పైగా రుణాలు తీసుకునే అవకాశం కల్పించిందని ప్రతి మహిళకు ప్రమాద బీమా ప్రభుత్వం చర్యలు తీసుకుందని మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అన్నారు అదేవిధంగా పెట్రోల్ బంకులు కూడా మహిళలకు ఇస్తున్నారని పేర్కొన్నారు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఆశయాలతో ప్రభుత్వం స శక్తి సంఘాల మహిళల అభ్యున్నతి కోసం వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాల్ని ప్రవేశపెట్టిందని అన్నారు.

జిల్లాలోని 9 మండలాల్లో స్వశక్తి మహిళ సంఘాల చే తొమ్మిది బస్సులను కొనుగోలు చేసే ఆర్టీసీ కు అద్దె పెట్టడం జరిగిందని, ఇటీవలే మొదటి నెల ప్రతి మండలానికి 70 వేల రూపాయల అద్దె జమ కావడం జరిగిందని అన్నారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరా మహిళ శక్తి కార్యక్రమాల్లో భాగంగా జూలై 10, 11 తేదీలలో రండమ్మ సంఘంలో చేరుదాం అనే నినాదంతో సంఘంలో లేని వారికి ఆహ్వానించాలని అన్నారు. జులై 12,13 తేదీలలో తల్లి బిడ్డల ఆరోగ్యం మనందరి బాధ్యత నినాదంతో గ్రామాలలోని గర్భిణీలను, బాలింతలను, దీర్ఘకాలికంగా అనారోగ్యం గురైన మహిళలను గుర్తించి ఎ.ఎన్.సి రిజిస్ట్రేషన్ చేయాలని, మహిళలకు అవసరమైన రక్త పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు . జూలై 14,15 తేదీలలో అమ్మకు అక్షర వందనం కార్యక్రమం కింద గ్రామాల్లో చదువురాని మహిళలను గుర్తించి వారికి అక్షరాభ్యాసం చేపించి ఉల్లాస్ యాప్ లో నమోదు చేయాలని, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా 10వ తరగతి, ఇంటర్ లో అడ్మిషన్ ఇప్పించాలని, 18 సంవత్సరాలలోపు దివ్యాంగ పిల్లల్ని గుర్తించే భవిత కేంద్రాలలో చేర్పించాలని, బడి బయట ఉన్న పిల్లల్ని గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు.

జూలై 16 17 తేదీలలో జీవనోపాదులు- ఆర్థిక కూర్పు కార్యక్రమం క్రింద మహిళలందరికీ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న లోన్ బీమా ప్రమాద బీమా అవగాహన కల్పించి, ప్రతి మహిళ పిఎంజేజేబివై, పీఎంజేబివై లో చేరేలా చూడాలని అన్నారు. గ్రామాలలో ఎవరు మైక్రో ఫైనాన్స్ నుంచి రుణాలు తీసుకోకుండా అవగాహన కల్పించాలని, ప్రస్తుత జీవనోపాధిని పెంపొందించుకొని సుస్థిర ఆదాయం పొందేల ప్రోత్సహించాలని, కుటుంబ ఆదాయ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు కొత్త వ్యాపారాల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. జూలై 18న వనలక్ష్మి వ్రతం - ఆటో పాటల పోటీలు కార్యక్రమం కింద మహిళా శక్తి కార్యక్రమం చివరి రోజున వరలక్ష్మి వ్రతం లాగా వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, స్వశక్తి మహిళా సంఘం సభ్యులందరూ తమ కుటుంబ సభ్యులందరి పేర్లతో ఇంటి ఆవరణలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు.కార్యక్రమంలో సరోజినీ నాయుడు గ్రామైక్య సంఘం సభ్యులు తో పాటు సి ఎ మరియు మహిళా సంఘం సభ్యులు అమ్మ ఆదర్శ పాఠశాల సభ్యులు పాల్గొన్నారు

# కార్మికుల హక్కుల హరింపు ..





- నాలుగు లేబర్ కోడులు దేశానికి ప్రమాదం ..
- కార్మికుల సమ్మె విజయవంతం ..
- పెవిలియన్ గ్రౌండ్ నుండి జెడ్పీ సెంటర్ వరకు భారీ ర్యాలీ ..
- మద్దతు తెలిపిన ఉద్యోగులు, జర్నలిస్టులు, వ్యవసాయ, రైతు సంఘాలు .

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 9 (అక్షరంన్యూస్)

భారతదేశ చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా సమ్మె జరుగుతోందని, సీపీఐ (ఎం),సిపిఐ,కాంగ్రెస్ సిపిఐమాస్ లైన్ సిపిఐ యంయల్ న్యూడేమోక్రసీ పార్టీలు మద్దతు తెలిపాయి. సిపియం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం,సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాగం హేమంతరావు,మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు, న్యూడేమోక్రసీ జిల్లా కార్యదర్శి మధు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కోత్త సీతారాములు మాట్లాడుతూ బీజేపీ కార్మిక చట్టాలను మారుస్తోందన్నారు.

పని పరిస్థితి బాగోలేకపోతే గతంలో అందరం కలిసి సమ్మె కట్టే అవకాశం ఉండేది అన్నారు. జీతం సరిపోకపోతే..కష్టం వస్తే ఒక్కళ్లం పోరాడలేం కాబట్టి సంఘం ఉండాలన్నారు. కానీ అటువంటి సంఘాలనే తీసివేసే పరిస్థితి ఉందన్నారు. సమ్మె చేసే హక్కును కాలరాస్తున్నారని చెప్పారు. ఒకసారి ఉద్యోగంలో చేరితే.. పర్మినెంట్ అయితే... వృద్ధులైతే పింఛన్.. చచ్చిపోతే నష్ట పరిహారం వస్తుందన్నారు. కానీ ఇప్పుడు అవేవీ లేవన్నారు. ఉద్యోగులను పర్మినెంట్ చేసే విధానమే లేదన్నారు. ఇలా అనేక హక్కులు కాల రాశారని తెలిపారు. ఇదీ కార్మికుల సమ్మె మాత్రమే కాదు... దేశంలో అపారంగా ఉన్న రైతాంగానికి మినిమమ్ సపోర్ట్ ప్రైస్ (ఎంఎస్పీ) కావాలనే డిమాండ్స్ కు మద్దతుగా సమ్మె సాగుతోందన్నారు. అమెరికాలో ఒక్కో రైతుకు రూ.60 వేల సబ్సిడీ ఇస్తే మన దేశంలో మోడీ ఇచ్చేది రూ.2 వేలు మాత్రమే అని తెలిపారు.



మోడీ వచ్చాక 22వ కార్మిక సమ్మె అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంత రావు అన్నారు.వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. దీనిని వ్యతిరేకించక పోతే భవిష్యత్తులో దేశం ప్రమాదంలోకి నెట్టి వేయబడుతుందన్నారు. సమ్మె ద్వారా ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని అన్నారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు, రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు వై విక్రమ్,తుమ్మవిష్ణువర్ధన్, పోన్నంవెంకటేశ్వరావు,ఎర్ర శ్రీనివాసరావు,భుక్యాశ్రీను,పి.రమ్య మెరుగు సత్యనారాయణ,బండి పద్మ, మెరుగు రమణ, జిల్లా ఉపేందర్,బండారు యాకయ్య, సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు ,టియుసి ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి జి రామయ్య ,టి యు సి ఐ ఖమ్మం నగర కార్యదర్శి కే శ్రీనివాస్ ,టి యు సి ఐ ఖమ్మం నగర అధ్యక్షులు ఎం లక్ష్మీనారాయణ , టి యు సి ఐ జిల్లా నాయకులు కంకణాల శ్రీను, టి యు సిఐ నగర నాయకులు బొమ్మ కంటి రమేష్ ,ఏఐయుకేఎస్ జిల్లా అధ్యక్షులు మల్లిదు నాగేశ్వరావు, పిఓడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి పి శోభ ,పీడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షులు టీ ఝాన్సీ , జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, నగర కార్యదర్శి షేక్ జానీ మియా, జిల్లా కార్యవర్గ సభ్యులు మహమ్మద్ సలాం, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ బి. జి. క్లైమెంట్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, కార్యనిర్వాహక అధ్యక్షులు రావి శివరామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల మల్లయ్య, పిల్లి రమేష్ , పేరరబోయిన మోహన్ రావు, ఎండి జాకిరుద్దీన్, జిల్లా కోశాధికారి షేక్ ఇబ్రహీం, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొండపర్తి గోవిందరావు, దొండపాటి రమేష్,,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తాటి వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా సమైక్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తాటి నిర్మల, పోటు కళావతి, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రామకృష్ణ, రామస్వామి, ఏఐబీఏ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజేష్, కుమార్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి బుచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# భార్య విడాకులు ఇవ్వడంతో పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



ఓదెల/పెద్దపల్లి జులై 09(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని కొలనూరు గ్రామానికి చెందిన మాటేటి రాజేష్ 46 కొన్ని రోజుల క్రితం అతనికి వివాహమై భార్య విడాకులు ఇవ్వడంతో ఒంటరితనంతో మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది జూన్ 8న ఉదయం 9 గంటలకు ఇంటిలో ఎవరు లేని సమయంలో తన సొంత ఇంటిలో ఏదో తెలియని పురుగుల మందు తాగి న విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు డాక్టర్లు చెప్పారని మృతుడి అన్న మాటేటి గణేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దీకొండ రమేష్ పేర్కొన్నారు

## జోరుగా అక్రమ ఇసుక రవాణా ...

**అధికారుల పట్టింపు కరువు..**



మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 9/(అక్షరం న్యూస్) కేసముద్రం మండల కేంద్రంలోని ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. కొందరు ఇసుక బకాసురులు సహజ వనరుల విధ్వాసానికి పాల్పడుతూ ఓవర్లోడ్, మైనర్ల ట్రాక్టర్ డ్రైవర్లు, నెంబర్ లేని ట్రాక్టర్లతో పగలు రాత్రి తేడా లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తూ అధికారుల ముందు యదేచ్చగా తరలిస్తున్నారు. ఈ క్రమంలో సామాన్య గృహ నిర్మాణాల యజమానులు భయపడుతున్నారు. ఒక ట్రాక్టర్ ట్రిప్పుకు 5000 వేల నుంచి 6000 చొప్పున వసూలు చేసుకుంటున్నారు.. కాగా కొంతమంది అక్రమ ఇసుక బకాసురులు కొత్త ఇల్లు నిర్మాణం చేసే చోటును ఆసరా చేసుకుని యజమానుల సహకారంతో ఇసుక డంపు ఏర్పాటు చేయడం గమనించవచ్చు. దీనికి తోడు ఈ వ్యవహారం అక్రమ దంద కావడంతో డబ్బు మీద ఆశతో మైనర్లే ట్రాక్టర్ డ్రైవర్ గా మారి స్పీడ్ తో వాహనాలు నడుపుతూ ప్రమాదాలు అవుతున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొత్తగా ఇల్లు నిర్మించుకునే వాళ్ళు ఈ ధరలను చూసి బెంబలెత్తిపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఇసుక బకాసురులపై దృష్టి పెట్టి కొత్తగా నిర్మించుకునే ఇండ్ల యాజమానూలు చౌక ధరలకే రావాలని ఈ సందర్భంగా అధికారులను కోరుతున్నారు..

## నూతనరోడ్లనిర్మాణానికి నిధులు మంజూ రు చేయాలి

- **కేకేవై రోడ్డును నేషనల్ హైవేగా గుర్తించాలి**
- **ఎమ్మెల్యే: మదన్మోహన్ రావు**





కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జులై 9/అక్షరం న్యూస్:అభివృద్ధిలో వెనుకబడ్డ నియోజక వర్గమైన ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నూ తన రోడ్ల నిర్మాణానికి నిధులను కేటాయిం చాలని (కేకెవై) కరీంనగర్ బి కామారెడ్డి బిఎ ల్లారెడ్డి రోడ్డును నేషనల్ హైవేగా గుర్తించా లని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ విజ్ఞ ప్తి చేశారు బుధవారం ఆయన సెక్రటేరియ ట్ లో రాష్ట్ర రోడ్లు %ు% భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో ప్రత్యేక భేటీ అ య్యారు ఈ సందర్భంగా ఆయన ఎల్లారెడ్డి నియోజకవర్గానికి చెందిన పెండింగ్ లో ఉ న్న నిధులతోపాటు నూతన రోడ్ల నిర్మాణా నికి అవసరమైన నిధులను మంజూరు చే యాలని కోరారు దీనిపై మంత్రి సానుకూ లంగా స్పందిస్తూ వెంటనే 250 కోట్ల నిధుల ను మంజూరుచేయడానికి అంగీకరించారు ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే రిపోర్ట్ స మర్పించాలనిఉన్నతాధికారులనుఆదేశిం చారు తెలంగాణ ప్రభుత్వం నూతనంగా హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటి మోడల్) ప్రా జెక్టులోభాగంగా12వేలకిలోమీటర్ల నూతన రోడ్ల అభివృద్ధి ప్రాజెక్టులో ఎల్లారెడ్డి నియో జకవర్గం రోడ్లను చేర్చాలని ఎమ్మెల్యే కోరా రు

## పడకెక్కిన పారిశుద్ధ పనులు...



మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 9/(అక్షరం న్యూస్ ):-

కేసముద్రం మున్సిపాలిటీ మార్కెట్ రోడ్డులో గల పడకెక్కిన పారిశుద్ధ పనులని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేసముద్రంలో మంగళవారం నాడు జరిగిన మంత్రుల సభ సందర్భంగా కేసముద్రం మున్సిపాలిటీ పరిధి రోడ్డు కిరువైపులా ఉన్న చెత్త చెదారం,మరియు మురికి కాలువలు క్లీన్ చేశారు.ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ కేసముద్రంలో మంత్రులు రాకతో పారిశుద్ధ పనులు జరిగాయని పేర్కొన్నారు.అంతేకాకుండా గల్లిలో పెరిగిన చెత్త,చెదారం మురికి కాలువలు ఎన్నడు లేని విధంగా క్లీన్ చేసి అదే ట్రాక్టర్లు ఎత్తుకెళ్లిన సందర్భాలు కనపడ్డాయి. బుధవారం నాడు మళ్లీ అదే సీన్ రిపీట్ అయింది యధావిధిగా ఎక్కడి గొంగడి అక్కడనే అని ప్రజలు చెప్పుకొస్తున్నారు..ఈ విధంగా కేసముద్రం కి నెలకు ఒకసారి మంత్రులు వస్తే ప్రజలు చెప్పకుండానే ఊర్లో పారిశుద్ధ పనులు జరుగుతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# గిల్ ఆల్‌టైమ్ బెస్ట్ ర్యాంక్

- అగ్రస్థానంలో హ్యారీ బ్రూక్
- రెండో స్థానంలో జో రూట్
- టాప్ 10లోకి దూసుకొచ్చిన గిల్
- ఐసిసి టెస్టు ర్యాంకింగ్స్ విడుదల




భారత్‌తో జరిగిన ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో 158 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్ హ్యారీ బ్రూక్ నంబర్ వన్ బ్యాట్స్‌మన్‌గా మారాడు. ఇప్పటి వరకు టాప్‌లో ఉన్న సహచరుడు జో రూట్‌ను వెనక్కి నెట్టేశాడు. హ్యారీ బ్రూక్ 886 పాయింట్లతో ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్నాడు. రూట్ 868 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచాడు. ఇద్దరి మధ్య 18 పాయింట్ల తేడా ఉంది. బ్రూక్ ర్యాంక్ పెరుగుదలకు ఇండియాతో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో బాగా తోడ్పడింది. హెడింగ్లీలో జరిగిన మొదటి టెస్టులో 99 పరుగులు చేశాడు. తర్వాత ఎడ్జ్‌బాస్టన్ ఇన్నింగ్స్ అతనికి మంచి ప్రశంసలు లభించాయి. రెండో టెస్టులో రూట్ విఫలమవ్వడంతో బ్రూక్‌కు మంచి ఛాన్స్ లభించింది. హ్యారీ బ్రూక్ 2022 నుంచి టెస్ట్ క్రికెట్ ఆడుతున్నాడు. తన కెరీర్ ప్రారంభంలోనే ఈ స్థానాన్ని సాధించాడు. బ్రూక్ ఇప్పటివరకు 27 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు, ఇందులో 45 ఇన్నింగ్స్‌లలో 2619 పరుగులు చేశాడు. బ్రూక్ టెస్ట్‌లో 59.5 సగటుతో పరుగులు చేస్తున్నాడు. ఈ ఆటగాడు తన మూడు సంవత్సరాల కెరీర్‌లో 317 పరుగుల అత్యధిక స్కోరును సాధించాడు. న్యూజిలాండ్ బ్యాట్స్‌మన్ కేన్ విలియమ్సన్ 867 పాయింట్లతో ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. భారతీయ యశస్వి జైశ్వాల్ 858 పాయింట్లతో నాల్గో స్థానంలో కొనసాగుతున్నాడు. ఆస్ట్రేలియా దిగ్గజం స్టీవ్ స్మిత్ 813 పాయింట్లతో ఐదో స్థానాన్ని నిలుపుకున్నాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భారత కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. దీంతో అతని ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్ గణనీయంగా పెరిగింది. రెండు మ్యాచ్‌ల్లో అతని స్థిరమైన ప్రదర్శనతో 807 పాయింట్లతో 15 స్థానాలు ఎగబాకాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో అతని అద్భుతమైన సెంచరీలు ఈ పెరుగుదలలో కీలక పాత్ర పోషించాయి. ప్రస్తుత ఇంగ్లాండ్ సిరీస్?లో పరుగుల వరద పారిస్తున్న గిల్ లేటెస్ట్ టెస్టు ర్యాంకింగ్స్?లో సత్తా చాటాడు. ఏకంగా 15 స్థానాలు మెరుగుపర్చుకొని టాప్ 10లోకి దూసుకెళ్లాడు. గిల్ ప్రస్తుతం 807 రేటింగ్స్?తో ఆరో స్థానంలో కొనసాగుతున్నాడు. మరోవైపు ఇంగ్లాండ్ యంగ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ (886 రేటింగ్స్) టాప్?లోకి దూసుకెళ్లాడు. రూట్?ను వెనక్కినెట్టి బ్రూక్ అగ్రస్థానం దక్కించుకున్నాడు. దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా 790 పాయింట్లతో 7వ స్థానంలో కొనసాగుతున్నాడు. భారత వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఒక స్థానం దిగజారి బావుమాతో కలిసి ఏడో స్థానంలో ఉన్నాడు. శ్రీలంక క్రికెటర్ కమిందు మెండిస్ 781 పాయింట్లతో తొమ్మిదో స్థానంలో నిలిచాడు. ఇంగ్లాండ్ యువ వికెట్ కీపర్-బ్యాటర్ స్మిత్ టాప్ 10లోకి ప్రవేశించాడు. అద్భుతమైన ప్రదర్శనతో స్మిత్ 16 స్థానాలు ఎగబాకి ఇప్పుడు 753 రేటింగ్‌తో 10వ స్థానంలోకి చేరారు. రెండో టెస్ట్‌లో ఇంగ్లాండ్‌ను 336 పరుగుల తేడాతో ఓడించి, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1తో సమం చేసింది. 608 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే ఇంగ్లాండ్ 276 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ విజయం పరుగులపరంగా టీమిండియా అతిపెద్ద విదేశీ విజయంగా నిలిచింది. భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్‌తో అద్భుతంగా రాణించారు. రెండు ఇన్నింగ్స్‌లలో 269, 161 పరుగులు చేశారు.

భారత జట్టు భారీ స్కోరు చేయడంలో రిషబ్ పంత్, రవీంద్ర జడేజా కీలక పాత్ర పోషించారు. ఇదే ఊపుతో లార్డ్స్‌లో జరిగే మూడో టెస్ట్ ఉత్కంఠభరితమైన పోటీగా ఉంటుందని అంచనాలు ఉన్నాయి.

# ఇది జస్ట్ హనీమూన్ పీరియడ్

- రాబోయే మూడు టెస్టుల్లో అసలు ప్రెజర్ మొదలవుతుంది
- ప్రతి మ్యాచ్‌తో కెప్టెన్సీ మరింత టఫ్‌గా మారుతుంది
- భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ




ఇంగ్లాండ్ సిరీస్‌తో టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ స్టార్టింగ్ జర్నీ అదిరిపోయింది. రెండు మ్యాచ్‌ల్లో, నాలుగు ఇన్నింగ్స్‌ల్లో 2 సెంచరీలు, ఒక డబుల్ సెంచరీ సాధించాడు. కెప్టెన్సీ స్కిల్స్‌తో కూడా ఇంప్రెస్ చేశాడు. కానీ, భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ మాత్రం ఓ వార్నింగ్ ఇచ్చాడు. గిల్ ప్రస్తుతం "హనీమూన్ పీరియడ్"లో ఉన్నాడని, కానీ అసలైన సవాళ్లు ముందున్నాయని చెప్పాడు. తన 53వ బర్త్‌డే (జులై 8) సందర్భంగా ఈడెన్ గార్డెన్స్‌లో మాట్లాడుతూ.. గిల్ పెర్ఫార్మెన్స్‌ను దాదా మెచ్చుకున్నాడు. కానీ కెప్టెన్‌గా అతడికి అసలైన పరీక్షలు ఇంకా మొదలు కాలేదన్నాడు. కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకున్న రెండు మ్యాచ్‌ల్లోనే గిల్ టెరిఫిక్ పెర్ఫార్మెన్స్‌తో చెలరేగాడు. ఇప్పటికే మూడు సెంచరీలు (ఒక డబుల్ సెంచరీతో కలిపి) బాది, 146.25 యావరేజ్‌తో 585 రన్స్ చేశాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో అతను కొట్టిన 269, 161 పరుగుల స్కోర్లు.. భారత్ 336 రన్స్ భారీ తేడాతో గెలవడానికి, సిరీస్‌ను 1-1తో సమం చేయడానికి కీలకంగా మారాయి. ఈ దెబ్బతో, ఒక టెస్ట్ మ్యాచ్‌లో హయ్యెస్ట్ రన్స్ చేసిన ఇండియన్ బ్యాటర్‌గా గిల్ కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. రాహుల్ ద్రవిడ్ 2002లో ఇంగ్లాండ్‌లో నెలకొల్పిన 602 రన్స్ రికార్డును బ్రేక్ చేయడానికి గిల్‌కు కేవలం 18 పరుగులే కావాలి. గిల్ ఫామ్ చూసి, లెజెండరీ క్రికెటర్ డాన్ బ్రాడ్‌మన్ తో పోలుస్తున్నారు. ఆస్ట్రేలియా దిగ్గజం బ్రాడ్‌మన్ 1936-37 యాషెస్ సిరీస్‌లో కెప్టెన్‌గా 810 రన్స్ చేశాడు. సిరీస్‌లో ఇంకా మూడు టెస్టులు మిగిలున్నాయి. 88 ఏళ్ల నాటి ఆ రికార్డును బ్రేక్ చేయాలంటే గిల్ ఇంకో 225 రన్స్ చేయాలి. ఇలాంటి ఫీట్స్ చాలా రేర్, కానీ ఇంతటి ప్రెజర్‌లో ఇదే ఫామ్ కొనసాగించడం ఈజీ కాదని గంగూలీ గుర్తుచేశాడు. గిల్ ఫామ్‌ను మెచ్చుకున్న గంగూలీ, ఈ జర్నీ ఎప్పుడూ ఇంత స్మూత్‌గా ఉండదని చెప్పాడు. "కెప్టెన్‌గా ఇది తనకు హనీమూన్ పీరియడ్ లాంటిది. కానీ, రాబోయే మూడు టెస్టుల్లో అసలు ప్రెజర్ మొదలవుతుంది" అన్నాడు. అంచనాలు పెరిగేకొద్దీ ప్రతి మ్యాచ్‌తో కెప్టెన్సీ మరింత టఫ్‌గా మారుతుందని గంగూలీ అభిప్రాయపడ్డాడు. భారత క్రికెట్‌లో టాలెంట్‌కు అస్సలు లోటు ఉండదని గంగూలీ అన్నాడు. ఒకరి తర్వాత మరొకరు ఎప్పుడూ ముందుకొస్తారని చెప్పాడు. "గావస్కర్, కపిల్, సచిన్, ద్రవిడ్, కుంబ్లే లాంటి లెజెండ్స్ తర్వాత మనకు కోహ్లీ వచ్చాడు. ఇప్పుడు గిల్, జైస్వాల్, ఆకాశ్ దీప్, ముఖేశ్, సిరాజ్ ఉన్నారు. ప్రతి జనరేషన్‌లో ఇలాంటి హీరోలు ఉంటారు" అని గంగూలీ చెప్పుకొచ్చాడు. రోహిత్ శర్మ, కోహ్లీ, అశ్విన్ వంటి సీనియర్ల ప్లేస్‌ను కొత్త కుర్రాళ్లు ఎంతో కాన్ఫిడెన్స్‌తో రీప్లేస్ చేస్తున్నారని మెచ్చుకున్నాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో భారీగా గెలిచినంత మాత్రాన రిలాక్స్ అవ్వొద్దని గంగూలీ వార్నింగ్ ఇచ్చాడు. "ఇంకా సిరీస్ 1-1తోనే ఉంది. మరో మూడు మ్యాచ్‌లు ఆడాలి. లార్డ్స్‌లో టీమిండియా ఫ్రెష్‌గా స్టార్ట్ చేయాలి" అని అన్నాడు. కన్సిస్టెంట్‌గా ఆడటమే అసలు ఛాలెంజ్ అని, ఒక్క గేమ్‌తో సిరీస్ గెలవలేమని, ప్రతీ టెస్టు కొత్త ప్రెజర్‌ను తెస్తుందని గుర్తుచేశాడు. ఫ్యూచర్‌లో టీమిండియా హెడ్ కోచ్ అవుతారా అని అడిగితే, గంగూలీ వ్యూహాత్మకంగా ఆన్సర్ ఇచ్చాడు. ఆ ఆలోచన ఉందని చెబుతూనే.. "ఎవరైనా ఏదైనా కోరుకోవచ్చు, కానీ రియాలిటీ వేరు. చూద్దాం. దీని గురించి అప్పుడే మాట్లాడలేం" అని ముగించాడు.

# నెట్స్‌లో బుమ్రా జోరుగా..

## లార్డ్స్ టెస్ట్ కోసం టీమిండియా ప్రాక్టీస్

లండన్: సిరీస్ సమం చేసిన జోష్‌లో ఉన్న భారత్.. గురువారం నుంచి లార్డ్స్‌లో జరిగే మూడో టెస్ట్ కోసం సిద్ధమవుతోంది. పనిభారం కారణంగా గత మ్యాచ్‌లో విశ్రాంతి తీసుకొన్న పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఈ మ్యాచ్‌లో బరిలోకి దిగడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో మంగళవారం నెట్స్‌లో బుమ్రా తీవ్రంగా శ్రమించాడు. ఆ తర్వాత లెఫ్టామ్ స్పిన‌ర్లు, త్రోడౌన్ స్పెషలిస్టలతో బ్యాటింగ్ కూడా ప్రాక్టీస్ చేశాడు. కెప్టెన్ గిల్, రాహుల్, జైస్వాల్, పంత్, ఆకాశ్‌దీప, సిరాజ్ నెట్స్‌కు దూరంగా ఉన్నారు.





# మీతో స్క్రీన్ షేర్ చేసుకోవడం అదృష్టం

## వార్-2 మూవీపై కియారా ఆసక్తికర పోస్ట్




ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'వార్ 2'ఒకటి. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రానున్న ఈ సినిమాలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ (కి) ప్రధాన పాత్రల్లో నటించారు. కియారా అడ్వాణీ హీరోయిన్‌గా కనిపించనున్నారు. తాజాగా ఆమె ఈ సినిమాపై పోస్ట్ పెట్టారు. ప్రపంచం దీన్ని ఎప్పుడు చూస్తుందా అని ఆసక్తిగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇటీవల ఈ సినిమా షూటింగ్ పూర్తయినట్లు- తెలుపుతూ తారక్, హృతిక్‌లు పోస్ట్‌లు పెట్టారు. అందులో హృతిక్ పోస్ట్‌ను షేర్ చేసిన కియారా..ఈ సినిమా విషయంలో మీరెంత ఆసక్తిగా ఉన్నారో నేనూ అలానే ఉన్నాను. మీతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం. ఎన్టీఆర్‌తో కలిసి అయాన్ ముఖర్జీ సృష్టించిన అద్భుతాన్ని ప్రపంచం ఎప్పుడు చూస్తుందా అని ఎదురుచూస్తున్నాను. మన టీ-మ్ మొత్తం ఈ సినిమాకు ప్రాణం పోసిందని రాసుకొచ్చారు. ఇటీవల ఈ సినిమాపై పోస్ట్ పెట్టిన ఎన్టీఆర్.. హృతిక్ ఎనర్జీ తననెంతో ఆకర్షించిందని తెలిపారు. ఈ సినిమా షూటింగ్ సమయంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నట్లు- చెప్పారు. 'వార్ 2'తో అయాన్ ప్రేక్షకులకు పెద్ద సర్‌ప్రైజ్ సిద్ధం చేశారంటూ అభిమానుల్లో జోష్ నింపారు. హిట్ మూవీ 'వార్'కు సీక్వెల్ రూపొందిన స్పై థ్రిల్లర్ సినిమా ఇది. భారీ మల్టీస్టారర్‌గా రూపొందుతోన్న ఈ సినిమాను ప్రకటించిన నాటినుంచి ప్రేక్షకుల్లో అంచనాలు నెలకొన్నాయి. ఆగస్టు 14న ఈ చిత్రం విడుదల కానుంది.

## ఆగస్ట్7న కూలీ ప్రీ రిలీజ్ ఈవెంట్




తమిళ్ సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న తాజా చిత్రం 'కూలీ'. తమిళ టాప్ దర్శకుడు లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. అక్కినేని నాగార్జున, కన్నడ రియల్ స్టార్ ఉపేంద్ర, మలయాళ నటు-డు సౌబిన్ సాహిర్, కట్టప్ప సత్యరాజ్ వంటి స్టార్స్ నటిస్తున్న ఈ బిగ్గెస్ట్ మల్టీస్టారర్ ఆగస్టు 14న వరల్డ్ వైడ్ రిలీజ్ కాబోతుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ స్టార్ట్ చేస్తూ చికిటు- అని సాగే ఫస్ట్ లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేశారు. తెలుగులోను ఈ సినిమాను భారీ ఎత్తున రిలీజ్ చేయబోతున్నారు. కూలీ తెలుగు హక్కులను రూ. 45 కోట్లకు కొనుగోలు చేసారు ఆసియన్ సురేష్. అయితే తెలుగు స్టేట్స్ లో భారీ ఓపెనింగ్ రాబట్టాలంటే ఇప్పుడున్న బజ్ సరిపోదు. అందుకోసం రజినీ రంగంలోకి దిగాలి. ఈ నేపథ్యంలోనే కూలీ తెలుగు ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించేందుకు ఏర్పాట్లు- చేస్తున్నారు. అందుకోసం ఆగస్టు 7 డేట్ ను ఫిక్స్ చేసారు తెలుగు పంపిణీదారులు. ఈ ఈవెంట్ కు సూపర్ స్టార్ రజనీకాంత్ తో పాటు- లోకేష్ కనగరాజ్, అక్కినేని నాగార్జున హాజరుకానున్నారు. కూలీ నుండి సెకండ్ లిరికల్ సాంగ్ ను ఈ వచ్చే వారం విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. అక్కినేని నాగార్జున, పూజ హెగ్డే కాంబోలో రాబోతున్న ఈ సాంగ్ ను అనిరుద్ ఓ రేంజ్ లో ట్యూన్ చేసాడనే టాక్ ఉంది.

## రాజుగాని సవాల్ టీజర్ విడుదల

లెలిజాల రవీందర్, రితికా చక్రవర్తి హీరో హీరోయిన్ లుగా నటిస్తున్న చిత్రం 'రాజు గాని సవాల్'. లెలిజాల కమల ప్రజాపతి సమర్పణలో, ఎల్ ఆర్ ప్రొడక్షన్ బ్యానర్ పై లెలిజాల రవీందర్ నిర్మిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా రక్షా బంధన్ పండుగ సందర్భంగా ఆగస్టు 8న శ్రీ లక్ష్మి పిక్చర్స్ ద్వారా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. దీంతో తాజాగా ఈ మూవీ టీజర్ ను జగపతి బాబు రిలీజ్ చేశారు. అనంతరం ఫిల్మ్ ఛాంబర్ లో ఏర్పాటు- చేసిన ప్రెస్ మీట్ లో ప్రముఖ నిర్మాత దామోదర్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ.. 'ఇది నాకు ఫ్యామిలీ ఈవెంట్ లాంటిది. బాపిరాజు గారు నాకు చాలా దగ్గరి వ్యక్తి. ఆయన ఏదైనా సినిమా తీసుకునే ముందు చాలా ఆలోచిస్తారు. 'రాజు గాని సవాల్' సినిమాను ఆయన తీసుకున్నారంటే అది తప్పకుండా బాగుంటు-ంది. బ్రదర్ సిస్టర్ సెంటిమెంట్ సినిమాలను మన ప్రేక్షకులు అద్భుతంగా ఆదరిస్తారు. ఈ సినిమా కూడా అలాంటి మంచి సక్సెస్ అందుకోవాలని కోరుకుంటున్నా. అన్నారు. హీరో లెలిజాల రవీందర్ మాట్లాడుతూ.. రాజు గాని సవాల్' టీ-జర్ ను రిలీజ్ చేసిన జగపతి బాబు గారికి థాంక్స్. మా మూవీ హైదరాబాద్ కల్చర్ ను చూపిస్తూ, తెలంగాణలో ఫ్యామిలీ బాండింగ్ ను రిఫ్లెక్ట్ చేసేలా ఉంటుంది. ఇక్కడ బ్రదర్ సిస్టర్ మధ్యలో బాండింగ్ ఎలా ఉంటుంది, అలాగే కుటుంబంలో బంధాలు ఎలా ఉంటాయి, స్నేహితుల మధ్య ఉన్న రిలేషన్ ఎలా ఉంటుందని చూపించాం.


## మెగాస్టార్ మూవీకి ప్రత్యేక ప్రమోషన్





మెగాస్టార్ చిరంజీవి -అనీల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతోన్న సినిమా షూటింగ్ వేగంగా ముందుకు సాగుతోంది. ఆర్ఎఫ్‌సిలో షూటింగ్ సాగుతోంది. నయనతార ఇందులో హీరోయిన్‌గా నటిస్తుండగా, ఈ కాంబినేషన్ పై అభిమానుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. చిరంజీవితో చేస్తున్న ఈ ప్రాజెక్ట్ విషయంలో అయితే ఈ ప్రమోషన్‌కి మరింత వెయిట్ కలిగింది. సినిమా షూటింగ్ దశలోనే నయనతార క్యారెక్టర్ ఇంట్రడక్షన్‌తోనే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు. ఇక తాజాగా.. ఇప్పుడు ఈ చిత్రానికి సంబంధించిన మరో స్పెషల్ సర్ప్రైజ్ బయటకు వచ్చింది. ప్రముఖ ఛానల్ జీ తెలుగు లో ప్రసారమయ్యే ఓ ప్రత్యేక కార్యక్రమంలో చిరంజీవి ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా హాజరయ్యారు. ఈ ఎపిసోడ్ త్వరలోనే టెలికాస్ట్ కానుండగా, ఇప్పటికే రిలీజైన ప్రోమో వైరల్‌గా మారింది. అసలే బుల్లితెర ప్రేక్షకులకి చిరంజీవి ప్రత్యక్షంగా కనిపించడం అంటేనే పండుగ లాంటిది. దీంతో మెగా అభిమానులు, టీవీ వీక్షకులు ఈ ఎపిసోడ్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మొత్తానికి ఈ సినిమాని డిజైన్ చేయడంలో అనిల్ రావిపూడి ప్రత్యేకమైన వ్యూహంతో ముందుకెళ్తున్నట్లు- తెలుస్తోంది. టార్గెటెడ్ ప్రోమోషన్ రూపంలో సినిమా మీద బజ్‌ను నెమ్మదిగా పెంచుతున్నాడు. ఇది థియేటర్‌ల వద్ద మంచి ఓపెనింగ్స్ రాబట్టేందుకు ఉపయోగపడేలా ఉన్నది.

## సిద్దూ కొత్త సినిమా బడాస్




టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని వరుస సినిమాలతో అలరిస్తున్నారు యంగ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ . తాజాగా ఆయన మరో కొత్త సినిమాను ప్రకటించారు. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణసంస్థ ఓ ఆసక్తికర పోస్టర్‌ను పంచుకుంది. 'బడాస్' పేరుతో ఇది రానున్నట్లు- తెలిపింది. రవికాంత్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్-టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది 'బడాస్' విడుదల కానుంది. మీరు ఇప్పటివరకూ హీరోలను, విలన్‌లను చూసి ఉంటారు. కానీ, ఇప్పుడు వారికి మించి చూస్తారు. ఈసారి కనికరం లేకుండా ఫైర్ సెట్ చేస్తాడు అని నిర్మాణ సంస్థ ప్రకటించింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్నారు సిద్ధూ జొన్నలగడ్డ. ఇటీవల 'జాక్' సినిమాతో ప్రేక్షకులను పలకరించారు. అయితే ఆ చిత్రం ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. ప్రస్తుతం ఆయన 'తెలుసు కదా'లో నటిస్తున్నారు. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలు. నీరజ కోన దర్శకత్వంలో తెరకెక్కు తోన్న ఈ చిత్రం అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది.

# నిర్మాతగానూ సక్సెస్ అందుకుంటున్న నాని





..శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో చిరంజీవితో ఓ భారీ సినిమాను ప్రొడ్యూస్ చేయడానికి సిద్ధమవు తున్నాడు. ఇది అధికారికంగా ప్రకటిం చన ప్పటికీ, ఇండస్ట్రీ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్ గురించి జోరుగా చర్చ నడుస్తుంది..అయితే ఈ ప్రాజెక్టు కన్నా ముందు ఒక చిన్న బడ్జెట్ సినిమా కూడా నాని నిర్మాణంలో రాబోతు న్నట్టు- సమాచారం. అయితే, దాని వివరాలు ఇంకా బయటకు రాలేదు.

నటుడిగా మాత్రమే కాదు, నిర్మాతగా కూడా దూసుకుపోతున్నాడు నాని. నాని నిర్మించిన ప్రతీ సినిమా ఒక ప్రత్యేకతను కలిగి ఉండడంతో నిర్మాతగా ఆయన తీసే సినిమాలపై కూడా ప్రేక్షకులలో ఆసక్తి నెలకొంది. ఇటీవల 'కోర్ట్' మరియు 'హిట్ 3' వంటి సినిమాలతో నిర్మాతగా నాని భారీ విజయాలు అందుకున్నాడు. ముఖ్యంగా హిట్ ఫ్రాంఛైజీ తన ప్రొడక్షన్ హౌస్ నుంచే కొనసాగుతుండటం గమనార్హం. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు సాధించాయి. అయితే ఈ ఫేజ్‌లో నటుడిగా కన్నా నిర్మాతగా నాని ఎక్కువ సక్సెస్‌లో ఉన్నాడన్నది పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది. నాని సినిమా ఎంపికలో తన టేస్ట్‌కి తగిన కథలనే సెలెక్ట్ చేస్తాడు. కథను నిర్మాతగా కాకుండా, ఒక సాధారణ ప్రేక్షకుడిగా వినడం వల్లే అతడి జడ్జ్‌మెంట్ నూరుకి నూరుపాళ్లు సక్సెస్ అవుతుంది. 'అ!' సినిమాతో నిర్మాతగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన నాని, తాజాగా హిట్ సినిమాతో తన స్థాయిని పెంచుకున్నాడు. నాని నటుడిగా నాని ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ప్యారడైజ్' అనే సినిమా చేస్తున్నాడు. తర్వాత సుజీత్ డైరెక్షన్‌లో మరో భారీ సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. నాని నిర్మాతగా తీసే ప్రతి ప్రాజెక్ట్‌కి తన మార్క్ టచ్ ఇవ్వడం, కాస్టింగ్ నుంచి క్రూ సెలెక్షన్ వరకు ప్రతీ స్టెప్‌లోను తగు జాగ్రత్తలు తీసుకోవడం వల్లే ఆయన నిర్మాణంలో వస్తున్న సినిమాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి.

## బ్యాడ్ గర్ల్ మూవీకి సెన్సార్ ఓకే

తమిళం నుంచి వస్తున్న వివాదాస్పద చిత్రం బ్యాడ్ గర్ల్. ఈ సినిమాకు సెన్సార్ బోర్డు ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్, కోలీవుడ్ డైరెక్టర్ వెట్రిమారన్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో అంజలి శివరామన్ కథానాయికగా నటిస్తుంది. వర్షా భరత్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమా విడుదలకు సెన్సార్ పలు అడ్డంకులు తెలిపిన విషయం తెలిసిందే. ఈ సినిమా విషయంలో సెన్సార్ బోర్డు మీదా కోర్టు వరకు కూడా వెళ్లాడు వెట్రిమారన్. అయితే ఎన్నో వివాదాలు ఎదుర్కోన్న ఈ చిత్రం తాజాగా సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ చెప్పిన పలు కట్‌లకు చిత్రబృందం అంగీకరించడంతో సెన్సార్ సర్టిఫికెట్ ఇచ్చింది బోర్డు. ఈ క్రమంలోనే ఈ చిత్రం విడుదలకు సిద్ధంమైంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు- చిత్రబృందం ప్రకటించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ టీమ్ పోస్ట్ పెట్టింది. స్కూల్ స్టేజీ నుంచే తోటి విద్యార్థులలాగే తనకు ఓ బాయ్‌ఫ్రెండ్ ఉండాలనుకునే ఓ అమ్మాయి కథ ఈ చిత్రం. ఆచారాలు, కట్టుబాట్లు పాటించే కుటుంబంలో పుట్టిన ఈ అమ్మాయి తనకు నచ్చిన వాడిని ఎలా ఏంపిక చేసుకుంది. ఈ క్రమంలో ఆ అమ్మాయి జీవితంలో ఎదురైన సంఘటనలు ఏంటి అనేది ఈ సినిమా కథ. ఏ గ్రాస్ రూట్ ఫిల్మ్ కంపెనీ ప్రొడక్షన్ బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది




## దడక్ సీక్వెల్‌లో త్రిప్తి డిమ్రి

మరాఠిలో సూపర్ హిట్ అయిన సినిమా సైరాత్. రెండు వేరు వేరు కులాల మధ్య జరిగిన ప్రేమ కథగా వచ్చిన ఈ సూపర్ హిట్ సినిమా అనేక భాషల్లో రీమేక్ అయి హిట్ అయింది. అలా బాలీవుడ్ లోను దడక్ పేరుతో రీమేక్ చేసారు. శశాంక్ ఖైతాన్ దర్శకత్వంలో ఇషాంత్ కట్టర్ హీరో గా నటించగా ప్రముఖ నిర్మాత కరణ్ జోహార్ నిర్మించగా అజయ్, అతుల్ సంగీతం అందించారు. అలనాటి అందాల తార శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ ఈ సినిమాతోనే సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ- ఇచ్చింది. అయితే ఇప్పుడు ఈ సినిమాకు స్వీక్వెల్ గా దధక్ 2 ను వస్తోంది. అయితే తీసిందే రీమేక్ సినిమా దానికి మళ్ళీ సీక్వెల్, ఏంటో బాలీవుడ్ మేకర్స్ వెర్రి అనే కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. సరైన కథలు లేక ఇలా రీమేక్స్ తో గడిపేస్తున్నారు అని టాక్ వినిపిస్తోంది. పోనీ సీక్వెల్ ను అయినా ఫస్ట్ పార్ట్ లో నటించిన వారితో చేస్తున్నారా అంటే అది లేదు. సిద్ధాంత్ చతుర్వేది హీరోగా యానిమల్ ఫేమ్ త్రిప్తి డిమ్రి హీరోయిన్ గా తెరకెక్కుతోంది దధక్ 2. అందుకు సంబందించి ఫస్ట్ లుక్ పోస్టర్ ను కూడా రిలీజ్ చేసారు. ఈ సీక్వెల్ కు సాజిద్ ఇక్బాల్ దర్శకత్వం వహిస్తుండగా ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్ పై కరణ్ జోహార్ నిర్మిస్తున్నాడు. జీ స్టూడియోస్ సమర్పణలో వస్తున్న ఈ సినిమా ట్రైలర్ ఈ నెల 11న రిలీజ్ కానుంది. అలాగే ఈ ఏడాది ఆగస్టు 1న రిలీజ్ కాబోతుంది



## ప్రపంచవ్యాప్తంగా 11న విడుదల

మలయాళ సినిమాలకు దేశవ్యాప్తంగానే కాదు ప్రపంచవ్యాప్తంగా ఎనలేని గౌరవం, ఆదరణ ఉన్న విషయం తెలిసిందే. కంటెంట్ బేస్డ్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ గా ఉన్న మలయాళం నుంచి వస్తున్న మరో హార్ట్ టచ్చింగ్ మూవీ 'సూత్రవాక్యం' (%వాశీశీతీఖుఝుఎఝుఎ%). ఈనెల 11న మలయాళ వెర్షన్ ప్రపంచవ్యాప్తంగా జీనీవెర్స్ మోషన్ పిక్చర్స్ ప్రయివేట్ లిమిటెడ్ ద్వారా విడుదలవుతోంది. ఇదే సంస్థ 'సూత్రవాక్యం' పేరుతోనే తెలుగులోనూ విడుదల చేస్తోంది. 'సూత్ర వాక్యం' సినిమా గురించి 'సినిమా బండి' (%జఱఅవఝ దీఖుఅఎఱ%) ఫేమ్ కాంద్రేగుల లావణ్యదేవి, కాంద్రేగుల శ్రీకాంత్ మాట్లాడుతూ, 'పోలీస్ స్టేషన్స్ కు నేరాలు చేసినవాళ్ళు, సదరు నేరాలకు బలైన బాధితులు మాత్రమే ఎందుకు వెళ్ళాలి? ఖాళీ సమయాల్లో పోలీసు సిబ్బంది... పిల్లలకు పాఠాలు ఎందుకు చెప్పకూడదు? పోలీసుల్ని చూసి భయపడే సంస్కృతి ఇంకా ఎందుకు కొనసాగాలనే ఒక గొప్ప విప్లవాత్మకమైన ఆలోచనకు పుష్కలమైన వినోదం జోడించి రూపొందిన చిత్రం 'సూత్రవాక్యం'. ఇది భారతీయ చలన చిత్ర చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతుంది. ఇంత గొప్ప కంటెంట్ కలిగిన 'సూత్రవాక్యం' చిత్రాన్ని నిర్మించే అవకాశం రావడం పట్ల చాలా గర్వపడుతున్నాం' అన్నారు.

యూజియాన్ జాస్ చిరమ్మల్ ను దర్శకుడిగా పరిచయం చేస్తూ సినిమా బండి ప్రొడక్షన్స్ పతాకంపై కాంద్రేగుల లావణ్యాదేవి సమర్పణలో కాంద్రేగుల శ్రీకాంత్ నిర్మించిన ఈ చిత్రంలో షైన్ టామ్ చాకో (%వాష్ట్రఱఅవ ౹శీఎ జష్ఠుఎనశీ%), విన్సీ ఆలోషియస్ (%ఎఱఅఎఱ ూశ్రీశీఎంఱబం%), దీపక్ పరంబోర్ (%ణవవజూఖని ౹ూఖుతీఖుఎఎశ్రీ%), మీనాక్షి మాధవి, దివ్య ఎం. నాయర్ ప్రధాన పాత్రలు పోషించారు. నిర్మాత శ్రీకాంత్ కాంద్రేగుల కూడా ఈ చిత్రంలో ఓ ముఖ్య పాత్ర పోషించడం విశేషం. భారతీయ సినిమాను సరికొత్త పుంతలు తొక్కించే ఈ వినూత్న కథా చిత్రానికి రెజిన్ ఎస్. బాబు స్క్రీన్ ప్లే సమకూర్చగా శ్రీరామ్ చంద్రశేఖరన్ సినిమాటోగ్రఫీ, జీన్ పి. జాన్సన్ సంగీతం, నితిన్ కె. టి. ఆర్ ఎడిటింగ్ చేశారు. కోవిడ్ సమయంలో కేరళలో విదుర పోలీస్ స్టేషన్ లో యువతలో ధైర్యాన్ని నింపి, వారి కలలు, ఆశయాలు పునరుత్తేజం అయ్యేందుకు చేపట్టిన కౌన్సిలింగ్ కార్యక్రమాల స్ఫూర్తితో 'సూత్రవాక్యం' తెరకెక్కడం గమనార్హం. భారత దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా 14 దేశాల్లో ఈ సినిమా విడుదల కానుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609